ఆంధ్రజ్యోతి 5 ప్రకాశం
బుధవారం 5, మార్చి 2025

'బైక్ కొట్టెయ్.. గంజాయి రవాణాకు ఇచ్చెయ్..' ఇదీ స్మగ్లర్లు వ్యసనపరులైన యువతకు ఇచ్చిన బంపర్ ఆఫర్. ఎందు కంటే.. గంజాయి అక్రమ రవాణాకు ఇలాంటి బైక్‌లను విని యోగిస్తున్నారు. ఎప్పుడైనా పోలీసులు దాడిచేస్తే వారికి నంబరు ప్లేట్ లేని ఇలాంటి బైక్‌లు మాత్రమే దొరుకుతాయి. పోలీసులు విచారిస్తే బైక్ పోగొట్టుకున్న ఎవరో ఒక అమా యకుడు బలికావాల్సిందే...! ఇలాంటి ఘటన మార్కాపు రంలో ఇటీవల వెలుగుచూసింది. స్మగ్లర్లు వ్యసనపరులైన వారితో బైక్‌లను చోరీ చేయించి ప్రతిగా ఒక్కోదానికి నాలుగు కిలోల గంజాయిని ఇస్తున్నట్లు తెలుస్తోంది. వీటిని సరుకు రవాణాకు వినియోగిస్తున్నట్లు సమాచారం. దీంతో పోలీసులు ఈ వ్యవహారంపై దృష్టి సారించారు.

- ఇక్కడ చోరీ చేసిన మోటారు సైకిళ్లతో అక్కడ అక్రమ రవాణా
- ఒక్కోదానికి నాలుగు కిలోల సరుకు
- స్మగ్లింగ్ ముఠాల నయా దందా



బైక్ కొట్టెయ్.. గంజాయికిచ్చెయ్!

- స్మగ్లింగ్‌కు దొంగ బైక్‌ల వినియోగం
- మార్కాపురంలో రెండునెలల క్రితం మాయమైనది భద్రాచలం అడవుల్లో ప్రత్యక్షం

మార్కాపురం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : గంజాయి స్మగ్లర్లు రూటు మార్చారు. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు సరికొత్త ఎత్తుగడ వేశారు. బైక్‌లను చోరీ చేయించి వాటిని గంజాయిరవాణాకు వినియోగిస్తున్నారు. ఇటీవల మార్కాపురంలో వెలుగు చూసిన వ్యవహారాన్ని పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లమవుతోంది. మార్కాపురానికి చెందిన చిట్యాల వెంకటరెడ్డి పట్టణంలోని వీవీపీ ప్రాంతమైన జవహర్‌నగర్ కాలనీలో నివసిస్తున్నాడు. ఆయన కొత్త బైక్ కొని తన ఇంటి ముందు నిలిపాడు. రెండు నెలల క్రితం అది అపహరణకు గురైంది. దీనిపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముందు తేలికగా తీసుకున్న పోలీసులు, విలువైన బైక్ కావడంతో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి బాధితుడు పలుమార్లు పోలీసు స్టేషన్‌కు వెళ్లినా బైకు ఆచూకీ దొరకలేదు. రెండు నెలల తర్వాత అనూహ్యంగా ఈ బైక్ తూర్పుగోదావరి జిల్లా డొంకరాయి పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో కనిపించింది. అక్కడి గంజాయి వ్యాపారులు ఈ బైక్‌ను స్మగ్లింగ్‌కు వినియోగిస్తున్నారు. పోలీసుల రాకను గమనించి బైక్‌పై ఉన్న గంజాయి మూటతో సహా వదిలి పారిపోయారు.

పోలీసుల విచారణలో వెలుగులోకి

తూర్పుగోదావరి జిల్లా పోలీసులు తమకు గంజాయితో దొరికిన బైక్ గురించి ఆరా తీశారు. నంబరు ప్లేట్ లేనప్పటికీ, చాసిస్ నంబరు ఆధారంగా విచారించి అసలు యజమాని వెంకటరెడ్డి అని గుర్తించారు. ఇక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాధితుడు అప్పటికే ఫిర్యాదు చేసి ఉండటంతో ఇక్కడి పోలీసులు బైక్ యజమానికి సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన ఆదివారం తూర్పుగోదావరి జిల్లా డొంకరాయి వెళ్లారు. అక్కడ పోలీసులకు దొరికిన మోటార్ సైకిల్ తనదేనని గుర్తించాడు. మార్కాపురంలో చోరీకి గురైందని వివరించారు. దీంతో బైక్ రికవరీ అయ్యింది. అయితే అనూహ్యంగా ఇక్కడి బైక్ అక్కడ గంజాయి రవాణాలో పట్టుబడటంతో పోలీసులు అవాక్కయ్యారు. మార్కాపురం ప్రాంతంలో గంజాయి అమ్మకాలు సాగిస్తున్న వాళ్లు, దారితప్పిన యువతతో దొంగతనాలు చేయించి బైక్‌లను అటవీ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా పోలీసులు దృష్టి పెట్టినట్లు సమాచారం.

ఉక్కుపాదం మోపితేనే..

మార్కాపురం డివిజన్‌లో గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా మార్కాపురం పట్టణంలోని శివారు ప్రాంతాల్లో యువత చీకటిపడితే చాలు గంజాయి దమ్ముకొడుతూ తూలుతున్నారు. వీరిలో చిన్నపాటి దొంగతనాలు చేసేవారే అధికంగా ఉన్నారు. అంతేకాక గంజాయి మత్తులో గొడవలు చేయడం, కొట్టుకోవడం వీరికి నిత్యకృత్యమైంది. పూలసుబ్బయ్య కాలనీ, పెద్దట్యాంకు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం, పెద్దనాగులవరం రోడ్డు, కళాశాల రోడ్లలో యువత విచ్చలవిడిగానే గంజాయి సేవిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసులు పెడదారిపడుతున్న యువతపై దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకుంటేనే గంజాయి విక్రయాలకు అడ్డుకట్ట పడుతుంది.



తూర్పుగోదావరి జిల్లా డొంకరాయి పోలీసులకు దొరికిన మార్కాపురం వాసి బైక్

కేసుల నమోదు అంతంతమాత్రమే

జిల్లా వ్యాప్తంగా బైక్‌లు చోరీకి గురవుతున్నప్పటికీ ఇక్కడి పోలీసులు వెంటనే కేసులు నమోదు చేయడం లేదు. ఫిర్యాదు మాత్రమే తీసుకుని పక్కన పడేస్తున్నారు. ఎక్కడైనా బైక్‌లు చోరీ చేసే ముఠాలు దొరికినప్పుడు ఈ బైక్‌లు ఉంటే కోర్టుకు పెడుతున్నారు. మోటార్ సైకిళ్లు పోగొట్టుకున్న వాళ్లు తగిన డాక్యుమెంట్లు చూపించి కోర్టుల నుంచి బైక్‌లు తెచ్చుకుంటున్నారు. ఇంత వరకు బాగానేవున్నా చోరీకి గురైన బైక్‌లను అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగిస్తే, కేసులు కట్టకుంటే, ఇరుక్కునేది యజమానులే. మార్కాపురంలో బైక్ పోగొట్టుకున్న చిట్యాల వెంకటరెడ్డికి ఒకింత పలుకుబడి ఉండడంతో తనకున్న పరపతితో కేసు నమోదు చేయించారు. అదే కేసు నమోదు చేయకుండా ఉంటే డొంకరాయి పోలీసులు వెంకటరెడ్డిని అరెస్టు చేసి అక్కడ గంజాయి కేసు నమోదు చేసినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు.

బైకు ఖరీదు.. నాలుగు కిలోల గంజాయి

చెడు వ్యసనాలకు అలవాటుపడిన యువత ద్వారా బైక్ దొంగతనాలు చేయించి వారికి ఒక్కో బైక్‌కు నాలుగు కిలోల గంజాయి చొప్పున ఇస్తున్నట్లు తెలిసింది. గతంతో పోల్చితే పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నా మార్కాపురం డివిజన్‌లో గంజాయి అమ్మకాలు ఆగడం లేదు. ముఖ్యంగా పట్టణాల్లోని శివారు ప్రాంతాల్లో యువత గంజాయికి పూర్తిగా అలవాటుపడ్డారు. మార్కాపురం, కంభం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం తదితర ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతున్నట్లు పలు ఉదంతాలు తేటతెల్లం చేస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయిని తెచ్చి ఇక్కడ అమ్మకాలు చేస్తున్నట్లు తాజా ఘటనతో తేటతెల్లమవుతోంది. గంజాయి అమ్మకాలు చేసే వాళ్లు నూతన పంథాను ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

చోరీ చేసిన బైక్‌లతో గంజాయి రవాణా

ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతంలో గంజాయి వ్యాపారం చేసే ముఠాలకు సరుకు రవాణా చేసేందుకు వాహనాలు అవసరం. ఇక్కడ గంజాయి అమ్మే ముఠాలు బైక్‌లు దొంగతనం చేయించి ఏజెన్సీ ఏరియాల్లోని ముఠాలకు అప్పగిస్తే ఉచితంగా నాలుగు నుంచి ఐదు కిలోల గంజాయి ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి వ్యాపారం చేసే ముఠాలు పోలీసుల కదలికలు కనిపిస్తే వాహనాలు వదిలి పారిపోతారు. ఇవి ఏజెన్సీ ప్రాంతాల్లో నిత్యకృత్యమని పోలీసులు చెబుతున్నారు.



రంగుల హాల్ టికెట్లకు అనుమతి నిరాకరణ

ఒంగోలు విద్య, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు కలర్ పేపర్ల మీద హాల్ టికెట్ల ప్రింట్ అవుట్‌లు తీసుకొని వస్తే అనుమతించేది లేదని బోర్డు ఆర్ఐవో సైమన్ విక్టర్ తెలిపారు. బుధవారం నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుందన్నారు. విద్యార్థులంతా తెల్లకాగితాల మీద హాల్ టికెట్ ప్రింట్ అవుట్స్‌ను తీసుకొని పరీక్షకు హాజరు కావాలని కోరారు.

ఇసుక రవాణాపై సమసిన వివాదం

- డిపో నిర్వాహకులు, టిప్పర్ల యజమానులతో అధికారుల సమావేశం
- ఇరువర్గాల మధ్య చర్చలు సఫలం

ఒంగోలు క్రైం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో ఇసుక డిపో నిర్వాహకులు, టిప్పర్ల యజమానుల మధ్య నెలకొన్న వివాదం సమసిపోయింది. వారితో అధికారులు నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆర్.సుశీల నేతృత్వంలో మంగళవారం జరిగిన సమావేశంలో టిప్పర్ల యజమానులకు ఇవ్వాల్సిన బకాయిలను వారంలో చెల్లించేందుకు డిపో యాజమాన్యం అంగీకరించింది. అదేసమయంలో ఆదివారం అనధికారికంగా నిలిపివేసిన ఐదు టిప్పర్లను ఎలాంటి కేసులు

మిగతా 6లో...



తహసీల్దార్ కారుకు అడ్డంగా కూర్చున్న బాధితుడు బాబూరావు

రెవెన్యూ దందా..!

- సంతనూతలపాడు మండల కార్యాలయంలో ప్రతి పనికీ మామూళ్లు
- కాసులు పంట పండిస్తున్న భూవ్యవహారాలు
- ఇవ్వకపోతే దరఖాస్తులకు కొర్రీలు
- విమర్శలు వెల్లువెత్తుతున్నా మారని తీరు
- పొజిషన్ సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కారును అడ్డుకున్న బాధితుడు

సంతనూతలపాడు, మార్చి 4(ఆంధ్రజ్యోతి) : సంతనూతలపాడు మండల రెవెన్యూ కార్యాలయం అవినీతిలో కూరుకుపోయింది. ముఖ్యంగా భూములకు సంబంధించిన వ్యవహారాల్లో రెవెన్యూ అధికారులకు కాసుల పంట పండుతోంది. ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మామూళ్లు ఇవ్వకపోతే దరఖాస్తులకు ఏదో రూపంలో కొర్రీలు వేస్తున్నారు.

ఎకరా భూమి ఆన్‌లైన్ చేయాలంటే రూ.40 వేల వరకు వసూలు

బ్యాంకుల నుంచి పంట రుణాలు, రైతు భరోసా, రాయితీపై విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందాలంటే పట్టాదారు పాసుపుస్తకంతోపాటు ఆయా భూముల వివరాలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదై ఉండాలి. భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు, వారసత్వంగా వచ్చిన భూమి, కుటుంబ సభ్యుల మధ్య ఆస్తుల పంపకం జరిగిన భూములను వారి పేర్ల మీద ఆన్‌లైన్ చేయడానికి ఎకరాకు కనిష్ఠంగా రూ.20 వేల నుంచి రూ.40 వేలకు పైగా వసూలు చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు.

డబ్బు ఇవ్వకపోతే ప్రదక్షిణలే

రెవెన్యూ సిబ్బంది అడిగినంత మొత్తం ఇవ్వలేకపోతే వారిని నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారు. ఇక కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమపథకాల దరఖాస్తులకు నిర్ణీత రేట్లను నిర్ధారించి వసూలు చేస్తున్నారు. కిందిస్థాయి నుంచి వసూళ్లపర్వాన్ని నడిపిస్తున్నారు. అధికారపార్టీ నేతలే మామూళ్లు సమర్పించుకుంటున్నారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

కార్యాలయంలో జరిగిన సంఘటనే అవినీతికి దర్పణం

ఎమ్మార్వో కార్యాలయంలో మంగళవారం జరిగిన సంఘటనే అవినీతికి దర్పణం పడుతోంది. పేర్నమిట్టకు చెందిన తుళ్లూరు సుభాషిణి భర్త బాబూరావు అలియాస్ బోసుబాబు గత జనవరి 30 నుంచి మార్చి 4వ తేదీ వరకు తన స్థలానికి పొజిషన్ ధ్రువీకరణ పత్రం కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా మంజూరు చేయలేదు. తహసీల్దార్‌కు మళ్లీ అర్జీని ఇవ్వబోయినా

మిగతా 6లో...

ఒంగోలు కేంద్రంగా మరో కీలక కేసు విచారణ

- పర్చూరు నియోజకవర్గంలో ఫాం-7లపై విచారణకు సిట్ ఏర్పాటు
- విచారణాధికారిగా ఎస్పీ దామోదర్
- అక్రమార్కుల్లో ఆందోళన

ఒంగోలు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు కేంద్రంగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్న మరో కీలక కేసు విచారణ జరగనుంది. పర్చూరు నియోజకవర్గంలో గత ఎన్నికలకు ముందు జరిగిన ఫాం-7 దరఖాస్తుల వ్యవహారంపై విచారణకు ప్రభుత్వం సిట్‌ను నియమించింది. దీనికి కూడా ఎస్పీ దామోదర్ నేతృత్వం వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఒంగోలు కేంద్రంగా రెండు ముఖ్యమైన కేసుల విచారణ సాగుతోంది. ప్రస్తుత అసెంబ్లీ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజును గత వైసీపీ హయాంలో కస్టోడియల్ టార్చర్ చేసిన కేసును ఎస్పీ దామోదర్ విచారణ చేస్తున్నారు. అందులో తీవ్రఅభియోగాలు ఎదుర్కొంటున్న విశ్రాంత ఏఎస్పీ విజయ్‌పాల్, మరో ప్రైవేటు వ్యక్తి తులసిబాబులను ఇప్పటికే అరెస్టు చేసి జైలుకు పంపారు. నాటి గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతితో సహా అనేక మందిని విచారించారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో సీఐడీ చీఫ్‌గా డిప్యుటేషన్‌పై పనిచేసిన బిహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారైన సునీల్‌నాయక్‌ను కూడా విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. మరికొంత మంది కీలక వ్యక్తులను కూడా త్వరలో విచారించే అవకాశం ఉంది. మరోవైపు నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబునాయుడు, టీడీపీ యువనేత నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లను ఎక్స్ వేదికగా దూషించిన కేసులో వివాదాస్పద సినీదర్శకుడు రామ్‌గోపాల్ వర్మపైన నమోదైన కేసును ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబు విచారణ చేస్తున్నారు. పక్షం రోజుల క్రితం వర్మను ఇక్కడికి పిలిపించి విచారించారు. అలా రాష్ట్రంలో కీలకమైన రెండు కేసుల విచారణ ఒంగోలు కేంద్రంగా సాగుతోంది.

పర్చూరులో ఓట్ల తొలగింపునకు గతంలో కుట్ర

తాజాగా మరో ముఖ్యమైన కేసు విచారణను కూడా ఒంగోలు కేంద్రంగా సాగేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఉమ్మడి జిల్లాలోని పర్చూరు నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సమయంలో పెద్దఎత్తున ఓటర్ల తొలగింపునకు వైసీపీ మద్దతుదారులు తెరలేపారు. దాదాపు 24వేల టీడీపీ అనుకూల, తటస్థుల ఓట్ల తొలగింపునకు ఫాం 7లు గంపగుత్తగా అధికారులకు అందాయి. అక్కడ టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రాతినిథ్యం వహిస్తుండగా ఆయన్ను ఓడించడమే లక్ష్యంగా అప్పటి వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ నేతృత్వంలో పలువురు పోలీసు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది కొంతమంది వైసీపీ నాయకులు ఈ కుట్రకు పాల్పడ్డారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. దీనిపై ఎమ్మెల్యే సాంబశివరావు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. హైకోర్టును కూడా ఆశ్రయించారు. మొత్తం 195 మంది వైసీపీ మద్దతుదారులు ఈ కుట్రలో భాగస్వాములుగా ఉన్నారని ఆయన ఫిర్యాదు చేశారు. హైకోర్టు ఆదేశాలతో నాటి బాపట్ల జిల్లా అధికారులు మొక్కుబడిగా విచారణ చేసి 12 మందిపై చర్యలు తీసుకున్నారు. వారిలో ఒక సీఐ, ముగ్గురు ఎస్ఐలు కూడా ఉన్నారు. గత ఎన్నికల్లో తిరిగి పర్చూరు నుంచి భారీ మెజారిటీతో ఏలూరి సాంబశివరావు గెలుపొందడంతోపాటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

'సిట్'ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం


ఎమ్మెల్యే ఏలూరి మరోసారి ఫాం-7ల వ్యవహారంపై కూటమి సర్కారుకు ఫిర్యాదు చేయగా పరిశీలించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. ఈమేరకు సోమవారం



పర్చూరు సెగ్మెంట్‌లో ఫాం-7లో కుట్రలపై నాటి ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి, పక్కన నాటి ఎమ్మెల్యేలు డాక్టర్‌స్వామి, గొట్టిపాటి (ఫైల్)

మిగతా 6లో...

మార్కాపురంలోని ఎస్వీకేపీ కళాశాల ఆవరణలో సభాస్థలాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ వెంకటత్రివినాగ్, తహసీల్దార్ చిరంజీవి



సీఎం పర్యటనపై యంత్రాంగం దృష్టి

- ముఖ్య అధికారులతో భేటీ అయిన కలెక్టర్ అన్సారియా
- వెలిగొండపై సమగ్ర నివేదికకు ఆదేశం
- సభ కోసం మార్కాపురం ఎస్వీకేపీ కళాశాల మైదానాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

ఒంగోలు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 8న జిల్లాకు రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై యంత్రాంగం దృష్టి సారించింది. ఇప్పటి వరకూ ఉన్న సమాచారం మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురంలో ఏర్పాటు చేసే అధికారిక సభలో సీఎం పాల్గొంటారు. అనంతరం వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తారు. ప్రాథమికంగా తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్యమైన అధికారులతో మంగళవారం తన చాంబర్‌లో సమావేశమై చర్చించారు. పలువురు అధికారులకు కొన్ని బాధ్యతలు అప్పగించారు. కీలకమైన వెలిగొండ ప్రాజెక్టును సీఎం సందర్శించనున్న నేపథ్యంలో ప్రస్తుత పనుల పురోగతి, భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై అటు ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, ఇటు భూసేకరణ స్పెషల్ కలెక్టర్, ఇతర అధికారులతో సమీక్షించారు. ఆయా ప్రధాన అంశాలపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. మరోవైపు మార్కాపురంలో సీఎం సభ ఏర్పాట్లపై కలెక్టర్ అన్సారియా ఆదేశాలతో అక్కడి సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ స్థానిక అధికారులతో కలిసి ఎస్వీకేపీ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. సీఎం రెండు ముఖ్యమైన కార్యక్రమాలకు పశ్చిమప్రాంతానికి వస్తున్న నేపథ్యంలో స్థానిక అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బుధవారం ఆ ప్రాంతంలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించనున్నారు.

రెవెన్యూ దందా..!

(5వ పేజీ తరువాయి)

తీసుకోలేదు. విసిగిపోయిన అతను తహసీల్దార్ కారుకు అడ్డుగా నిరసన తెలిపారు. చివరకు పోలీసుల చేత అతనిని ఆందోళనను నిలిపివేయించారు. ఒక వ్యక్తికి పొజిషన్ ధ్రువీకరణ పత్రం ఇవ్వడం కోసం దాదాపు నెలరోజులు తిప్పుకోవడం గమనార్హం.

ఐవీఆర్ఎస్ సర్వే చేపడుతున్నా లెక్కలేదు..

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పలు శాఖల పనితీరుకు సంబంధించి ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహిస్తూ అధికారుల పనితీరుపై ప్రజల నుంచి సర్వే చేపట్టింది. తద్వారా వచ్చిన రిపోర్టు సేకరించి ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామనుకుంటుంటే సంతనూతలపాడు తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది మాత్రం ఏసర్వే అయితే మాకేంటి అనుకుంటూ వసూళ్లలో మాత్రం వెనకడుగు వేయడం లేదని విమర్శలు వినపడుతున్నాయి.

9న జంగమ సేవా సంఘ సమావేశం

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో ఈనెల 9వతేదీన నగర జంగమ సేవా సంఘం కార్యవర్గ సమావేశం జరుగుతుందని సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కులస్థులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

బాధిత యానాది కుటుంబాలకు రక్షణ కల్పిస్తాం

● కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన యానాది కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించడంతో పాటు వారికి ప్రభుత్వ పరంగా అందించాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తమీమ్ అన్సారియా వెల్లడించారు. కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన యానాదులు(ఎస్టీ) కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖలీఫా తుల్లాబాషా ఆధ్వర్యంలో కలెక్టర్ అన్సారియాను కలిశారు. పల్నాడు జిల్లాలో గత కొన్నేళ్ళుగా వెట్టిచాకిరి చేస్తున్న యానాది కుటుంబ సభ్యులను అక్కడి నుంచి తిరిగి వచ్చారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత నెలలో కూడా ఇదే విధంగా కొన్ని కుటుంబాలకు విముక్తి కల్పించారని తెలిపారు. అందువల్ల విముక్తి పొందిన కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ వారికి రక్షణ కల్పించడంతో పాటు ఆధార్ కార్డులు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మజ్దూర్ సెల్ కార్యదర్శి షేక్ సిద్దన్‌బీ, యానాది, ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన వేడుకలు మంగళవారం అర్ధరాత్రి స్థానిక హౌసింగ్‌బోర్డులోని ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు, అభిమానుల మధ్య సత్య కేక్ కట్ చేశారు.

ఒంగోలు కేంద్రంగా మరో కీలక కేసు విచారణ

(5వ పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు. ముగ్గురు సభ్యులు ఉన్న సిట్‌కు ఎస్పీ దామోదర్ నేతృత్వం వహించనున్నారు. సభ్యుడిగా గుంటూరు పశ్చిమ డీఎస్పీ అరవింద్‌ను నియమించారు. మరో అధికారిని సభ్యుడుగా నియమించుకొనే వెసులుబాటుతో ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో ఒంగోలు కేంద్రంగా రాష్ట్రంలో మరో సంచలన కేసు విచారణ ఎస్పీ నేతృత్వంలో సాగనుంది. ఈ బృందం సీఐడీ డీజీపీ నియంత్రణలో పనిచేయనుంది. దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించడం, అవసరమైన డాక్యుమెంట్లు సీజ్ చేయడం, నిందితులను అదుపులోకి తీసుకొనే అధికారాలను సిట్‌కు కల్పించారు. దీంతో నాడు పారమ్-7 అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలు, వారికి సహకరించిన యంత్రాంగం, సిబ్బందిలో తీవ్ర ఆందోళన మొదలైంది.

ఇసుక రవాణాపై సమసిన వివాదం

(5వ పేజీ తరువాయి)

లేకుండా వదిలేశారు. ఇసుక డిపోల వద్ద రోజుకు 10 టిప్పర్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులు సమావేశంలో కోరారు. ఈ విషయాన్ని తాము చర్చించుకొని చెబుతామని టిప్పర్ల యజమానులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఇసుకను సరఫరా చేయాలని కోరారు. సమావేశంలో మైనింగ్ శాఖ డీడీ రాజశేఖర్, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, వాహన తనిఖీ అధికారులు రామచంద్రరావు, సురేంద్రప్రసాద్, మైనింగ్ ఏజీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించాలి

● డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అం దించేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు ఆదేశించారు. స్థానిక రంగారాయుడు చెరువుకట్ట వద్ద ఉన్న పశు సంవర్థకశాఖ సమావేశపుహాలులో మంగళవారం వైద్యాధికారులు, స్టాఫ్ నర్సుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓ రల్ కన్ను, చెవి, ముక్కు, నాలుక అత్యవసర చికిత్స, వృద్ధాప్య రక్షణకు తీసుకోవాల్సిన పలు అంశాలపై మాట్లాడారు. శిక్షకులు ఇచ్చే సూచనలు, సలహాలను విధిగా పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ సూరి బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన స్టేమి ఇంజక్షన్‌ను ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రం, ఏరియా ఆస్పత్రి, సర్వజన ఆస్పత్రులలో ఉచితంగా గుండె జబ్బులు నివారించేందుకు వేస్తారన్నారు. ఈ ఇంజక్షన్ విలువ రూ.45వేలు ఉంటుందని, ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రోగికి రక్తం గడ్డకట్టకుండా పనిచేస్తుందన్నారు. గుండెనొప్పితో బాధపడుతు న్న వారిని గంట లోగా సమీపంలోని సామాజిక ఆరోగ్య కేం ద్రం, ఏరియా ఆస్పత్రులకు పంపితే ఉపయుక్తంగా ఉంటుంద ని తెలిపారు. వైద్యశాఖ అధికారులు వాణిశ్రీ, సువర్ణరాజు, జుబే, హకీమ్, మాస్‌మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

రైతుబంధు అవార్డు ప్రదానం



అవార్డును అందుకుంటున్న రంగారావు

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన రైతు నేత, సంయుక్త కిసాన్‌మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావుకు విశిష్టమైన గౌరవం దక్కింది. సుదీర్ఘకాలం పాటు రైతు సమస్యలపై చైతన్యవంతులను చేస్తూ ముందుకు సాగుతున్న రంగారావుకు ఎన్‌జీరంగా రైతు బంధు అవార్డును అందుకున్నారు. మద్దిపాడు మండలం వెంకట్రాజుపాలెం గ్రామానికి చెందిన చుండూరి రంగారావు మంగళవారం హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డును మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరావు, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీఎమ్మెల్యే దివి శివరాంతో పాటు పలువురు ప్రముఖుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అలాగే రూ.25వేల పారితోషికాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు రంగారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మెరిట్ విద్యార్థినికి అభినందన



జయలక్ష్మికి జ్ఞాపికను అందిస్తున్న వీసీ మూర్తి

ఒంగోలు విద్య, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రకేసరి టంగుటూరి యూనివర్శిటీ డిగ్రీ మూడో సెమిస్టర్ ఫలితాల్లో 9.61 జీపీఏ సాధించి యూనివర్శిటీ స్థాయిలో టాపర్‌గా నిలిచిన కనిగిరి ఏఎల్ఎన్ ఎం అండ్ వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎం.జయలక్ష్మిని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ మూర్తి మంగళవారం అభినందించారు. కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్‌తో కలిసి విద్యార్థిని జయలక్ష్మి వీసీని కలిశారు. ఈ సందర్భంగా వీసీ మూర్తి ఆమెకు జ్ఞాపికను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సీఈ కేవీఎస్.రాజు, భారతీదేవి, ఆర్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఉపాధ్యాయుడు మృతి

టంగుటూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : టంగుటూరు అరుంధతీనగర్‌కు చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు శిఖా కోటేశ్వరరావు(60) ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. అతని మృతుని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

మహిళలు ముందడుగు వేయాలి

ఒంగోలు విద్య, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని సీఐ వై.నాగరాజు కోరారు. స్థానిక బండ్లమిట్టలోని ప్రభుత్వబాలికోన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమం హెచ్‌ఎం కృష్ణకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. వ్యాసరచన, ఎలక్యుషన్, పెయిటింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ఒంగోలు విద్య, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 67 పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీషు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షకు 22,976 మందికి 21,584 మంది హాజరయ్యారు. జనరల్ 19,654, ఒకేషనల్ విద్యార్థులు 1,930 మంది పరీక్షకు హాజరు కాగా జనరల్ 1,074మంది, ఒకేషనల్ విద్యార్థులు 317 మంది గైర్హాజరయ్యారు. ఆర్ఐవో ఎ.సైమన్‌విక్టర్, ఇతర సిబ్బంది మొత్తం 52 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.



నగరంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం నిషేధం

ఒంగోలు కార్పొరేషన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి):పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు, వినియోగం నిషేధించినట్లు కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం నగరంలోని పలు దుకాణాలు, హోటల్స్‌ను తనిఖీ చేసి ప్లాస్టిక్ కవర్ల వాడకంపై హెచ్చరికలు జారీ చేశారు. ఇకపై నేత సంచులను ఉపయోగించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనుల పరిశీలన

ఒంగోలు కార్పొరేషన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): నగరానికి తూర్పు వైపున అగ్రహారం రైల్వే గేటు వద్ద జరుగుతున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణంతో పలు ఇళ్ళు కోల్పోతున్న వారితో కమిషనర్ మాట్లాడి, ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసేలా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దృష్టి సారించారని తెలిపారు.





నేడు మారిటైం బోర్డు చైర్మన్ సత్య జన్మదిన వేడుకలు

- భారీగా ఏర్పాట్లు చేసిన తెలుగు తమ్ముళ్లు
- ఒంగోలులోని సత్య ఎంటీటీలో వేడుకలు

కొండపి, మార్చి4 (ఆంధ్రజ్యోతి): ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ(సత్య) జన్మదిన వేడుకలు బుధవారం ఒంగోలులోని నెల్లూరు బస్టాండ్‌లోగల సత్య ఎంటీటీ కార్యాలయంలో ఘనంగా జరగనున్నాయి. ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన సత్యకు, పార్టీ శ్రేణులకు ఈ జన్మదిన వేడుకలు ఎంతో ప్రత్యేకం. ఈసారి టీడీపీ అధికారంలోకి వచ్చిన తరుణంలో ప్రభుత్వంలో కీలకమైన మారిటైం బోర్డు చైర్మన్ పదవిని చేపట్టి జన్మదిన వేడుకలు చేసుకోవడం పట్ల తమ్ముళ్లు జోష్‌లో ఉన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని గ్రామాల్లో భారీగా టీడీపీ శ్రేణులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండల కేంద్రాల్లో సత్య జన్మదిన వేడుకలు నిర్వహించడంతోపాటు సత్య ఎంటీటీకి భారీగా దామచర్ల కుటుంబం అభిమానులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు చేరుకుని అక్కడ జరిగే వేడుకల్లో పాల్గొననున్నారు. దానికి తగ్గట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నియోజకవర్గంలో దాదాపు 20 ఏళ్ల కీలకంగా పార్టీ కోసం పనిచేస్తున్న దామచర్ల సత్యకు ప్రభుత్వంలో తగిన గుర్తింపు దక్కడాన్ని 'కష్టేఫలి' అన్న నానుడి సత్యకు సూటవుతుందని టీడీపీ శ్రేణులు చెబుతున్నాయి.

నేటి కార్యక్రమాలు... బుధవారం ఉదయం తల్లిదండ్రుల ఆశీర్వచనం తీసుకున్న అనంతరం పార్టీ శ్రేణులతో ర్యాలీగా ఉదయం 9 గంటలకు టంగుటూరు మండలంలోని వల్లూరమ్మ ఆలయంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేస్తారు. ఉదయం 9.45 నిమిషాలకు తన స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలోని దివంగత సీఎం ఎన్టీఆర్, తనతాత దివంగత మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అనంతరం టంగుటూరులోని అంకాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. ఆ తర్వాత తిరిగి ఒంగోలులోని సత్య ఎంటీటీ కార్యాలయానికి 11 గంటలకు చేరుకుంటారు. అక్కడ కార్యకర్తలు, నాయకులతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొంటారు.





చిన్నారికి మూల రక్తకణం దానం చేసిన క్విస్ విద్యార్థి

● అభినందించిన యాజమాన్యం



సుబ్బారెడ్డికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న సూర్యకల్యాణ్‌చక్రవర్తి

ఒంగోలు విద్య, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : చదువుతో పాటు సామాజిక సేవలో క్విస్ విద్యాసంస్థల విద్యార్థులు ముందున్నారు. ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న దోసపాటి సుబ్బారెడ్డి మూలరక్తకణాలు దానం చేసి ఆరేళ్ళ పాప ప్రాణం కాపాడారు. హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ హాస్పటల్‌లో ఆరేళ్ల చిన్నారి క్యాన్సర్‌తో పోరాడుతోంది. ఆమె చికిత్సకు మూలరక్తకణాలు అవసరం కాగా స్వతాహాగా ఎన్ఎస్ఎస్ వలంటీర్ అయిన సుబ్బారెడ్డి ముందుకు వచ్చారు. మూలరక్తకణాలు దానం చేసేందుకు ఆయన తల్లిదండ్రులు నర్సారెడ్డి, వెంకటరత్తమ్మ కూడా అంగీకరించారు. దీంతో సుబ్బారెడ్డి హైదరాబాద్ వెళ్ళి పాపకు మూలరక్తకణాలు ఇచ్చి వచ్చారు. పాప ప్రాణం కాపాడిన సుబ్బారెడ్డిని, అతని తల్లిదండ్రులను మంగళవారం స్థానిక క్విస్ విద్యా సంస్థలో అధినేత సూర్యకల్యాణ్‌చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్‌వైస్ చైర్మన్ గాయత్రి అభినందించారు. ధాత్రి బ్లడ్ స్టెమ్ డోనేషన్ వారు ప్రశంసాపత్రం అందజేశారు. ప్రిన్సిపాల్ వైవీ.హనుమంతరావు, సునీతారాణి, నవనీత్ కృష్ణన్ పాల్గొన్నారు.

నగరంలో సత్య ఫ్లెక్సీలు తొలగింపు

● పలు ఇతర ఫ్లెక్సీలు కూడా..

● కార్పొరేషన్ యంత్రాంగం అత్యుత్సాహం



సత్య పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తున్న కార్పొరేషన్ సిబ్బంది

ఒంగోలు కార్పొరేషన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : నిబంధనల పేరుతో ఒంగోలు నగరపాలక సంస్థ అధికారులు అత్యుత్సాహం చూపారు. అభివృద్ధి పనులు, నగర సుందరీకరణ పేరుతో నగరంలో ఫ్లెక్సీలు తొలగింపు కార్యక్రమాన్ని గత రెండు రోజులుగా చేపడుతున్నారు. ఇదిలా ఉండగా, ఏపీ మారటోరియం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) పుట్టిన రోజు వేడుకలు ఈనెల 5న ఒంగోలులో జరగనుండగా, అందుకోసం అభిమానులు పెద్ద ఎత్తున నగరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే నగరంలో ఫ్లెక్సీలు కొద్దిరోజులపాటు నిషేధించినట్లు ప్రకటించిన అధికారులు ఆమేరకు మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సత్య ఫ్లెక్సీలను తొలగించారు. ప్రధానంగా నెల్లూరు బస్టాండ్ నుంచి దక్షిణ బైపాస్ వరకు, అలాగే నగరంలోకి వచ్చే పలు ప్రధాన బైపాస్‌జంక్షన్‌లలో భారీ హోర్డింగ్‌లతో దామచర్ల సత్యకు శుభాకాంక్షలు తెలియజేయగా, టౌన్ ప్లానింగ్ సిబ్బంది వాటిని తొలగించి ట్రాక్టర్‌లో కార్పొరేషన్ కార్యాలయానికి తరలించారు. దీంతో సత్య అభిమానులు కార్పొరేషన్ అధికారుల చర్యల ను తప్పు పట్టారు. బుధవారం సత్య పుట్టినరోజు ఉండగా ఒక్క రోజు ఆగితే తామే తొలగించేవారమని, అయితే అధికారులు అత్యుత్సాహం చూపి తొలగించడం దారుణంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం కేవలం సత్య ఫ్లెక్సీలు మాత్రమే తాము తొలగించలేదని, నగరంలోని ఇతర ప్రైవేటు కంపెనీల ఫ్లెక్సీలు, ఏజెన్సీలవి, రాజకీయాలకు సంబంధం లేనివి కూడా తొలగించామన్నారు. రూ.కోట్లు వెచ్చించి నగర సుందరీకరణ పనులు జరుగుతున్నాయని, అదేవిధంగా సెంటర్ డివైడర్‌లను అందంగా తీర్చి దిద్దుతుండగా, ఫ్లెక్సీలు ఏర్పాటు ద్వారా అభివృద్ధి పనులకు ఇబ్బంది ఎదురవుతుందని అధికారులు వెల్లడిస్తున్నారు. మొత్తంగా బుధవారం దారావారి తోటలోని దామచర్ల వారి పొగాకు కంపెనీల వద్ద భారీ ఎత్తున సత్య వేడుకలు జరగనుండగా, కార్పొరేషన్ అధికారులు ఫ్లెక్సీలను తొలగించడం ఇప్పుడు నగరంలో చర్చనీయాంశంగా మారింది.

పెదకండ్లగుంట సర్పంచ్ చెక్‌పవర్ రద్దు

కొండపి, మార్చి4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద కండ్లగుంట సర్పంచ్ భువనగిరి సత్యనారాయణ చెక్‌పవర్‌ను రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. కొండపి మండల ఈవోఆర్డీ కౌంటర్ సంతకంతో 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులు డ్రా చేయాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆ మేరకు గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఈవోఆర్డీపీఆర్, ఎంపీడీవో, సబ్ ట్రెజరీ అధికారులకు ఉత్తర్వులు పంపారు. ఇదిలా ఉండగా.. పంచాయతీ నిధులు రూ.31,45,079లను గ్రామ సర్పంచ్ దుర్వినియోగం చేశారని 7వ వార్డు మెంబర్ టి.చెంచయ్య ఇటీవల గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు ఈవోఆర్డీ, ఒంగోలు డీఎల్పీవోలు పంచాయతీలో విచారణ చేసి డీపీవోకి నివేదికను అందజేశారు. నిధులు వ్యక్తిగత ఖాతాకు సర్పంచ్ జమ చేసుకోవడంతోపాటు, నిబంధనలకు విరుద్ధంగా రికార్డులు నిర్వహించారని అందులో పేర్కొన్నారు. దీంతో డీపీవో.. సర్పంచ్‌కి 10 రోజులు గడువు ఇచ్చి విచారణకు రావాలని నోటీసు ఇచ్చారు. దీనికి సర్పంచ్ తాను తీర్థయాత్రలకు వెళ్లానని, ఎపుడు వస్తానో తెలియదని సమాధానం చెప్పారు. సర్పంచ్ దురుద్దేశ్యంతోనే హాజరు కాలేదని భావించిన డీపీవో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చెక్ పవర్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

● హాజరయ్యేందుకు కలెక్టర్ ప్రత్యేక అనుమతి

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 4(ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఆటల పోటీలు నిర్వహించేందుకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రత్యేక అనుమతి ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు శరత్‌బాబు అభ్యర్థన మేరకు కలెక్టర్ ఈమేరకు చర్యలు తీసుకున్నారు. ఈనెల 8న స్థానిక ఏపీఎన్‌జీవో భవన్‌లో నిర్వహించే ఈ పోటీలకు జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ పాల్గొనేందుకు అనుమతులు మంజూరు చేస్తూ కలెక్టర్ అన్సారియా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మారెళ్లగుంటపాలెంలో జూదరుల అరెస్ట్

మద్దిపాడు, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మారెళ్లగుంటపాలెం పొలాల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను మంగళవారం సాయంత్రం సంతనూతలపాడు ఎస్సై వి.అజయ్‌బాబు అదుపులోకి తీసుకున్నారు. మరో పదిమంది అక్కడి నుంచి పారిపోయారు. ఈ సందర్భంగా రూ.47,330 నగదును, మూడు మోటార్‌సైకిళ్లు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని మద్దిపాడు పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి వారిని బుధవారం కోర్టులో హాజరుపరచనున్నారు.

వేధింపుల కేసు నమోదు

మద్దిపాడు, మార్చి 4(ఆంధ్రజ్యోతి): కొలచనకోట గ్రామానికి చెందిన దండేల మౌనిక తన భర్త, అత్త మామలు శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నట్లు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదనంగా డబ్బులు తీసుకొని రమ్మని ఇబ్బందులు పెడుతున్నట్లు ఫిర్యాదు చేయగా ఎస్సై బి.శివరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సింగిల్ నంబర్ ఆట ఏజెంట్లు అరెస్టు

ఒంగోలు క్రైం, మార్చి4(ఆంధ్రజ్యోతి): సింగిల్ నంబర్ల జూదం నిర్వహిస్తున్న నలుగురు ఏజెంట్లను ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. స్థానిక కేశవస్వామిపేటలో ముగ్గురిని అదుపులోకి తీసుకొని రూ.9,585, సాయిబాబా గుడి వద్ద ఒకరిని అదుపులోకి తీసుకొని రూ. 5,100లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు. వారిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

ఒంగోలు(రూరల్), మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయశాఖ ఏడీఏ జి.రమేష్‌బాబు కోరారు. మంగళవారం ఒంగోలు మండలంలోని దశరాజుపల్లి, కరవది గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ ఈనెల 6వతేదీలోపు ఈకేవైసీ చేయించుకున్న రైతులు పండించిన శనగపంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అదేవిధంగా రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలన్నారు. శనగ పంటపై అనవసరంగా పురుగుమందు పిచికారి చేయవద్దని చెప్పారు. కార్యక్రమంలో ఏవో జి.కిషోర్‌బాబు, ఏఈవోలు కె.రామకృష్ణారెడ్డి, ఎస్.ఆదిమూర్తి, యానాదినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.













బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007 కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో మార్చి 15, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నెం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అద్దంకి	
758462002439	కలపాల ఆదిలక్ష్మి
శాఖ పేరు: ఆదోని	
068762018929	ఎం మారెమ్మ
శాఖ పేరు: అనంతపురం	
043962016629	దూదేకుల మహమ్మద్ రిజ్వానా
శాఖ పేరు: భూపాల్ నగర్	
306762000540	[illegible]
306762000327	మంగళి స్వాములు
306762000546	షేక్ శేషావలి
306762000550	షేక్ శేషావలి
శాఖ పేరు: బొమ్మయ్యగారి పల్లి	
284462000452	ఎం శ్రీనివాసులు
శాఖ పేరు: [illegible]	
280562000405	[illegible] వంశీ కృష్ణ
శాఖ పేరు: చీరాల	
238662001715	మేకల భువనేశ్వరి
శాఖ పేరు: చిత్తూరు	
116662008228	ఎస్ ఆర్మాన్
శాఖ పేరు: [illegible]	
067462011914	[illegible] ఈశ్వరమ్మ
067462014066	బి వెంకట లక్ష్మి
శాఖ పేరు: ధర్మవరం	
103462015318	[illegible] సత్య నారాయణ
శాఖ పేరు: డోన్	
794962000244	[illegible] విశ్వనాథ్
794962000271	[illegible] లక్ష్మీదేవి
794962000274	[illegible] మధు
శాఖ పేరు: గొల్లపూడి, ఆంధ్రప్రదేశ్	
363062004531	[illegible] వెంకట నాగ కృష్ణ సునీల్ కుమార్
శాఖ పేరు: గూడూరు	
069262011279	[illegible] చంద్రశేఖర్
శాఖ పేరు: గుంతకల్	
067162015854	[illegible] భూపాల్ రెడ్డి
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179762003924	షేక్ [illegible]
179762006379	[illegible] నాగేశ్వరరావు
శాఖ పేరు: కంభంపాడు	
307606000619	[illegible]
శాఖ పేరు: కందుకూరు	
069762020596	[illegible]
శాఖ పేరు: కనిగిరి	
069862018432	బత్తుల [illegible]
069862015654	[illegible]
069862016665	[illegible] రిజ్వానా
069862017851	రిజ్వానా [illegible]
శాఖ పేరు: [illegible]	
762462000820	షేక్ అబ్దుల్ [illegible]
762462001122	[illegible]
శాఖ పేరు: కావలి	
069362013413	[illegible] వెంకటేశ్వర్లు
శాఖ పేరు: కోవూరు	
377962003496	[illegible]
శాఖ పేరు: కర్నూలు- సి క్యాంపు	
756762001075	తెలుగు నరసింహుడు
శాఖ పేరు: మాచర్ల, ఆంధ్రప్రదేశ్	
377062003029	[illegible] నరసింహారావు
377062004168	[illegible] శ్రీ భార్గవి
శాఖ పేరు: మంగళగిరి	
384662001391	[illegible]
శాఖ పేరు: [illegible]	
395162003629	పి లక్ష్మి
శాఖ పేరు: నందలూరు	
177562000739	[illegible]
శాఖ పేరు: నర్సీపట్నం	
400262004779	[illegible]
శాఖ పేరు: నెల్లూరు	
631062022904	[illegible]
శాఖ పేరు: పాలకొల్లు	
070562006962	[illegible]
శాఖ పేరు: [illegible]	
306562001028	[illegible]
శాఖ పేరు: [illegible]	
070162016884	[illegible]
శాఖ పేరు: పెద్దాపురం	
067862016835	సల్లం మణి ప్రసాద్
శాఖ పేరు: పీలేరు	
375562002199	ఎం శ్రీనివాసులు
శాఖ పేరు: [illegible]	
406562001570	[illegible]
శాఖ పేరు: [illegible]	
744062001302	[illegible] కుమారి
శాఖ పేరు: రేపల్లె	
400162004245	[illegible] శరత్ కుమార్
శాఖ పేరు: తాడేపల్లిగూడెం	
253062001785	[illegible] దేవి
శాఖ పేరు: తణుకు	
044062009006	[illegible]
శాఖ పేరు: తెనాలి	
253162004836	[illegible]
253162006750	[illegible] నాగ ఫణీంద్ర
253162006751	[illegible] నాగ ఫణీంద్ర
253162006146	[illegible] గణేష్
శాఖ పేరు: తిరుపతి	
630962040523	[illegible] కార్తీక్
శాఖ పేరు: తిరువూరు	
395962001556	[illegible]
శాఖ పేరు: [illegible]	
197962012197	[illegible] నాగేశ్వరరావు
శాఖ పేరు: విశాఖపట్నం-అక్కయ్యపాలెం	
241162001148	[illegible] లక్ష్మణ్ రావు
శాఖ పేరు: విశాఖపట్నం-[illegible]	
421062000951	[illegible] అన్నపూర్ణ
శాఖ పేరు: [illegible]	
307262002034	[illegible] శివ కృష్ణ
శాఖ పేరు: [illegible]	
131062006745	[illegible]
131062006355	[illegible] నరసింహులు
శాఖ పేరు: భువనగిరి	
380162005503	[illegible]
శాఖ పేరు: గద్వాల్	
092062015865	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
492162000072	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - ప్రగతి నగర్ II	
457262000197	[illegible]
శాఖ పేరు: [illegible]	
412762004217	[illegible] సుధాకర్
శాఖ పేరు: [illegible]	
222462001174	[illegible]
శాఖ పేరు: వనపర్తి	
131162022846	[illegible] సతీష్ కుమార్
131105024023	[illegible]

తేదీ : 05.03.2025
ప్రదేశం: అనంతపురం, అనకాపల్లి, అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, వైయస్ఆర్., గద్వాల్, గుంతకల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్, వనపర్తి.

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున



www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
బుధవారం, 5 మార్చి 2025 ప్రకాశం 4 పేజీలు




ఆయన నిగర్వి, నిబద్ధతకు నిలువుటద్దం. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉన్న నాయకుడు. ఆయనే రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య). అందుకే చంద్రబాబు నమ్మారు. లోకేష్ భరోసా ఇచ్చారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ భరోసాను కాపాడుకుంటూ సత్య ముందుకు సాగుతున్నారు. కార్యకర్తల్లో కార్యకర్తగా, నాయకుల్లో నాయకుడిగా మెలుగుతూ అందరి ఆదరాభిమానాలతో రాష్ట్ర నాయకత్వానికి తలలో నాలుకగా మారారు. ముందు కొండపి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా, ఆపై పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్‌గా.. నేడు మారిటైం బోర్డు చైర్మన్‌గా అప్పగించిన బాధ్యతలను సూపర్‌గా నిర్వహిస్తున్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయానికి, రాష్ట్ర మంత్రుల్లో ఎవరి చాంబర్‌కు వెళ్లినా, చివరకు సీఎం పేషీకి వెళ్లి మన జిల్లా గురించి చెప్తే సత్య పేరు వినిపిస్తుందంటే అతిశయోక్తి కాదు. అందుకు ఆయన పదిహేనేళ్లుగా, ప్రత్యేకించి పార్టీ అధికారంలో లేని గడచిన ఐదేళ్లలో నిఖార్సుగా పనిచేయడమే కారణమని చెప్పుకోవచ్చు. కొండపి నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేసిన సత్య. వైసీపీ ప్రభుత్వ కాలంలో ఉత్తరాంధ్ర జిల్లాల టీడీపీ కో-ఆర్డినేటర్‌గా కీలక భూమిక పోషించారు. నేడు మారిటైం బోర్డు చైర్మన్‌గా కూడా ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు, మంత్రిత్వశాఖకు చెందిన మంత్రులతో సమన్వయంగా ముందుకు సాగుతున్నారు. కేంద్రం నుంచి ప్రత్యేక కార్యక్రమాలకు నాంది పలకడం ద్వారా గుర్తింపు పొందగలిగారు.

- ఆంధ్రజ్యోతి, ఒంగోలు

సత్య సూపర్ సక్సెస్

మంత్రి జనార్దన్‌రెడ్డితో కలిసి అధికారులతో సమీక్షిస్తున్న మారిటైం బోర్డు చైర్మన్ సత్య (ఫైల్)





- మారిటైం బోర్డులో సంస్కరణలు
- కేంద్రం ద్వారా ప్రత్యేక నిధులకు ప్రయత్నం
- పోర్టులు, హార్బర్ల కోసం కేంద్ర మంత్రితో భేటీ
- పెట్టుబడులకు ప్రోత్సాహం
- నైపుణ్య అభివృద్ధి కేంద్రాల స్థాపన
- యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు యోచన
- రాయల్టీ ద్వారా ప్రభుత్వ ఆదాయం పెంచే ప్రతిపాదనలు
- ఇండియా మారిటైం సెంటర్‌లో సభ్యత్వం
- గత ప్రభుత్వంలో జరిగిన తప్పులపై ప్రత్యేక నిఘా
- చైర్మన్‌గా తొలి ప్రయత్నంలోనే ప్రత్యేక గుర్తింపు

మారిటైం బోర్డు.. ఇది సామాన్య ప్రజలకు పెద్దగా అవగాహన లేని కార్పొరేషన్. తెలుగులో అనువదిస్తే ఆంధ్రప్రదేశ్ పోర్టులు, హార్బర్ల నిర్వహణ సంస్థ. ఒకప్పుడు దీనికి పెద్దగా ప్రాధాన్యం లేదు. కానీ కొన్ని సంవత్సరాలుగా దేశంలో పోర్టుల నిర్మాణం పెరిగిపోవడం, ప్రత్యేకించి రాష్ట్ర విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్ పొడవునా తీర ప్రాంతం ఉండి పోర్టుల నిర్మాణాలు పెరగడంతో ఈ కార్పొరేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని పోర్టులు నిర్వహణలో, మరి కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. ఇంకొన్ని పోర్టుల ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయి. వీటికితోడు హార్బర్లు, షిప్ ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణం తదితర అవకాశాలు కల్పించి మత్స్యకారులకు చేయూతనిచ్చే కార్యక్రమాలు చేపట్టేలా పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వంలో పోర్టుల నిర్వహణకు ఆయా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్న విషయాల్లో రాద్ధాంతాలు జరిగాయి. కిందిస్థాయిలో అనుబంధ పరిశ్రమలు, పథకాల అమల్లో ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించింది. మరీ ముఖ్యంగా మారిటైం బోర్డు విషయమే కనిపించలేదంటే అతిశయోక్తి కాదు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎనిమిది నెలల క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ అంశానికి ప్రాధాన్యం ఇచ్చింది. అందులో భాగంగా అటు మంత్రిత్వశాఖతోపాటు, ఇటు మారిటైం బోర్డు పాత్రను కీలకంగా మలిచే ప్రయత్నం చేపట్టింది. సంబంధిత శాఖకు బీసీ జనార్దన్‌రెడ్డిని మంత్రిని చేసింది. ఆ తర్వాత ప్రాధాన్యత కలిగిన మారిటైం బోర్డుకు సరైన వ్యక్తిని చైర్మన్‌గా నియమించేందుకు పరిశీలన చేపట్టింది. యువకుడిగా ఇచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్ దృష్టిలో ఉన్న సత్య పేరును పరిశీలనలోకి తీసుకున్నారు. అదేసమయంలో మంత్రి జనార్ధన్‌రెడ్డితో కూడా సన్నిహితంగా ఉంటూ సమన్వయంతో ముందుకు పోగలరని భావించి సత్యకు చైర్మన్ పదవిని అప్పగించారు.

కేంద్ర నిధుల కోసం తొలి ప్రయత్నం

రాష్ట్రంలోని నౌకాశ్రయాల అభివృద్ధి కోసం కేంద్రం నుంచి మరింత వాటాను రాబట్టేందుకు ప్రత్యేక ప్రయత్నం చేశారు. అందులో భాగంగా సంబంధిత కేంద్రమంత్రి సర్బన్‌నందా సోమువాలాను కలిసి ప్రతిపాదనలు అందజేశారు. రాష్ట్రంలో పోర్టులు, హార్బర్ల రంగం అభివృద్ధికి కేంద్రం నుంచి ఎక్కువ నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రానికి కేంద్ర మారిటైం అభివృద్ధి ఫండ్ నుంచి మరింత వాటా నిధులు ఇవ్వాలని ప్రతిపాదనలు అందజేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కూడా రాష్ట్ర వాటాకు మరిన్ని నిధులిచ్చే అంశాన్ని ప్రతిపాదించడం విశేషం.

ప్రభుత్వ ఆదాయం పెంచే ప్రతిపాదనలు

పోర్టుల నిర్వాహకుల నుంచి ప్రభుత్వానికి ఆదాయం లభించే విషయంలో సత్య ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పోర్టు నిర్వాహక సంస్థలు ప్రభుత్వానికి రాయల్టీ (వాటర్ ఫ్రంట్) చెల్లించాల్సిన విధానం ఉంది. అయితే దాన్ని ఎప్పటికప్పుడు పరిస్థితికి అనుగుణంగా ఖరారు చేయకపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం లభించడం లేదు. ఈ విషయాన్ని సత్య గుర్తించారు. ఇటు ప్రభుత్వం, అటు పోర్టు నిర్వాహక సంస్థ యజమానులతో సంప్రదింపులు చేసి కొత్తగా వాటర్ ఫ్రంట్ రాయల్టీని ఖరారు చేయడంలో ప్రధాన భూమిక పోషించారు.

పెట్టుబడిదారులను ఆకర్షించే ప్రయత్నం

రాష్ట్రంలో పోర్టులు, హార్బర్ల అభివృద్ధి కోసం పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు సత్య ప్రత్యేక ప్రయత్నం చేశారు. ఇటు అధికారులు అటు పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు పూర్తయిన, పురోగతిలో ఉన్న పనులపై కూడా ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. కొత్త పెట్టుబడిదారులను ప్రోత్సహించడంలో భాగంగా నిబంధనల్లో ఉన్న అనేక అడ్డంకులను తొలగించి వారిని ప్రోత్సహిస్తున్న తీరుపట్ల పెట్టుబడిదారుల నుంచి అభినందనలు అందుకోగలిగారు.

నైపుణ్య అభివృద్ధి కేంద్రాల స్థాపన

యువతలో నైపుణ్యాన్ని పెంపొందించి వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుగా నైపుణ్య అభివృద్ధి కేంద్రాల స్థాపనకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. తొలి విడతగా రామాయపట్నం, కృష్ణపట్నం, మూలపేట ఓడరేవుల్లో సత్య సూచనలకు అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి కేంద్రాల స్థాపనకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఈ కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

సీడాప్‌తో ఒప్పందం ద్వారా ఉపాధి అవకాశాలు

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ప్రోత్సాహక సొసైటీ ఉంది. సీడాప్ అనే ఈ సంస్థను వెలుగులోకి తెచ్చి దాన్ని భాగస్వామ్యంతో యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే ప్రణాళికలను సిద్ధం చేశారు. దీని భాగస్వామ్యంతో మారిటైం కార్పొరేషన్ ముందుకెళ్లి యువతకు శిక్షణ ఇప్పిస్తే మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంది. ఈ విషయంపై ఒక నిర్దిష్ట ప్రణాళిక రూపొందించి సంబంధిత రాష్ట్ర మంత్రితోపాటు ముఖ్యమంత్రికి వివరించి అందజేశారు. ఇటీవలే ప్రభుత్వం ఆ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి పరిశీలన చేపట్టింది.





కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తున్న సత్య

కొండపి నియోజకవర్గంలోనూ

కొండపి నియోజకవర్గం పరిధిలో టంగుటూరు, సింగరాయకొండ మండలాల్లో తీరప్రాంతం ఉన్న విషయం విదితమే. మత్స్యకారులు, ఇతర సముద్ర ఉత్పత్తులపై ఆధారపడిన వేలాది కుటుంబాల వారు జీవిస్తున్నారు. ఇంతవరకూ వారికి తోడ్పాటునిచ్చే అభివృద్ధి పనులు ఆప్రాంతలో జరగలేదు. దీంతో పాకల వద్ద షిప్‌ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం కోసం సత్య ప్రయత్నాలు ప్రారంభించారు. ఆ మేరకు కేంద్రమంత్రికి ప్రతిపాదనలు కూడా సమర్పించారు. షిప్‌ల్యాండింగ్ సెంటర్ వలన మత్స్యకారుల వేటకు, ఆతర్వాత చేపల మార్కెటింగ్, నిల్వకు మంచి ఉపయోగం ఉంటుంది. కొండపి నియోజకవర్గం నుంచి సముద్రం వరకు వెళ్లే ముసి, పాలేరు నదుల విషయంపై కూడా దృష్టి సారించారు. ఈ రెండు నదులు సముద్రంలో కలిసే చోట చేపల వేటకు అనుకూలంగా లోతు పెంచి ముఖద్వారాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పులికాట్ బీచ్‌లో అలాంటి నిర్మాణాలు జరుగుతున్నాయి. అదే తరహాలో ఇక్కడ కూడా ఈ రెండు నదులు సముద్రంలో కలిసే ప్రాంతాల్లో ముఖద్వారాలు ఏర్పాటు చేస్తే మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉంటుందని భావించి ప్రతిపాదనలు కేంద్రం ముందు ఉంచారు. ఇలా మారిటైం కార్పొరేషన్ ద్వారా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు అనుగుణంగా ముందుకు సాగడంతోపాటు గ్లోబల్ మారిటైం హబ్‌గా రాష్ట్రంలోని తీర ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు ఓడరేవుల సామర్థ్యాన్ని పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు సత్య వెల్లడించారు.

ఇండియా మారిటైం సెంటర్‌లో సభ్యత్వం

దేశస్థాయిలో ఇండియా మారిటైం సెంటర్ పనిచేస్తుంది. అందులో సభ్యత్వం ఉన్న రాష్ట్రాల మారిటైం బోర్డులకు వివిధ రూపాల్లో అది సహకారం అందిస్తుంది. అయితే ఇప్పటి వరకు మారిటైం సెంటర్‌లో రాష్ట్ర మారిటైం బోర్డుకు, అదే తరహాలో పనిచేసే కొన్ని సంఘాలకు సభ్యత్వం లేదు. ఈ విషయాన్ని గుర్తించిన సత్య ఇండియా మారిటైం సెంటర్‌లో చేరాల్సిన ఆవశ్యకతను పెద్దలకు వివరించి సభ్యత్వం కోసం దరఖాస్తు చేశారు. అక్కడ సభ్యత్వం పొందటం ద్వారా వివిధ రూపాల్లో రాష్ట్రానికి ప్రయోజనం చేకూరే అవకాశాలు లభించనున్నాయి.

ఐదు మాసాల్లోనే ముందడుగు

చైర్మన్ పదవిని చేపట్టిన ఐదు మాసాల్లోనే అనేక సంస్కరణలకు రూపకల్పన చేయడం ద్వారా సత్య ముందడుగు వేశారని చెప్పవచ్చు. బాధ్యతలు చేపట్టిన వెంటనే అటు అధికారులు, ఇటు అనధికారులు మరోవైపు పోర్టుల నిర్వహణలో అనుభవం కలిగిన ప్రముఖులతో భేటీ అయ్యారు. వారి ద్వారా అనేక విషయాలు తెలుసుకొన్నారు. ప్రత్యేకించి పోర్టులు, హార్బర్ల నిర్వహణ ద్వారా రాష్ట్రాభివృద్ధికి తోడ్పడగలిగే అంశాలు, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే అవకాశాలు, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రక్రియతోపాటు తీరప్రాంతాల్లో సముద్ర వేటను ఆధారం చేసుకొని జీవించే మత్స్యకారులకు చేయూత నిచ్చే కార్యక్రమాలపై అధ్యయనం చేశారు. ఇంకోవైపు కార్పొరేషన్ ద్వారా జరగాల్సిందేమిటి, గతంలో ఏమి జరిగిందనే విషయాలను లోతుగా అధ్యయనం చేశారు. తొలి రోజుల్లో వీటిపై దృష్టి సారించిన సత్య అవగాహన పెంచుకున్న తర్వాత ఆయా అంశాల వారీ ప్రణాళికలు రూపొందించుకొని తద్వారా ముందడుగు వేయడం ప్రారంభించారు. తొలిసారి మంత్రి జనార్దన్‌తో కలిసి బోర్డు అధికారులతో సమావేశమై విపులంగా చర్చించారు. ఆతర్వాత అటు కేంద్రం నుంచి ఏమి రాబట్టాలి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి తోర్పాటు పొందాలన్న విషయాలపై ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఆ వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీశాఖ మంత్రి లోకేష్‌కు పరిస్థితులను, చేయబోతున్న కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వంలో బాగస్వాములుగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో మారిటైం బోర్డు చేయబోతున్న కార్యక్రమాలను వివరించారు. కిందిస్థాయిలో ఆయా జిల్లాల్లోని నాయకులు, ప్రత్యేకించి ఆయా ప్రాంతాల్లోని ఎమ్మెల్యేలతో సంప్రదిస్తూ వారి పరిధిలోని తీరప్రాంతాల్లో చేపట్టాల్సిన పనులపైన కార్యక్రమాన్ని రూపొందించుకొని ముందుకు సాగుతున్నారు. ఇటు నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు, ప్రజలకు అందుబాటులో ఉంటూనే పార్టీపరంగా నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మారిటైం బోర్డు ద్వారా చేయాల్సిన పనుల విషయంలో తొలి ఐదు మాసాల్లోనే ఆయన ముందడుగు వేయడం ద్వారా మన్ననలు పొందగలుగుతున్నారు.



కొత్తపట్నం తీరం

తీర ప్రాంత అభివృద్ధి దిశగా అడుగులు

- కేంద్రం దృష్టికి రాష్ట్రంలో ఓడరేవులు, నౌకాయాన సౌకర్యాల పెంపు
- ఉమ్మడి జిల్లాలో కీలక అంశాలపైనా సత్య ప్రత్యేక దృష్టి

ఒంగోలు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ యువ నేత దామచర్ల సత్యనారాయణ (సత్య) అనతికాలంలోనే ఆపార్టీ రాష్ట్ర స్థాయి ముఖ్యనేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. కష్టపడి పనిచేయడం, అప్పగించిన బాధ్యతను నిబద్ధతో నిర్వర్తించడం ద్వారా అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్‌ల వద్ద ప్రత్యేక గుర్తింపు పొందారు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల తొలి జాబితాలోనే మారిటైం బోర్డు చైర్మన్‌గా నియమితులయ్యారు. సాధారణంగా అలాంటి పదవులు పొందిన నేతలు తద్వారా వచ్చే గుర్తింపుతో పార్టీ కార్యక్రమాలు, అవసరానికి అనుగుణంగా వ్యక్తిగత వ్యవహారాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుంటారు. అందుకు భిన్నంగా సత్య అటు పార్టీ కార్యక్రమాలపై దృష్టి పెడుతూనే ఇటు తాను చైర్మన్‌గా ఉన్న మారిటైం బోర్డు కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన కొద్ది నెలల్లోనే మారిటైం బోర్డుకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. రాష్ట్రంలో, ఉమ్మడి జిల్లాలో ఓడరేవులు, నౌకాయాన జలమార్గాల అభివృద్ధికి గట్టి కృషి చేశారు. ఈ క్రమంలో తొలుత మారిటైం బోర్డు విధివిధానాలను అధ్యయనం చేశారు. తర్వాత కేంద్ర ఓడరేవులు, నౌకాయాన మంత్రిత్వ శాఖ ద్వారా రాష్ట్రంలో చేపట్టే అవకాశాలున్న ప్రాజెక్టులను పరిశీలించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. గత ఏడాది డిసెంబరు 12న సంబంధిత కేంద్రమంత్రి వరతానంద్‌ను ఢిల్లీ వెళ్లి కలిశారు. కాకినాడు, మచిలీపట్నం, మూలాపేట, నిర్మాణంలో ఉన్న రామాయపట్నం పోర్టులకు అనుబంధంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటును ప్రతిపాదించారు. బిల్డింగ్ క్లస్టర్ల ఏర్పాటు, అంతర్గత జలరవాణా అభివృద్ధి, షిప్పింగ్ హార్బర్ల నిర్మాణాలు... వాటికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలపై చర్చించారు. వాటిని కేంద్రం పరిశీలించేలా ఒప్పించగలిగారు. ఇక సొంత ప్రాంతమైన కొండపి నియోజకవర్గ పరిధిలోని పాకలలో షిప్ ఇన్‌లాండ్ సెంటర్ ఏర్పాటు, పాలేరు, ముసి నదులలో మారిటైం బోర్డు నిధులతో పూడికతీత పనులు, కొత్తపట్నం వద్ద కేంద్రం మంజూరు చేసిన ఫిషింగ్ హార్బర్ వ్యవహారాలను కదిలించగలిగారు. ఇక ఉమ్మడి జిల్లాలో తీరంలో కీలకమైన ప్రాంతాలుగా ఉన్న పెద్దగంజాం- మోటుపల్లి వద్ద గ్రీన్‌ఫీల్డ్ పోర్టు, షిప్ బిల్డింగ్ యూనిట్‌ల ఏర్పాటుకు ఉన్న సానుకూలతలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని కేంద్రం పరిశీలన చేసేలా కృషి చేశారు. రానున్న రోజుల్లో ఈ రంగంలో రాష్ట్రంలో కీలక అభివృద్ధి పనులు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కచ్చితంగా జరుగుతాయన్న ఆశాభావాన్ని సత్య వ్యక్తం చేస్తున్నారు.



కలిసొచ్చిన ఉత్తరాంధ్ర బాధ్యతలు

- యువగళం ముగింపు సభలో కీలక పాత్ర
- ఒంగోలు, రాజమండ్రి మహానాడుల నిర్వహణలోనూ బాధ్యతలు

ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి జోన్-1 టీడీపీ కోఆర్డినేటర్‌గా సత్య నిర్వహించిన పాత్ర కీలకమని చెప్పవచ్చు. వైసీపీ ప్రభుత్వంలో పార్టీపై పెరిగిన దాడులను దృష్టిలో ఉంచుకొని కిందిస్థాయిలోని నాయకులు, కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించడం కోసం పార్టీ నిర్మాణ వ్యవహారాల్లో పని విభజనకు అప్పట్లో చంద్రబాబు శ్రీకారం పలికారు. మొత్తం రాష్ట్రాన్ని ఐదు జోన్‌లుగా విభజించారు. ఉత్తరాంధ్రకు సంబంధించిన జోన్-1 కోఆర్డినేటర్‌గా సత్యను నియమించారు. తొలుత ఆయన విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, అరకు లోక్‌సభ నియోజకవర్గాల కోఆర్డినేటర్‌గా పనిచేశారు. ఆ లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యతలను ఆయనే చూశారు. ఎన్నికలు సమీపించిన తరువాత పనిభారం తగ్గించేందుకు మూడు లోక్‌సభలు, వాటి పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యతలకు ఆయన్ను పరిమితం చేశారు. ఆ సమయంలో క్షేత్రస్థాయి నుంచి జరుగుతున్న వ్యవహారాలను పసిగట్టి నిక్కచ్చి తెలియజేయడంలోనూ, ఆతర్వాత అభ్యర్థుల ఎంపిక సమయంలోనూ నిఖార్సయిన సమాచారం ఇవ్వడంతోపాటు అవసరమైన ఒనరులను సమకూర్చడంలోనూ సత్య పోషించిన పాత్ర అధినాయకులను మంత్రిముగ్ధుల్ని చేసింది. ఇప్పటికీ ఆజోన్ పరిధిలో పార్టీ వ్యవహారాలు, నామినేటెడ్ పదవుల విషయంలోనూ సత్య సూచనలే కీలకం. త్వరలో జరగనున్న నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి కూడా ఆ మూడు లోక్‌సభ స్థానాల పరిధిలోని ఎంపీలు, మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలతో చర్చించి పార్టీకి సమాచారం ఇచ్చే బాధ్యత కూడా సత్యకే అప్పగించారు. అందులో భాగంగానే సోమవారం సాయంత్రం విజయవాడలోని తన నివాసంలో ఆప్రాంత నేతలందరితో సత్య సమావేశం నిర్వహించి నామినేటెడ్ పదవులపై అభిప్రాయాలు సేకరించారు. ఇదేసమయంలో మహానాడు, యువగళం పాదయాత్ర సందర్భంగా సత్య చేపట్టి నిర్వహించిన బాధ్యతలు కూడా టీడీపీలో ఆయన ఎదుగుదలకు దోహదపడ్డాయి. ఒంగోలులో జరిగిన మహానాడులో అనేక కీలక బాధ్యతలను ఆయన నిర్వర్తించారు. అప్పట్లో ఆ మహానాడు దిగ్విజయమైన విషయం విదితమే. ఆతర్వాత రాజమండ్రిలో జరిగిన మహానాడు సమయంలోనూ చంద్రబాబు, లోకేష్‌లు సత్యను పిలిచి కీలక బాధ్యతలు అప్పగించడం విశేషం. ఇక లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్రలో అనేక బాధ్యతలు చూడటంతోపాటు ముగింపుగా విజయనగరం జిల్లాలో జరిగిన సభ సక్సెస్ అవడానికి ఆ ప్రాంత కోఆర్డినేటర్‌గా సత్య నిర్వహించిన బాధ్యత పార్టీ కీలక నాయకుల్లో ఒకరిగా ఆయన్ను చేర్చింది.



అభివృద్ధే అజెండా..!

- సింగరాయకొండపై ప్రత్యేక శ్రద్ధ
- మారిటైం బోర్డు చైర్మన్ సత్య చొరవతో రూ.1.40 కోట్లతో పీబీ చానల్ అభివృద్ధి పనులు
- పాకల తీరంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు ప్రతిపాదన

సింగరాయకొండ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : సింగరాయకొండ మండల అభివృద్ధిపై సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామితోపాటు రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అందులో భాగంగా ఎన్నో ఏళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోని పాలేరు-బిట్రగుంట చానల్‌పై సత్య ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన చొరవతో దాదాపు రూ.1.40 కోట్లు మంజూరయ్యాయి. జిల్లెలమూడి నుంచి బింగినపల్లి వరకు 21.3 కి.మీ ఉన్న కాలువలో పూడికతీత, పిచ్చిమొక్కలను తొలగిస్తున్నారు. పీబీ చానల్ అభివృద్ధి ద్వారా 9 చెరువుల కింద ఉన్న దాదాపు 8 వేల ఎకరాల ఆయకట్టు రైతులకు సాగునీరు పుష్కలంగా అందనుంది. దీంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు కృషి

సింగరాయకొండ మండలంలోని పాకల తీరంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుకు మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కృషి చేస్తున్నారు. దీన్ని నిర్మిస్తే గంగపుత్రులకు జీవనోపాధి అవకాశాలు మెరుగుపడటంతోపాటు తీరప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మత్స్యకారులు వేటకు వెళ్లి బోట్లు నిలవుకోవడానికి అనువైన స్థలం, మత్స్యసంపదను నిల్వ చేసుకొనేందుకు గోదాములు వంటి సదుపాయాలు లభిస్తాయి. సత్య దీనిపై ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించారు.




పూడిక తీసిన అనంతరం పీబీ చానల్

రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి స్వామి, సత్య చొరవతో మండలంలో దాదాపు రూ.7 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పల్లెపండుగ కార్యక్రమం కింద ఇప్పటికే రూ.3.22 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశారు. రూర్బన్ పథకం కింద రూ.కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. భవిష్యత్‌లో మరిన్ని నిధులతో సింగరాయకొండ రూపురేఖలు మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు.

సంగమేశ్వరం ప్రాజెక్టు పూర్తిపై ప్రత్యేక దృష్టి

పొన్నలూరు మండలంలోని చెన్నుపాడు వద్ద ఉన్న సంగమేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసి నియోజకవర్గంలోని రైతులకు సాగు, తాగునీరును అందజేయాలనే లక్ష్యంతో మంత్రి స్వామి, సత్య ఉన్నారు. ప్రాజెక్టు పనులపై ప్రత్యే శ్రద్ధ తీసుకుంటున్నారు.


అధినేతకు నమ్మకస్తుడు, యువకులకు ఆత్మీయుడు, క్యాడర్ కు నిరంతరం అండగా నిలిచే నవతరం నాయకుడు మాకు
అత్యంత ప్రియమైన కొండపి నియోజకవర్గ ఆశాజ్యోతి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారికి
ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు ఛైర్మన్
జన్మదిన శుభాకాంక్షలు
ఈదర ప్రభాకరరావు
టి.డి.పి. నాయకులు
కారుమంచి
రామా గోపి
రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి
కొణిజేడు
కొమ్మినేని వెంకట్రావు
టి.డి.పి. నాయకులు
కాకుటూరివారి పాలెం
బొడపాటి అంజిబాబు
టి.డి.పి. నాయకులు
యం.నిడమనూరు
బొజ్జ శ్రీనివాసరావు
టి.డి.పి. నాయకులు
వల్లూరు


జన్మదిన శుభాకాంక్షలు
యువనాయకుడు, నిగర్వి,
స్నేహశీలి, మంచిమనిషి,
అజాత శత్రువు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్
శ్రీ దామచర్ల
సత్యనారాయణ(సత్య) గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
నిండునూరేళ్లు సంపూర్ణ
ఆయురారోగ్యాలతో
వర్థిల్లాలని కోరుకుంటూ...
మీ...
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్
డా॥ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గారు
రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రివర్యులు
పోకూరి రవీంద్రబాబు
టీడీపీ మండల అధ్యక్షులు
జరుగుమల్లి మండలం
పోటు శ్రీనివాస మురళిబాబు (పెదబాబు)
తెలుగు రైతు పార్లమెంట్ ఉపాధ్యక్షులు,
కామేపల్లి, జరుగుమల్లి (మం)
గాలి సందీప్
సర్పంచ్, వర్దినేనివారిపాలెం
జరుగుమల్లి మండలం
నరాల సోమయ్య
టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి
జరుగుమల్లి మండలం
నలమోతు వెంకటేశ్వర్లు
సీనియర్ నాయకులు, చింతలపాలెం
జరుగుమల్లి మండలం
గుండపనేని వెంకటేశ్వరరావు(జీవీ)
టీడీపీ నాయకులు
చిర్రికూరపాడు, జరుగుమల్లి (మం)
నలదల రామారావు
టీడీపీ నాయకులు
చిర్రికూరపాడు, జరుగుమల్లి (మం)
చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు
టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు
పచ్చవ, జరుగుమల్లి (మం)
తాటికొండ భీమయ్య
టీడీపీ నాయకులు
పచ్చవ, జరుగుమల్లి (మం)
కొమ్మాలపాటి కృష్ణ
టీడీపీ నాయకులు
అక్కచెరువుపాలెం, జరుగుమల్లి (మం)
చదలవాడ బ్రహ్మేంద్రం
మాజీ సర్పంచ్, దావగూడూరు
జరుగుమల్లి (మం)
బత్తిన బ్రహ్మయ్య
టీడీపీ నాయకులు,
దావగూడూరు, జరుగుమల్లి (మం)
బండ్లమూడి నరసింహారావు
చెన్నకేశవస్వామి దేవస్థానం మాజీ చైర్మన్
దావగూడూరు, జరుగుమల్లి (మం)
దామచర్ల శ్రీనివాసరావు
టీడీపీ నాయకులు
దావగూడూరు, జరుగుమల్లి (మం)
కొరిమిల్ల వెంకటస్వామి
టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు
దావగూడూరు, జరుగుమల్లి (మం)
కొరిమిల్ల శ్రీనివాసరావు
టీడీపీ నాయకులు
దావగూడూరు, జరుగుమల్లి (మం)
పోతినేని అనిల్
తెలుగు యువత నాయకులు
దావగూడూరు, జరుగుమల్లి (మం)
కోనూరి సుబ్బారావు
గ్రామ పార్టీ అధ్యక్షులు
నందనవనం, జరుగుమల్లి (మం)
పేముల విజయనిర్మల
Ex.MPP
పైడిపాడు, జరుగుమల్లి (మం)
బత్తిన పూర్ణ
టీడీపీ నాయకులు
పైడిపాడు, జరుగుమల్లి (మం)
రావిపాటి శేషయ్య
టీడీపీ నాయకులు
అక్కచెరువుపాలెం, జరుగుమల్లి (మం)
స్వర్ణ బ్రహ్మయ్య
తెలుగు రైతు అధ్యక్షులు
నందనవనం, జరుగుమల్లి (మం)
తోకల వెంకటేశ్వర్లు
టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు
తూమాడు, జరుగుమల్లి (మం)
కొమ్మాలపాటి వెంకటేశ్వర్లు
టీడీపీ నాయకులు,
తూమాడు, జరుగుమల్లి (మం)
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జరుగుమల్లి మండలం



మాట్లాడుతున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు

బాలికలకు 112 కాల్‌తో

సమస్యలకు పరిష్కారం

వేటపాలెం(చీరాల), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : బాలికలు ఇతరులతో సమస్యలు ఎదుర్కొన్నప్పుడు 112కు ఫోన్ చేసి సమస్యలకు పరిష్కారం పొందాలని వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. పోలీసులు జాతీయ మహిళా వారోత్సవాలు మంగళవారం పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా బాలికల హక్కులు, పరిరక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థినులతో డిబేట్ నిర్వహించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మేనేజిమెంట్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బల్లికురవ : అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మండలంలోని ముక్తేశ్వరం, ఎస్ఎల్ గుడిపాడు గ్రామాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పౌష్టికాహారం మహిళకు అందుతున్న వసతులు, వారికి ఉన్న హక్కులపై వివరించారు. ఆనంతరం విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాలలో సూపర్ వైజర్లు, సలోమి, విజయనిర్మల పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థినికి అభినందన

ఒంగోలు విద్య, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రకేసరి టంగుటూరి యూనివర్శిటీ డిగ్రీ మూడో సెమిస్టర్ ఫలి తాల్లో 9.61 జీపీఏ సా ధించి యూనివర్శిటీ స్థా యిలో టాపర్‌గా నిలి చిన కనిగిరి ఏఎల్ఎన్ ఎం అండ్ వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎం.జయలక్ష్మిని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మూర్తి మంగళవారం అభినందించారు. కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్‌తో కలిసి విద్యార్థిని జయలక్ష్మి వీసీ ని కలిశారు. ఈ సందర్భంగా వీసీ మూర్తి ఆమెకు జ్ఞాపికను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సీతః కేవీ ఎన్.రాజు, భార తీదేవి, ఆర్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ముందడుగు వేయాలి

ఒంగోలు విద్య, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆత్మవి శ్వాసంతో అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని సీఐ వై.నాగరాజు కోరారు. స్థానిక బండ్లమిట్టలోని ప్రభుత్వబాలికోన్నత పాఠశాలలో మం గళవారం జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమం హెచ్ఎం కృష్ణకు మారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై సీఐ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. వ్యాసరచన, ఎలక్యుషన్, పెయిటింగ్ పోటీల్లో విజేత లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రెవెన్యూ దందా..!

(5వ పేజీ తరువాయి)

తీసుకోలేదు. విసిగిపోయిన అతను తహసీల్దార్ కారుకు అడ్డుగా నిరసన తెలిపారు. చివరకు పోలీసుల చేత అతనిని ఆందోళనను నిలిపివేయించారు. ఒక వ్యక్తికి పొజిషన్ ధ్రువీకరణ పత్రం ఇవ్వడం కోసం దాదాపు నెలరోజులు తిప్పుకోవడం గమనార్హం.

ఐవీఆర్ఎస్ సర్వే చేపడుతున్నా లెక్కలేదు

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పలు శాఖల పనితీరుకు సంబంధించి ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహిస్తూ అధికారుల పనితీరుపై ప్రజల నుంచి సర్వే చేపట్టింది. తద్వారా వచ్చిన రిపోర్టు సేకరించి ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామనుకుంటుంటే సంతనూతలపాడు తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది మాత్రం ఏసర్వే అయితే మాకేంటి అనుకుంటూ వసూళ్లలో మాత్రం వెనుకడుగు వేయడం లేదని విమర్శలు వినపడుతున్నాయి.

ఒంగోలు కేంద్రంగా మరోకీలక కేసు విచారణ

5వ పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు. ముగ్గురు సభ్యులు ఉన్న సిట్‌కు జిల్లా ఎస్పీ దామోదర్ నేతృత్వం వహించనున్నారు. సభ్యుడిగా గుంటూరు పశ్చిమ డీఎస్పీ అరవింద్‌ను నియమించారు. మరో అధికారిని సభ్యుడుగా నియమించుకొనే వెసులుబాటుతో ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో ఒంగోలు కేంద్రంగా రాష్ట్రంలో మరో సంచలన కేసు విచారణ ఎస్పీ దామోదర్ నేతృత్వంలో సాగనుంది. ఈ బృందం సీఐడీ డీజీపీ నియంత్రణలో పనిచేయనుంది. దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించడం, అవసరమైన డాక్యుమెంట్లు సీజ్ చేయడం, నిందితులను అదుపులోకి తీసుకొనే అధికారాలను సిట్‌కు కల్పించారు. దీంతో నాడు ఫారమ్-7 అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలు, వారికి సహకరించిన యంత్రాంగం, సిబ్బందిలో తీవ్ర ఆందోళన మొదలైంది.

ఇసుక రవాణాపై సమసిన వివాదం

(5వ పేజీ తరువాయి)

లేకుండా వదిలేశారు. ఇసుక డిపోల వద్ద రోజుకు 10 టిప్పర్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులు సమావేశంలో కోరారు. ఈ విషయాన్ని తాము చర్చించుకొని చెబుతామని టిప్పర్ల యజమానులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఇసుకను సరఫరా చేయాలని కోరారు. సమావేశంలో మైనింగ్ శాఖ డీడీ రాజశేఖర్, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, వాహన తనిఖీ అధికారులు రామచంద్రరావు, సురేంద్రప్రసాద్, మైనింగ్ ఏజీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

హెలిప్యాడ్, సభాస్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్‌లు

మార్కాపురం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు మార్కాపురం రానున్న నేపథ్యంలో కార్యకర్తలు కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మార్కాపురం పట్టణ, మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ 2023వ సంవత్సరంలో మార్కాపురంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. అప్పట్లో కార్యక్రమం భారీగా విజయవంతమైందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తరుణంలో ఇప్పుడు మరింత ఘనంగా నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రతి వార్డు, గ్రామం నుంచి మహిళలు కార్యక్రమానికి హాజరయ్యేలా కార్యకర్తలు చూడాలన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం వస్తున్నాడన్నారు. ఈ ప్రాంతవాసులకు ఇది శుభపరిణామమన్నారు. ముఖ్యంగా మార్కాపురం జిల్లా విషయం గురించి ఆయన స్పష్టత ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. దీంతో పాటు మెడికల్ కళాశాలపై కూడా స్పష్టత వస్తుందన్నారు. మహిళా దినోత్సవం అనంతరం ముఖ్యమంత్రి వెలిగొండ ప్రాజెక్టు సందర్శించే అవకాశం ఉందన్నారు. ఉదయం నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమం మధ్యాహ్నం వరకు మార్కాపురంలో సాగుతుందన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఎలాంటి లోటుపాట్లు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికి కేటాయించిన విధులు వాళ్లు సక్రమంగా సమన్వయంతో నిర్వహిస్తే కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున్, ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, యక్కలి కాశీవిశ్వనాథం, మాలపాటి వెంకటరెడ్డి, షేక్ మౌలాలి, జవ్వాజి రామాంజులరెడ్డి, షేక్ పెద్దావలి, డి.నాగూర్‌వలి, పెరుమాళ్ల కాశీరావు, దొడ్డ రవికుమార్, కొప్పుల శ్రీనివాసులు, మట్టం వెంకటేశ్వర్లు, గొలమారి నాసర్‌రెడ్డి, సయ్యద్ గఫార్, పఠాన్ హుసేన్‌ఖాన్, దూపాటి యలమంద తదితరులు పాల్గొన్నారు.



హెలిప్యాడ్, ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

సభాస్థలి, హెలిప్యాడ్‌ల పరిశీలన

ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో అధికారులు రంగంలోకి దిగారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మార్కాపురం సబ్‌కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహసీల్దార్ చిరంజీవితో కలిసి ఎస్‌వీకేపీ కళాశాలను పరిశీలించారు. చుట్టూ పరిసరాలు, సభ ఏర్పాటు, పార్కింగ్, భోజన సదుపాయాలు ఎక్కడ కల్పించాలి అనే ప్రాంతాలను ప్రాథమికంగా పరిశీలించారు. ఉదయం నుంచి అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సాయంత్రానికి మార్కాపురం చేరుకున్నారు. తొలుత తర్లుపాడు రోడ్డులోని సాయిబాలాజీ ఉన్నత పాఠశాల వద్దగల హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఎస్‌వీకేపీ కళాశాలలకు వెళ్లి మైదానాలను చూశారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్‌లు బుధవారం మార్కాపురం వచ్చిన తర్వాత అన్నింటిని పరిశీలించిన తర్వాత సభా ఏర్పాట్లు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే నారాయణరెడ్డి తెలిపారు.

ఫ్లెక్సీల నియంత్రణపై కసరత్తు

- వైసీపీ హయాంలో ఇష్టారాజ్యంగా ప్రచార బోర్డుల ఏర్పాటు
- అదే పంథాను కొనసాగిస్తున్న కూటమి నేతలు
- మంత్రి రవికుమార్ సీరియస్
- రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు
- ఇకపై అనుమతి ఉంటేనే

అద్దంకి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి పట్టణంలో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన అలాగే ఎక్కువ రోజులు ఉంచుతుండడంతో వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. అయినా వైసీపీ హయాంలో 5 సంవత్సరాల పాటు ఏ చిన్న కార్యక్రమం జరిగినా నామ్ రోడ్డు, దర్శి రోడ్డు, మున్సిపల్ కార్యాలయం రోడ్డులలో ఉన్న సెంట్రల్ లైటింగ్ పోల్స్‌కు, రోడ్డుకు రెండు వైపులా గ్రిల్స్‌కు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. భవానీసెంటర్, పొట్టి శ్రీరాములు బొమ్మ తదితర ప్రాంతాలలో హోర్డింగ్‌లను ఏర్పాటు చేయడం సర్వసాధారణంగా మారింది. ఆయా ప్రాంతాల్లోని వ్యాపారులకు మరింత ఇబ్బందిగా మారింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తామేమీ తక్కువ కాదన్నట్లు నేతలు పెద్దఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం ప్రారంభించారు. దీంతో పలువురు వ్యాపారులు ఇటీవల మంత్రి రవికుమార్, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి రవికుమార్ వెంటనే స్పం దించి పట్టణంలో ఇష్టానుసారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తె లుస్తుంది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన మున్సిపల్ సమావేశంలో ఫ్లెక్సీల ఏర్పాటు నియంత్రణపై ఒకింత కఠినంగా వ్యవహరించాలని, కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకొని ఏర్పాటు చేయాలని, అనుమతులు తీసుకున్న ప్రాంతాలలో ఏర్పాటు చేసిన తరువాత రెండు, మూడు రోజులలో తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. అయితే మున్సిపల్ తీర్మానం చేసినప్పటికీ అమలులో ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకపోలేదన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆరంభం నుంచే మున్సిపల్ అధికారులు ఒకింత కఠినంగా వ్యవహరిస్తే మినహా ఆచరణ సాధ్యం కాదనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఏమి చేస్తారో వేచి చూడాల్సి ఉంది.

బాధిత యానాది కుటుంబాలకు రక్షణ కల్పిస్తాం

- కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన యానాది కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించడంతో పాటు వారికి ప్రభుత్వ పరంగా అందించాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తమీమ్ అన్సారియా వెల్లడించారు. కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన యానాదులు(ఎస్టీ) కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర అ ధ్యక్షుడు షేక్ ఖలీఫా తుల్లాబాషా ఆధ్వ ర్యంలో కలెక్టర్ అన్సారి యాను కలిశారు. పల్నాడు జిల్లాలో గత కొన్నేళ్ళుగా వెట్టిచాకిరి చేస్తున్న యానాది కుటుంబ సభ్యులను అక్కడి నుంచి తిరిగి వచ్చారని కలెక్టర్ దృ ష్టికి తీసుకెళ్లారు. గత నెలలో కూడా ఇదే విధంగా కొన్ని కుటుంబాలకు విముక్తి కల్పించారని తెలిపారు. విముక్తి పొందిన కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ వారికి రక్షణ కల్పించడంతో పాటు ఆధార్ కార్డులు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అం దిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మజ్దూర్ సెల్ కార్యదర్శి షేక్ సిద్దన్‌బీ, యానాది, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించాలి

- డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రా థమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజలకు మెరు గైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు ఆదేశించారు. స్థానిక రం గారాయుడు చెరువుకట్ట వద్ద ఉన్న పశు సంవర్ధకశాఖ సమావేశపు హాలులో మంగళవారం వైద్యాధికారులు, స్టాఫ్ నర్సుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓ రల్ క న్ను, చెవి, ముక్కు, నాలుక అత్యవసర చికిత్స వృద్ధాప్య రక్షణకు తీ సుకోవాల్సిన పలు అంశాలపై మాట్లాడారు. శిక్షకులు ఇచ్చే సూచనలు, సలహాలను విధిగా పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని కోరారు. జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ సూరి బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన స్టేమి ఇంజక్షన్‌ను ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రం, ఏరియా ఆస్పత్రి, సర్వజన ఆస్పత్రులలో ఉ చితంగా గుండె జబ్బులు నివారించేందుకు వేస్తారన్నారు. ఈ ఇంజక్షన్ విలువ రూ.45వేలు ఉంటుందని, ప్రభుత్వం ఉచితంగా సరఫరా చే స్తుందని, రోగికి రక్తం గడ్డకట్టకుండా పనిచేస్తుందన్నారు. గుండెనొప్పితో బాధపడుతు న్న వారిని గంట లోగా సమీపంలోని సామాజిక ఆరోగ్య కేం ద్రం, ఏరియా ఆస్పత్రులకు పంపితే ఉపయుక్తంగా ఉంటుంద ని తెలిపారు. వైద్యశాఖ అధికారులు వాణిశ్రీ, సువర్ణరాజు, జుబే, హకీమ్, మాస్‌మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

నగరంలో సత్య ఫ్లెక్సీల తొలగింపు

- పలు ఇతర ఫ్లెక్సీలు కూడా..

ఒంగోలు కార్పొరేషన్, మార్చి 4 (ఆంధ్ర జ్యోతి) : నిబంధనల పేరుతో ఒంగోలు న గరపాలక సంస్థ అధికారులు అత్యుత్సాహం చూపారు. అభివృద్ధి పనులు, నగర సుందరీ కరణ పేరుతో నగరంలో ఫ్లెక్సీలు తొలగింపు కార్యక్రమాన్ని గత రెండు రోజులుగా చేపడు తున్నారు. ఇదిలా ఉండగా, ఏపీ మార టోరి యం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారా యణ (సత్య) పుట్టిన రోజు వేడుకలు ఈనెల 5న ఒంగోలులో జరగనుండగా, అందుకోసం అభిమానులు పెద్ద ఎత్తున నగరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే నగరంలో ఫ్లెక్సీలు కొద్దిరోజులపాటు నిషేధించినట్లు ప్రకటించిన అధికారులు ఆమేరకు మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసి సత్య ఫ్లెక్సీలను తొలగించారు. ప్రధానంగా నెల్లూరు బస్టాం డ్ నుంచి దక్షిణ బైపాస్ వరకు, అలాగే నగరంలోకి వచ్చే పలు ప్రధాన బైపాస్‌జంక్షన్‌లలో భారీ హోర్డింగ్‌లతో దామచర్ల సత్యకు శుభాకాంక్షలు తెలియజేయగా, టౌన్ ప్లానింగ్ సిబ్బంది వాటిని తొలగించి ట్రాక్టర్‌లో కార్యాలయానికి తరలించారు. దీంతో సత్య అభిమాను లు కార్పొరేషన్ అధికారుల చర్యలను తప్పు పట్టారు. బుధవారం సత్య పు ట్టినరోజు ఉండగా ఒక్క రోజు ఆగితే తామే తొలగించేవారమని, అయితే అధికారులు అత్యుత్సాహం చూపి తొలగించడం దారుణంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ధికారులు మాత్రం కేవలం సత్య ఫ్లెక్సీలు మాత్రమే తాము తొలగించలేదని, నగరంలోని ఇతర ప్రైవేటు కంపెనీల ఫ్లెక్సీలు, ఏజెన్సీలవి, రాజకీయాలకు సంబంధం లేనివి కూడా తొలగించామ న్నారు. రూ.కోట్లు వెచ్చించి నగర సుందరీకరణ పనులు జరుగుతున్నా యని, అదేవిధంగా సెంటర్ డివైడర్‌లను అందంగా తీర్చిదిద్దుతుండగా, ఫ్లెక్సీలు ఏర్పాటు ద్వారా అభివృద్ధి పనులకు ఇబ్బంది ఎదురవుతుందని అధికారులు వెల్లడిస్తున్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఏవో కుమారి

ధాన్యం అమ్మకాల్లో అప్రమత్తంగా ఉండాలి

బల్లికురవ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రైతులు పంట ఉత్పత్తుల అమ్మకాల సమయంలో కొటాల విషయంలో అప్రమత్తంగా ఉండి అమ్మకాలు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏవో కుమారి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముక్తేశ్వరం గ్రామంలో రైతులతో ఏవో మాట్లాడుతు ధాన్యం అమ్మకాల విషయంలో కాటాలలో తేడాలు లేకుండా లేకుండా రైతులు ముందుగా తనిఖీ చేసుకోవాలన్నారు. కొందరు వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాటాలు తెచ్చి రైతులను మోసం చేయాలని చుస్తున్నారని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఏవో మండలంలోని కొనిదెన గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు సాగులపై అవగాహన కల్పించారు.

ఇంకొల్లు : రైతులు పండించిన పంటకు మద్దతు ధర పొందాలంటే ఈకేవైసీని తప్పనిసరిగా చేయించుకోవాలని ఏవో వేణుగోపాల్ సూచించారు. మండలంలోని వంకాయలపాడు, సుబ్బారెడ్డిపాలెం గ్రామాలలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. శనగ సాగు చేసిన రైతులు వచ్చిన పంటను ఉదయం, సాయంత్రం వేళ్లలో మాత్రమే పీకాలన్నారు.వేసవిలో రైతులు దుక్కులు లోతుగా దున్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సీఆర్పీ వెంకటస్వామి, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

చినగంజాం : భూమి కలిగిన ప్రతి రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కే.భాస్కరరావు అన్నారు. మండలంలోని పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో పంట వేసిన ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయాధికారి తెలిపారు. ఆధునిక పద్ధతులు పాటిస్తూ సాగు ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చులతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో వేసిన వేరుశనగ పంటలను ఆయన పరిశీలించి, రైతులకు పలు సూచనలు అందజేశారు. ఏదైనా కారణాల వలన పీ.ఎం.కిసాన్ నగదు జమ కాని రైతులు రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని అన్నారు. గ్రామంలో పీ.ఎం.కిసాన్ లబ్ధిదారులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వీఏఏ మోబీన, రైతులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో నేత్రదానం

అద్దంకిటౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మంగళవారం నేత్రదానం జరిగింది. అద్దంకిలోని రామ్‌నగర్‌కు చెందిన కె.సుమతి (75) అనారోగ్యంతో మృతి చెందారు. రోటరీ క్లబ్ సభ్యులు జ్యోతి చంద్రమౌళి, రోటరీ అ వయవదాన డైరెక్టర్ సీహెచ్.మురళీసుధాకరరావు ప్రోత్సాహంతో సుమతి కుమారుడు గంగాధరరావు సమ్మతితో నేత్రదానం చేశారు. పెదకాకాని శంకర నేత్రలయానికి చెందిన వైద్యులు డాక్టర్ బీపీఎస్ బృందం సుమతి నుంచి కార్నియాలను సేకరించారు. మృతి చెందిన అనంతరం మరో ఇద్దరికి చూపుకు కార్నియాలను దానం చేసిన సుమతి ధన్యురాలని, ప్రతి ఒక్కరూ నేత్ర దానంపై అవగాహన కలిగి ఉండాలని రోటరీ అధ్యక్షుడు వీరయ్య అన్నారు. కార్యక్రమంలో షేక్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

కూలీల ఆటో బోల్తా

ఇద్దరు మహిళలకు గాయాలు

పంగులూరు, మార్చి 4(ఆంధ్రజ్యోతి):శనగ కోతలకు కూలీలతో బయలుదేరిన ఆటో బోల్తా పడటంతో ఇరువురు మహిళా కూలీలకు గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని కోటపాడు పొలాలలో జరిగింది. అందిన సమాచారం మేరకు మండలంలోని బైటమంజులూరు గ్రామానికి చెందిన 15 మంది మహిళా కూలీలు శనగ కోత పనులకు మంగళవారం ఆటోలో కోటపాడు గ్రామానికి బయలుదేరారు. కోటపాడు పొలాలలో వెలుతున్న ఆటో టైరు గట్టుపై ఎక్కడంతో బోల్తా పడింది. ఆటో తిరగబడటంతో అందులో ఉన్న ఇరువురు మహిళా కూలీలకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు.

నూతలపాడులో చోరీ

నూతలపాడు (పర్చూరు), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు మండలంలోని నూతలపాడు ఎస్సీ కాలనీలో సోమవారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. కాలనీకి చెందిన నూకతోటి బెంజు మెన్ న్యూడిల్స్ బండితో వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం వెళ్లి రాత్రి 11గంటలకు ఇంటికి వస్తుంటారు. రోజూ మాదిరిగానే సోమవారం రాత్రి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులకొట్టి ఉండడంతో రెండున్నర సవర్ల బంగారు అభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ మాల్యాద్రి నూతలపాడు గ్రామానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు.

హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఆత్మహత్య

రమణాయపాలెంలో విషాదం



శ్రీనివాసరెడ్డి

రమణాయపాలెం(పర్చూరు), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని ఫెడెక్స్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ప ర్చూరు మండలం రమణాయపాలెం గ్రా మానికి చెం దిన ఎన్నిరెడ్డి శ్రీనివాసరెడ్డి(34) ఆత్మహత్యకు పాల్పడ్డారు. శ్రీనివాసరెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్లు మంగళవారం కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. వివాహం అనంతరం భార్య వాసవితో కలసి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి ఏడాదిన్నర పాప ఉంది. ప్రస్తుతం భార్య గర్భిణి కావడంతో నెలకిందట పుట్టిల్లు నూతలపాడు వచ్చింది. శ్రీనివాసరావు అపార్ట్‌మెంట్‌లో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతికిగల కారణాలు తెలియరాలేదు.

ఇండియన్ ఆర్మీ ఉద్యోగిపై కేసు

నమ్మించి, మోసగించడంతో పోలీసులను ఆశ్రయించిన మహిళ

కావూరివారిపాలెం(చీరాల), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మహిళను నమ్మించి, మోసగించిన ఇండియన్ ఆర్మీ ఉద్యోగిపై ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చీరాల మండలం కావూరివారిపాలెం ఆంధ్రకేసరి నగర్ గ్రామానికి చెందిన కొచ్చెర్ల సుధారాణికి బాపట్ల మండలం కొత్తపాలెంకు చెందిన ఆర్మీ జవాన్ కుమ్మరి లక్ష్మారెడ్డి కొన్ని సంవత్సరాలుగా పరిచయం ఏర్పడింది. ఈక్రమంలో అది కాస్త ప్రేమగా మారింది. వీరికి మగబిడ్డ పుట్టాడు. ప్రస్తుతం నెలలు బాబుగా ఉన్న ఆ బిడ్డతో తనకు సంబంధం లేదని క్షాలక్ష్మారెడ్డి అడ్డం తిరిగాడు. దీంతో బాధితురాలు ఈపూరుపాలెం పోలీసులను ఆశ్రయిండంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళపై పలువురు దాడి.. కేసు నమోదు

గవినివారిపాలెం(చీరాల), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మహిళపై పలువురు దాడికి పాల్పడడంతో వారిపై ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గవిని వారిపాలెంకు చెందిన చిప్పలపల్లి పద్మ, గవిని కామేశ్వరమ్మకు గత కొంత కాలంగా స్థలం వివాదాలు ఉన్నాయి. ఈక్రమంలో కామేశ్వరమ్మ, ఆమె కుమారుడు నాగార్జున దాడిచేసి గాయపరచడంతో మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే రెండు రోజుల కిందటే పద్మపై ఇదే విషయంలో కామేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదయింది.

నిత్యం రాజకీయ ప్రేరేపిత గొడవలు, వాటిపై సివిల్ పంచాయితీలు.. నిరంతరం కేసులు.. పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ బారులు.. ఎన్నికల సమయంలో అయితే మరీ ఎక్కువ. ఇక్కడ పోలీస్ పికెట్‌ల ఏర్పాటు సర్వసాధారణం. అటువంటి గ్రామంలో విభేదాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని, అభివృద్ధివైపు దృష్టిమరల్చాలని కొందరు ఉద్యోగులు తలంచారు. అనుకున్నదే తడవుగా ఓ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. తలాకొంత సమకూర్చుకొని గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామస్థుల్లో స్ఫూర్తిని నింపుతున్నారు. ఆ గ్రామంలో నేడు విభేదాలు విడనాడి, అందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతున్నారు. అదే చీరాల మండలంలోని గవినివారిపాలెం.


గవినివారిపాలెం వ్యూ

సంఘం మాట.. సమైక్యతకు బాట

చీరాల మండలానికి దాదాపుగా శివారులో ఉంటుంది గవినివారిపాలెం. సుమారు 10 వేల మంది జనాభా ఉన్నారు. అందరూ కూలినాలి చేసుకుని జీవించేవారే. అయితే వీరిలో అధిక శాతం మంది బంధువులే. నిత్యం రాజకీయ గొడవలు, సివిల్ పంచాయితీలతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడేవి. గతంలో ఓ సివిల్ పంచాయితీకి సంబంధించి పలువురు వ్యక్తులు మహిళపై దాడిచేసి హతమార్చారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులు జైలుకు కూడా వెళ్లారు. గ్రామంలో నిత్యం ప్రధాన రాజకీయ పార్టీలు మధ్య వైషమ్యాలు ఉండడంతో ఘర్షణలు జరుగుతూనే ఉంటుంటాయి. గత ఎన్నికల సమయంలో సాక్షాత్తు ఓ ప్రధానపార్టీ అభ్యర్థిపై దాడికి యత్నించిన ఘటన అప్పట్లో సంచలనంగా మారింది. ఈక్రమంలో నిత్యం వివాదాల కుంపటిగా ఉన్నగ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలన్న సంకల్పంతో గ్రామంలోని ఉద్యోగులు ముందుకొచ్చారు.

గ్రామ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆవిర్భావం

గ్రామంలో సుమారు 150 మందిదాకా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో ప్రభుత్వ విభాగాల్లో టీచర్లు, ఆర్మీ, నేవీ, పోలీస్, బ్యాంకు. సచివాలయ ఉద్యోగులు 90 మంది ఉన్నారు. ప్రైవేటు ఉద్యోగులు 60 మంది వరకూ ఉన్నారు. వారంతా ఐక్యమై పార్టీలు, వివాదాలకు దూరంగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఆలోచించారు. అభివృద్ధి జరగాలంటే నిరుద్యోగం తగ్గాలని, అలాగే చదవుకున్న వారి సంఖ్య పెరగాలని ఆలోచించారు. ఈనేపథ్యంలో 2018లో గవినివారిపాలెం ఎంప్లాయిస్ అసోసియేషన్‌ను స్థాపించారు. తమ సొంత నిధులు, దాతల సాయంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు

ముందుగా గ్రామంలో పురాతనంగా మూతపడి ఉన్న లైబ్రరీని రూ.1.50 లక్షలతో ఆధునికీకరించారు. కంప్యూటర్‌ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా అన్ని రకాల కాంపిటేటివ్, జనరల్ నాలెడ్జి పుస్తకాలు, దినపత్రికలను అందుబాటులోఉంచారు. దీంతో నిత్యం విద్యార్థులు, నిరుద్యోగ యువతీయువకులు గ్రంథాలయానికి వచ్చి చదువుకోవడం ప్రారంభించారు. తద్వారా ప్రస్తుతం అందరి మధ్యా అనుబంధం పెరిగింది. ఇటీవల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య సైతం లైబ్రరీని సందర్శించారు. అసోసియేషన్‌ను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు అభివృద్ధికి తనవంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. దాతల సహకారంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. దీంతో అపరిచితులు గ్రామంలోకి రాకుండా ఉండడమే కాకుండా ఏదైనా సమస్య ఉత్పన్నమైన క్రమంలో కెమెరాలు ప్రయోజనకరంగా ఉంటున్నాయి.

- గవినివారిపాలెం గ్రామస్థుల్లో మార్పునకు ఉద్యోగుల కృషి
- అసోసియేషన్ ఏర్పాటు
- ప్రజల్లో చైతన్యానికి కార్యక్రమాలు
- వివాదాలకు అతీతంగా అభివృద్ధి పనులు
- గ్రంథాలయం ఏర్పాటు
- త్వరలో ఏర్పాటుకానున్న యూబీఐశాఖ
- ప్రతి సోమవారం సంత
- వీధుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు
- గ్రామస్థుల్లో స్ఫూర్తి నింపుతున్న వైనం


గ్రామంలోని లైబ్రరీని పరిశీలించిన ఎమ్మెల్యే కొండయ్య (ఫైల్)

ఐక్యతను పెంచేందుకు ఏటా కార్యక్రమాలు

ప్రజలందరిలో ఐక్యత పెరిగేందుకు ఏటా సంక్రాంతి వేడుకలను అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మహిళలకు ముగ్గులు పోటీలు, యువకులకు క్రికెట్, వాలీబాల్, షటిల్, చిన్నారులకు సైక్లింగ్ పోటీలను నిర్వహించి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నారు. దీంతోపాటు పచ్చదనం..పరిశ్రుభతపై కూడా అసోసియేషన్ సభ్యులు దృష్టి సారించారు. ఏటా గ్రామంలో వీధుల్లో మొక్కలను నాటి పరిరక్షించేందుకు కృషి చేస్తున్నారు. అలాగే మెడికల్ క్యాంపుల నిర్వహణ, స్థానిక హైస్కూల్‌లో పేద విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ, పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందిస్తున్నారు.

- చీరాల, ఆంధ్రజ్యోతి

యూబీఐ శాఖ ఏర్పాటుకు కృషి

ప్రధానంగా గ్రామానికి సంబంధించిన యూనియన్ బ్యాంకు గవినివారిపాలెం బ్రాంచి పేరుతో ఉన్నా నిర్వహణ మాత్రం చీరాల కొత్తపేటలో జరుగుతుంది. వేల ఖాతాలు (పొదుపు సంఘాలు, సేవింగ్స్, రైతులు, విద్యార్థులు) ఉన్నాయి. గవినివారిపాలెం నుంచి బ్యాంకుకు సరైన రవాణా సౌకర్యం లేదు. బ్యాంకులో పని ఉంటే దాదాపుగా రోజు వృథా అయ్యేది. కూలీనాలీ చేసుకునే వారు పని మానుకొని వెళ్లాల్సి వస్తోంది. ఈ ఇబ్బందిని గుర్తించిన అసోసియేషన్ ప్రతినిధులు బ్యాంకును గ్రామంలో ఏర్పాటు చేయాలని రాష్ట్రస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వినతిపత్రాలు సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే కొండయ్య కూడా నేరుగా అసోసియేషన్ వారిని వెంట బెట్టుకుని జిల్లా బ్యాంకు అధికారులను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈక్రమంలో తాజాగా ఆర్బీఐ నుంచి అనుమతి లభించింది. గవినివారిపాలెంలో ఏప్రిల్‌లో బ్రాంచిని ఏర్పాటు చేస్తున్నట్లు బ్యాంక్ అధికారులు ఎమ్మెల్యే కొండయ్య సమక్షంలో ప్రకటించారు. దీనిపై గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


బ్యాంకు శాఖ ఏర్పాటుపై గ్రామస్థులతో మాట్లాడుతున్న యూనియన్ బ్యాంకు ఆర్ఎం

వివాదాలు వద్దు అభివృద్ధే ముద్దు



గ్రామంలో అందరూ సంతోషంగా జీవించాలని భావించాం. ఈక్రమంలో రాజకీయ, ఇతర వివాదాలకు దూరంగా అసోసియేషన్ ద్వారా కార్యక్రమాలు చేపడుతున్నాం. గ్రామానికి ప్రయోజనకరంగా ఉండే అంశాలపై దృష్టిసారించి వాటిని సాధించేలా శ్రమిస్తున్నాం. మా గ్రామ రక్షణే.. మా బాధ్యత.

- మల్లవరపు వెంకటరావు, అసోసియేషన్ సెక్రటరీ

అసోసియేషన్ సేవలు అభినందనీయం



గ్రామంలో అందరం బంధువులమే. అయినా చిన్నచిన్న మనస్పర్థల కారణంగా వివాదాలు తారస్థాయికి చేరుతున్నాయి. ఈక్రమంలో తరువాత తరం ఇదే ధోరణి అనుసరించకుండా అనుబంధాలు పెంపొందేలా అసోసియేషన్ సభ్యులు తీసుకున్న ఆలోచన అభినందనీయం.

- గోనబోయిన శ్రీనివాసరావు, గ్రామస్థుడు

బ్యాంకు రావడం హర్షణీయం



మాగ్రామంలో నుంచి బ్యాంకుకు వెళ్లాలంటే నానా తంటాలు పడుతున్నాం. ఈమధ్య ప్రభుత్వ పథకాలు, సంక్షేమాలు దాదాపుగా బ్యాంకుకు అనుసంధానంగా ఉన్నాయి. అయితే అసోసియేషన్ ప్రతినిధుల కృషితో త్వరలో బ్యాంక్‌శాఖ ఏర్పాటు కానుంది. ఇది హర్షించదగ్గ విషయం

- మల్లవరపు ఏసు దానయ్య, స్థానికుడు

విజయవంతమైన సోమవారం సంత


గ్రామంలో నిర్వహిస్తున్న సోమవారం సంత

గ్రామంలో ప్రజలు ఏది కొనాలన్నా ఒకవైపు బాపట్ల మండలం వెదుళ్లపల్లి లేదా ఈపూరుపాలెం, చీరాలకు వెళ్లాల్సిందే. ఈక్రమంలో ఇతర ప్రాంతాల్లో సంత నిర్వాహకులను కలిసి వారంలో ఒకరోజు గ్రామంలో సంత నిర్వహించాలని సభ్యులు కోరారు. దీంతో వ్యాపారులు ప్రతి సోమవారం గ్రామంలో సంతను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ కూరగాయలు. పండ్లు, నాన్‌వెజ్ విక్రయాలు జరుగుతున్నాయి. సంతకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది. కొనుగోళ్లు భారీగా ఉండడంతో నిర్వాహకులు ప్రస్తుతం పోటీపడుతున్నారు. ఇలా గవినివారిపాలెం అసోసియేషన్ సభ్యుల కృషిని పలువురు అభినందిస్తున్నారు. పగలు, ప్రతీకారాలకు పోయి అభివృద్ధికి దూరం అయ్యాయని, అసోసియేషన్ కృషితో మానవ సంబంధాలు పెరగడమే కాకుండా అభివృద్ధి సాధ్యమయ్యిందని గ్రామస్థులు హర్షిస్తున్నారు.


తిప్పాయపాలెం వద్ద భూపతిపల్లి గ్రామ ఇలాకాలో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటున్న సబ్ కలెక్టర్ త్రివినాగ్, తహసీల్దార్ చిరంజీవి, రెవెన్యూ సిబ్బంది

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి స్వాధీనం

మార్కాపురం రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి). మండలంలోని తిప్పాయపాలెం గ్రామం వద్ద జాతీయ రహదారి వెంబడి భూపతిపల్లి గ్రామ ఇలాకాలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని సోమవారం సబ్‌కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహసీల్దార్ చిరంజీవి, రెవెన్యూ సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చిరంజీవి మాట్లాడుతూ మండలంలోని భూపతిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనంబరు 47లో 3.76 సెంట్ల వాగు పోరంబోకు భూమి ఉందన్నారు. దీనిని కొందరు ఆక్రమించారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు విచారించి ఆక్రమణలను తొలగించినట్లు తెలిపారు. ఎక్స్‌కవేటర్‌తో ప్రభుత్వ భూమి పరిధి చూట్టూ కాలువను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ భూమి జాతీయ రహదారి 544డికి పక్కనే ఉంది. దీంతో ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం సుమారు కోటిన్నర రూపాయల వరకు విలువ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సంజీవయ్య, వీఆర్‌వో వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజావేదికలో సోషల్ ఆడిట్‌పై సమీక్ష చేస్తున్న పీడీ విజయలక్ష్మి

ఉపాధి పనుల్లో పారదర్శకత

ప్రజావేదికలో పీడీ విజయలక్ష్మి

పంగులూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని డ్వామా పీడీ ఏవీ విజయలక్ష్మి సూచించారు. 2023 - 2024 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా చేపట్టిన పనులపై మంగళవారం ప్రజావేదిక నిర్వహించారు. ఎంపీడీవో కే స్వరూపారాణి అధ్యక్షతన జరిగిన ప్రజావేదికలో డ్వామా పి.డి. విజయలక్ష్మి సోషల్ ఆడిట్‌పై సమీక్ష చేశారు. మండలంలో గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.9 కోట్ల 69 లక్షల విలువ చేసే పనులను చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలవారీగా సోషల్ ఆడిట్‌లో గుర్తించిన లోపాలపై సమీక్ష చేసిన పీడీ విజయలక్ష్మి మస్టర్ లోపాలు, ప్రొసీజర్ ల్యాప్స్‌కు సంబంధించి 17 వేల మొత్తాన్ని సిబ్బంది నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. ఎఫ్‌ఏలు పనులకు సంబంధించి డైరీ నిర్వహించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో రూ.10కోట్ల వ్యయ అంచనాతో పనలు చేపడుతున్నట్లు పీడీ విజయలక్ష్మి తెలిపారు. మండలానికి 210 రైతువారీ కుంటలు కేటాయించడం జరిగిందన్నారు. కొత్త పనులు వెంటనే చేపట్టాలని, పని ప్రదేశంలో కొలతల కేటాయింపు, మస్టర్లు, పనివేళలు, వేతనాల చెల్లింపు విషయంలో ఈసీలు, టీఏలు, క్షేత్రస్థాయి సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రాయిణి ప్రమీల, పీఆర్ ఏఈ హనుమంతరావు, విజిలెన్స్ అధికారి శోభన్, ఏపీడీ కోటయ్యానాయక్, ఏపీవోలు సంతోషం, లక్ష్మీదేవి, ఎస్‌ఆర్‌పీలు, పీఆర్‌పీలు, ఈసీ మురళి, టీఏలు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

అద్దంకిలో తిరునాళ్ల వెలుగులు

- మరమ్మతులకు గురైన సెంట్రల్ లైటింగ్‌లో కొత్తవి ఏర్పాటుకు కసరత్తు
- మెటీరియల్‌తో సిద్ధమైన అధికారులు
- బ్యూటిఫికేషన్ లైటింగ్‌పై దృష్టి పెట్టని వైనం
- అత్యధిక శాతం దాతల సహకారంతో ఏర్పాటు చేసినవే
- వాటిపై ఇంకా నిర్ణయం తీసుకోని వైనం
- మంత్రి స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు


నామ్ రోడ్డులో రామ్‌నగర్ వద్ద వెలగని సెంట్రల్ లైట్లు

అద్దంకి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ వార్షిక తిరునాళ్లకు అద్దంకి పట్టణంలో వెలుగులు నింపేవిధంగా మున్సిపల్ అధికారులు కసరత్తు ప్రారంభించారు. నామ్ రోడ్డులో నల్లవాగు వద్ద నుంచి శింగరకొండ సమీపంలోని 99 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం వరకు ఉన్న సెంట్రల్ లైటింగ్ లైట్లలో సుమారు 50 వరకు మరమ్మతులు గురైనట్లు మున్సిపల్ అధికారులు గుర్తించారు. ఈ నెల 14వ తేదీ వార్షిక తిరునాళ్ల నేపథ్యంలో వారం రోజులలో మరమ్మతులకు గురైన లైట్ల స్థానంలో కొత్త లైట్లు, మరమ్మతులు చేసేందుకు ఇప్పటికే అవసరమైన మెటీరియల్‌ను సిద్ధం చేశారు. అయితే మూడు సంవత్సరాల క్రితం సెంట్రల్ లైటింగ్ పోల్స్‌కు దాతల సహకారంతో బ్యూటిఫికేషన్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో అప్పట్లో నామ్ రోడ్డులో వెలుగులు జిగేల్ మన్నాయి. అయితే క్రమేపీ అత్యధిక శాతం పోల్స్‌కు ఉన్న బ్యూటిఫికేషన్ లైట్లు మరమ్మతుల కు గురై వెలగడం లేదు. ఇప్పటికే చాలా రోజుల నుంచి వెలగకపోవడంతో వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే గతంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసి ఉండడంతో ప్రస్తుతం మున్సిపాలిటీ నిధుల నుంచి ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. సుమారు ఐదారు లక్షల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉండడంతో మున్సిపాలిటీ నిధులతో ఏర్పాటుపై అధికారులు వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అదనపు సొబగులు కష్టమే అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ మరమ్మతులకు గురైన సెంట్రల్ లైటింగ్ లైట్లు పూర్తి స్థాయిలో వెలిగేలా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. బ్యూటిఫికేషన్ లైట్లు ఏర్పాటు ఖర్చుతో కూడుకున్నందున ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అయిన గొట్టిపాటి రవికుమార్ స్పందించాలని అద్దంకి పట్టణ ప్రజలు కోరుతున్నారు.


మరమ్మతులకు గురైన బ్యూటిఫికేషన్ లైట్లు

మాజీ ఎంపీపీ దప్పిలి లక్ష్మమ్మ మృతి

ఇటీవలే నూరవ పుట్టినరోజు పూర్తి

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి వరుసకు నాయనమ్మ

ఆమె భర్త పాండురంగారెడ్డి ఎమ్మెల్యే, ఎంఎల్‌సీగా సేవలు



గిద్దలూరు టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గిద్దలూరు మాజీ ఎంపీపీ దప్పిలి లక్ష్మమ్మ (100) మృతిచెందారు. ఆమె ఇటీవల వందవ జన్మదిన వేడుకలను పూర్తి చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దప్పిలి పాండురంగారెడ్డికి లక్ష్మమ్మ భార్య. ఈమె కుమారులు దప్పిలి చంద్రశేఖర్‌రెడ్డి, దప్పిలి విజయభాస్కర్‌రెడ్డిలు గిద్దలూరు మేజర్ పంచాయతీకి సర్పంచ్‌లుగా పనిచేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఈమెకు మనుమడు వరస అవుతారు. ఆమె కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి మృతిచెందారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. లక్ష్మమ్మ మృతిచెందిన వార్త తెలిసిన వెంటనే అసెంబ్లీ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే గిద్దలూరు బయలుదేరి వచ్చారు. ఆమె మృతికి సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. గిద్దలూరు అభివృద్ధిలో దప్పిలి కుటుంబం విశేష కృషి చేసిందన్నారు.

అవీ..ఇవీ

ఆదరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తర్లుపాడు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం త్వరలో ప్రవేశ పెట్టనున్న ఆదరణ-3 పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గతంలో ఆదరణ-2 పథకంలో ఇచ్చిన ఉపకరణాలను చెందిన కంపెనీలు బాగున్నాయా..? లేదా..? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం త్వరలో ఆదరణ-3 పథకాన్ని ప్రవేశపెట్టనుందన్నారు. ప్రజల్లో ఈ పథకంపై అవగాహన కల్పించి అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కోరారు. గతంలో లబ్ధిదారులకు సంబంధించిన కొందరికి డీడీలు ప్రభుత్వానికి చెల్లించినా ఇంతవరకు వారికి ఉపకరణాలు రాలేదని ఎంపీటీసీ మాజీ ఎంపీటీసీ పుచ్చనూతల గోపినాథ్ చౌదరి సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఇచ్చిన డీడీలు బీసీ కార్పొరేషన్‌లో ఉన్నాయని, వాటి వివరాలను అడిగి తెలుసుకుంటానని ఎంపీడీవో సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈవోపీఆర్‌డీ సుభాకర్ బాబు, కార్యాలయ సూపరింటెండెంట్ బుర్రి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

6న ఆదరణ పథకంపై సమీక్ష

పెద్ద దోర్నాల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 6న ఆదరణ పథకం-3పై సమీక్ష నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాసర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని కుల వృత్తి సంఘాల నాయకులు హాజరుకావాలని, ఉపకరణాల నాణ్యత, కంపెనీల ఎంపికపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బంగారు గొలుసు దొంగకు రిమాండ్

పుల్లలచెరువు, మార్చి4 (ఆంధ్రజ్యోతి): తన పొలంలో పనిచేసుకుంటూ ఒంటిరిగా ఉన్న మహిళపై దాడిచేసి బంగారం లాక్కెళ్లేందుకు యత్నించిన వ్యక్తిని అరెస్టు చేసి మంగళవారం కోర్టులో హాజరుపరిచారు. నిందితుడికి న్యాయాధికారి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. ఎస్‌ఐ ఎల్.సంపత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 28న సాయంత్రం చెన్నంపలిలో పొలం పనులు చేస్తూ ఒంటరిగా ఉన్న మహిళ మెడలో బంగారం లాక్కెళ్లేందుకు యత్నించాడు. దీంతోపాటు ఆమెకు మెడపైచున్ని బిగించి హత్యయత్నం చేశాడు. అనంతరం పరారీలో ఉన్న నిదితుడిని దోర్నాల మండలం చిల్లంచర్ల వద్ద అరెస్టు చేసి మంగళవారం కోర్టులో హాజరుపరిచారు. మార్కాపురం కోర్టు నిందితుడికి 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

సీసీ కెమెరాల అందజేత



సీసీకెమెరాలను పోలీసులకు అందజేస్తున్న టీడీపీ నాయకులు

గిద్దలూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రాచర్ల మండలానికి చెందిన టీడీపీ నాయకులు 10 సీసీ కెమెరాలను ఎస్సై కోటేశ్వరరావుకు అందించారు. శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల ఆవశ్యతక ఉందన్నారు. దాతలు ముందుకు రావాలన్న జిల్లా ఎస్పీ పిలుపు మేరకు రాచర్ల టీడీపీ శ్రేణులు స్పందించి 10 సీసీ కెమెరాలను అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు యోగానంద్, నాయకులు పాల్గొన్నారు.

నాటుసారా విక్రేతలు అరెస్టు

• 20 లీటర్ల క్యాను స్వాధీనం



పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

పెద్దదోర్నాల, మార్చి4 (ఆంధ్రజ్యోతి): నాటుసారా నిర్మూలనలో భాగంగా ఎక్సైజ్ శాఖాధికారులు మండలంలో విస్తృతదాడులు నిర్వహించారు. ఇద్దరు విక్రేతలను అదుపులోకి తీసుకుని 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని పనుకుమడుగు గ్రామానికి చెందిన పోతురాజు, తిమ్మాపురం గ్రామానికి చెందిన మండ్ల వెంకటేశ్వర్లు మోటారుసైకిళ్లపై నాటుసారాను తరలిస్తూ పట్టుబడ్డారు. వారిని విచారించగా నాటుసారా తయారీకి సిద్ధంగా ఉన్న 260 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 270 కిలోల బెల్లాన్ని, రెండు మోటారుసైకిళ్లను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. బెల్లం విక్రయించిన వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు తెలిపారు. అనంతరం పనుకుమడుగు గూడెంలో నాటుసారా తయారీ, వినియోగంపై అవగాహన కల్పించినట్లు వివరించారు.

వెలుగు కార్యాలయానికి ఏపీఎం సరెండర్

పెద్ద దోర్నాల, మార్చి 4(ఆంధ్రజ్యోతి): ఏపీఎం దర్శనం పోలయ్యను ఒంగోలు వెలుగు కార్యాలయానికి సరెండర్ చేస్తున్నట్లు మంగళవారం ఉత్తర్వులు అందాయి. వెలుగు కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల అకౌంటెంట్‌గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని లైంగిక వేధింపులకు గురిచేసినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం ఆయనపై కేసు నమోదైంది. దీంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ ఆదేశాల మేరకు ఒంగోలు ప్రధాన కార్యాలయానికి సరెండర్ చేశారు. తాత్కాలికంగా దోర్నాల వెలుగు కార్యాలయం ఏపీఎంగా మూల వెంకయ్యను నిమయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

కానిస్టేబుల్ కనిపించడం లేదని భార్య ఫిర్యాదు

కంభం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తన భర్త ఎఆర్ కానిస్టేబుల్ అయిన షేక్ ఆరిఫ్‌భాషా 15 రోజుల నుంచి కనిపించడం లేదంటూ ఆయన భార్య షేక్ సఫియా కంభం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సఫియా కథనం ప్రకారం, తన భర్త కంభానికి చెందిన ఓ మహిళతో చట్టవిరుద్ధం సహజీవనం చేస్తూ ఆమె దగ్గరే ఉంటున్నాడని ఆరోపించారు. 2012లో ఎఆర్ కానిస్టేబుల్ ఆరిఫ్‌భాషాతో తనకు వివాహమైందన్నారు. రూ.7 లక్షల కట్నం, 15 తులాల బంగారం, ద్విచక్ర వాహనం, స్థలం కట్నం ఇచ్చినట్లు తెలిపారు. అయితే తనను తన పిల్లలను ఏడు నెలలుగా ఆయన పట్టించుకోవడం లేదని ఎస్పీకి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 2 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న ఆరిఫ్‌భాషా సెల్ స్విచ్‌ఆఫ్ వస్తుందని తెలిపింది. తన భర్త పట్టించుకోకపోవడంతో తాను సెల్‌ఫోన్ దుకాణంలో పని చేస్తున్నానని, తనకు, పిల్లలకు న్యాయం చేయాలని ఎస్పీ కార్యాలయంలో స్పందనలో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.

ప్రతి కుటుంబానికి టీడీపీ సభ్యత్వ కార్డులు

ఎర్రగొండపాలెం రూరల్ మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రతి కార్యకర్త కుటుంబానికి టీడీపీ సభ్యత్వ కార్డులు అందజేస్తున్నట్లు వెంకటాద్రిపాలెం పంచాయితీ సర్పంచ్ బోడా శ్రీశైలపతినాయుడు పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని అంకమ్మగూడెం గిరిపుత్రుల కుటుంబాలకు టీడీపీ సభ్యత్వ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షులు బోడా చిన్నవీరయ్య, నలగాటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నీరుగారిన తొట్ల లక్ష్యం

• గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితం • శిథిలావస్థలో పలు నీటితొట్లు • మూగజీవాల దప్పిక తీరేదెలా?



రావిపాడులో నీటితొట్టిలో పెరిగిన చిల్లకంప

కంభం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో మూగజీవాల దాహార్తి తీర్చేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేసి వాటర్‌షెడ్లు, నీటితొట్లు నిర్మించారు. దీంతో వేసవిలో మూగజీవాల దాహార్తి తీరింది. తరువాత వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత నీటితొట్లను పట్టించుకోక పోవడంతో అనేక తొట్లు శిథిలావస్థకు చేరాయి. మరి కొన్ని దట్టంగా పెరిగిన చిల్లచెట్ల మధ్య మరుగున పడిపోయాయి. దీంతో లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అయింది. మూగజీవాల కోసం నిర్మించిన తొట్లు వినియోగానికి దూరంగా ఉన్నాయి.

ప్రస్తుతం ఏ ఒక్క తొట్టిలో కూడా నీరు నింపే దాఖలాలు లేవు. ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుంచే ఉష్ణోగ్రతలు అధికమయ్యాయి. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో నిప్పులు చెరిగే ఎండలు ఉంటాయని వాతావరణశాఖ అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. ఎండలు రోజురోజుకు పెరిగే కొద్ది కుంటలు, చెరువులు ఎండిపోయి బోర్లు అడుగంటే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో మూగజీవాల దాహం తీరేదెలా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అప్పటి టీడీపీ హయాంలో నిర్మించిన నీటితొట్లు వైసీపీ ప్రభుత్వ హయాంలో శిథిలావస్థకు చేరాయి. దీంతో వేసవిలో మేతకు వెళ్లేమూగజీవాలకు నీరు దొరికే మార్గం కనిపించడం లేదు. కంభం, బేస్తవారపేట, అర్ధవీడు మండలాల్లోని అన్ని పంచాయతీలలో, గ్రామాలలో 800కు పైగా పశువుల నీటితొట్లు నిర్మించినా అవి శిథిలం కావడంతో నీటిని నిలువ చేసే మార్గం లేకుండా పోయింది. ఈ వేసవిలో నీటి తొట్లు లేకపోతే మూగజీవాలు విలవిలలాడతాయని పశుపోషకులు వాపోతున్నారు.

కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలి

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ఎండ తీవ్రతను గుర్తించి పశువులకు తాగునీటి కల్పనపై దృష్టి సారించాలని పశుపోషకులు కోరుతున్నారు. శిథిలావస్థలో ఉన్న తొట్లను బాగు చేయించాలని పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన చోట కొత్త నీటితొట్లను నిర్మించడమే కాకుండా, బోర్ల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గిరిజన విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలి

ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్

పెద్దదోర్నాల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గిరిజన విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలను పెంపొందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వెంకట శివప్రసాద్ అన్నారు. స్థానిక ఏకలవ్య గురుకుల ఆదర్శ పాఠశాలలో శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు పరిధిలోని మూడు జిల్లాల ఆశ్రమ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, గురుకులం ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసుతం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నందున నూరుశాతం ఉత్తీర్ణతతో పాటు ఎక్కువ మంది విద్యార్థులు ప్రథమశ్రేణి సాధించేలా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులందరూ గూడేల వారిగా ఇంటింటి సర్వే చేపట్టి, రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఫుడ్‌బాస్కెట్ ఇచ్చేందుకు తమవంతు విధులు నిర్వహించాలన్నారు. విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాలన్నారు. పాఠశాలలకు సమయపాలన పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏఎంవోపీ రామాంజనేయులు, ఎంఈవో కొండలరావు, గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మంతన్న, టీఏ లాలఅహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గూడేల్లో సౌకర్యాలు మెరుగుపరచాలి

సబ్ కలెక్టరు వెంకట త్రివినాగ్

పుల్లలచెరువు,మార్చి 4(ఆంధ్రజ్యోతి):గిరిజన చెంచుగూడేల్లో విద్యవైద్యం, తాగు నీరు వంటి సౌకర్యాలు మెరుగుపరచాలని మార్కాపురం సబ్ కలెక్టరు వెంకట త్రివినాగ్ అన్నారు.మంగళవారం పుల్లలచెరువు మండలంలోని చెన్నపాలెం గిరిజన చెంచుగూడేంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నపాలెం గిరిజన గూడేంలో వసతులతో పాటు విద్యను కుడా ప్రోత్సహించాలని అన్నారు. గిరిజనులకు ప్రభుత్వం ఉచితంగా హాస్టల్ వసతితో విద్యను అందిస్తుందన్నారు. అనంతరం గూడేంలో పర్యటించిన మంచినీటి బోరు, చెరువును పరిశీలించారు. గూడేంలోని పశు సంపదను పరిశీలించి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

మోటార్ వర్కర్స్‌కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో రవీంద్రరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

మార్కాపురం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మోటారు వర్కర్స్‌కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి అపరిష్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ముందుగా సీపీఐ కార్యాలయం నుంచి యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు అందె నాసరయ్య మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని పదేపదే చెప్పే పాలక వర్గాలు వారి శ్రేయస్సును పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని తప్పక అమలు చేయాలన్నారు. అంతేకాక ఆటో కార్మికులకు వాహనమిత్ర సదుపాయాన్ని కల్పించాలన్నారు. మార్కాపురం చెరువుకట్టపై ఏర్పడిన గుంతల వలన వాహనాలు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయ న్నారు. కొన్ని సమయాల్లో ప్రమాదాలు కూడా చోటు చే సు కుం టు న్నా య న్నా రు. చెరువుకట్ట ఆధునికీకరణ పనులు చేపట్టి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో రవీందర్‌రెడ్డికి అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే ఖాశిం, ఆటో వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలూరి వెంకటరెడ్డి, నాయకులు రాముడు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ చాట్‌ను ఉపయోగించుకోవాలి



దోర్నాలలో అవగాహన కల్పిస్తున్న ఏవో

గిద్దలూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పండ్లతోటల రైతులు ఫార్మర్ చాట్ అప్లికేషన్‌ను ఉపయోగించుకోవాలని ఉద్యానవన శాఖాధికారి పి.విష్ణుప్రియ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అప్లికేషన్ ద్వారా వాతావరణంలో ఎప్పుడు ఏ మార్పులు వస్తాయి, అలాగే తాము పండించిన పంటలకు ఏ చీడపీడలు తగిలితే ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవచ్చు, ఆ పంటల ప్రస్తుత మార్కెట్ ధరల గురించి ఎప్పటికప్పుడు రైతులు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

రైతు విశిష్టసంఖ్యను నమోదు చేసుకోవాలి

పెద్దదోర్నాల : రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని ఏవో జవహర్‌లాల్ నాయక్ అన్నారు. మండలంలోని యడవలి, గంటవానిపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో సాగు చేసిన మిరప, ఆముదం పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో చైతన్యకుమార్, వీహెచ్ఏ సంధ్యాభాయి, రైతులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : మండలంలోని ఎండ్లూరివారిపాలెం, మేడపి గ్రామాల లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన పత్తి పంటలను అధికారులు సందర్శించారు. త్వరలో రైతుల కు యంత్ర పరికరాలు అందజేస్తామని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో నీరజ, గ్రామ వ్యవసాయ సహాయకులు లాలూనాయక్, మస్తాన్‌నాయక్, రైతులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు : రబీ సీజనులో పంట సాగు చేసిన రైతులు ఈ నెల 6వ తేదీ లోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని ఏవో నిర్మలదేవి అన్నారు. మంగళవారం నాయుడుపాలెం గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈకేవైసీ చేయించుకున్న రైతులకు మాత్రమే పంట నష్టపరిహారం అందుతుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

గిద్దలూరుటౌన్ : మండలంలోని అంబవరం, వెల్లుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ డి.బాలజీనాయక్ మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఫార్మర్ రిజిస్ట్రి అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో విజయభాస్కర్‌రెడ్డి, ఏవో మహబూబ్‌భాషా, విస్తరణాధికారి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణుని కల్యాణం



మంగళసూత్రాలు చూపుతున్న అర్చకులు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): బ్రహ్మోత్స వాలలో భాగంగా మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్‌లో వెల సిన ఆమలక లక్ష్మీనారాయణ స్వామి కల్యా ణం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కేవీ రఘునాథాచార్యు ల ఆధ్వర్యంలో వేద పండితులు ఉదయం శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనారాయణ స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత నారాయణస్వామి ఉత్సవమూర్తుల ను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ వేదికపై ఆశీనులను చేశారు. విశ్వక్సేనా పూజ, వాసుదేవ పున్యాహావాచనం, రక్షాబంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, ముత్యాల తలంబ్రాలు, మాలమార్పిడి, బ్రహ్మముళ్ల, మహానివేదనలతో కల్యాణ ఘట్టాలను కనులపండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. సాయంత్రం గరుడోత్సవం నిర్వహించారు.

మహాశివునికి హంస వాహన సేవ

మార్కాపురం వన్‌టౌన్ : బ్రహ్మోత్సవాలలో భాగంగా మార్కాపురంలోని మార్కండేశ్వర స్వామికి మంగళవారం హంస వాహన సేవ నిర్వహించారు. అర్చకులు వేలూరి ఆంజనేయశర్మ, రెంటచింతల వరుణ్‌తేజ శర్మలు మార్కండేశ్వర స్వామి, జగదాంబల మూలవిరాట్‌లకు అభిషేకాలు, అలంకరణ, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం హంస వాహనంపై ఆది దంపతులను వేంచేపుచేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 4 మాడవీధులలో నగరోత్సవం నిర్వహించారు. ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది కార్యక్రమాలు పర్యవేక్షించారు.

సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

కంభం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సీడీపీవో నీలోఫర్ తెలిపారు. మహిళదినోత్సవ వారోత్సవాలలో భాగంగా రావిపాడు గ్రామంలో మంగళవారం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పోషకాహారం కలిగిన సమతుల ఆహారం, చిరుధాన్యాల విశిష్టతను తెలుపుతూ పోషకాహార పదార్థాల నమూనాలను ప్రదర్శించారు. ఆహారంలో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు సరైన మోతాదులో ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలన, బాలిక సంరక్షణ, బాలికవిద్యపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగచెంచులక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

• చినారికట్లలో పర్యటించిన డీఎల్‌పీవో హనుమంతరావు



పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న డీఎల్‌పీవో

కొనకనమిట్ల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్‌పీవో హనుమంతరావు అన్నారు. మండలంలోని చినారికట్ల గ్రామంలో మంగళవారం చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు వీధులు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఇళ్లలోని చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రభుత్వం వారు అందజేసిన డబ్బాలలో తడి, పొడి చెత్తలను వేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు చెత్తను సేకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనురాధ, ఈవోపీఆర్‌డీ శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు, హరితరాయబారులు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో తనిఖీ



సిబ్బందితో మాట్లాడుతున్న సమన్వయకర్త నాగేంద్రకుమార్

పొదిలి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : పొదిలి మండల పరిషత్ ఆవరణలోని భవిత కేంద్రాన్ని ప్రకాశం జిల్లా సమగ్రశిక్ష సహిత విద్యా సమన్వయకర్త నాగేంద్రకుమార్, సీఎంవో సోనిరూత్‌లు మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. సమగ్రశిక్ష ద్వారా విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు అందుతున్న సేవల గురించి ఎంఈవోలు శ్రీనివాసులు, నాగలక్ష్మిలను అడిగి తెలుసుకున్నారు. వినికిడి సమస్య ఉన్న విద్యార్థులకు, బుద్ధిమాంద్యం ఉన్న విద్యర్థులకు ప్రత్యేక శిక్షణ ద్వారా విద్యను బోధించాలన్నారు. నెలలో నాలుగు సోమవారాలు ఫిజియోథెరపి కాంపు ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని విభిన్న ప్రతిభవంతులైన పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు. కేంద్రంలో దాతలు సమకూర్చిన వివిధ సౌకర్యాలను చూసి నిర్వాహకులను అభినందించారు. భవిత కేంద్రంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భవిత రిసోర్స్‌పర్సన్ షాహిదబేగం, రమాదేవి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో డ్వాక్రా ఉత్పత్తులు

• ప్రాంతీయ సమన్వయకర్త సుధాకర్



రాయవరంలో ఎస్‌హెచ్‌జీ సభ్యులతో మాట్లాడుతున్న ఏసీ, ఏపీఎం, వెలుగు సిబ్బంది

మార్కాపురం రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసి వారికి సహకరించాలని డీఆర్‌డీఏ వెలుగు మార్కాపురం క్లస్టర్ సమన్వయకర్త ఒంగోలు సుధాకర్ కోరారు. మండలంలోని రాయవరం గ్రామంలో స్వయం సహాయక సభ్యులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారికి ఆన్‌లైన్ ఉత్పత్తుల కొనుగోలుపై అహగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీ సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం వన్‌డీసీ అనే ప్రత్యేక లింక్ ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో ఉంచిందన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ ఆన్‌లైన్ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. మహిళలు ఆర్థికాభివృద్ధి కోసం ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటుచేసుకోవాలన్నారు. వాటి ఏర్పాటుకు ప్రాజెక్టు, బ్యాంకుల సహకారం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకుని కుటుంబాలను ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం పిచ్చయ్య, సీసీ నాగయ్య, వీవోఏలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాలలో తనిఖీ

గిద్దలూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీషు పరీక్ష నిర్వహించారు. జీవనజ్యోతి, వివేకానంద, సాహితి జూనియర్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 930 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 111 మంది గైరుహాజరయ్యారు. 819 మంది పరీక్షలు రాసినట్లు పరీక్షల కస్టోడియన్ ఎ.అల్లూరయ్య తెలిపారు. కాగా ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు సత్యరామిరెడ్డి, అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రతి మహిళ చదువుకొని అభివృద్ధి సాధించాలి

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 4 ఆంధ్రజ్యోతి: ప్రతి మహిళా చదువుకుని అభివృద్ధి సాధించాలని సీడీపీవో సుశీలాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా భగత్‌సింగ్ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాలలో మంగళవారం పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. మహిళా ఆరోగ్యంతోనే కుటుంబం ఆధారపడి ఉంటుందన్నారు. చౌకగా దొరికే ఆకు కూరలు, కూరగాయాలతో ఆరోగ్యం సాధించవచ్చన్నారు. పోషకాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు బుజ్జి, రవికుమారి, కోమలి, కమలా, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మంచినీటి సీసాల పంపిణీ



మంచినీటిసీసాలు అందజేస్తున్న దాత బాలమోహనరావు

తర్లుపాడు, మార్చి 4 ఆంధ్రజ్యోతి: స్థానిక హిందూ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాత పెరుమాళ్ల బాలమోహన్‌రావు మంచినీటి సీసాలను పంపిణీ చేశారు. తన తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం విద్యార్థులకు మంచినీటి సీసాలతోపాటు, మరికొన్ని పాఠశాలల్లో కాస్మోటిక్ వస్తువులను పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య మాట్లాడుతూ.. రానున్న వేసవి కాలంలో విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ఎంతగానో ఉపయోగపడతాయాన్నారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు వినియోగించుకుని బాగా చదువుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపి డాక్టర్ కోటేశ్వరరావు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, ఉపాధ్యాయులు కృష్ణకుమారి, విజయ, వెంకటేశ్వర్లు, వనితా జ్యోతి, వనితా క్లబ్ సభ్యురాలు రంగరత్తమ్మ పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

దొనకొండ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్నిరంగాల్లో రాణించి స్వయం సమృద్ధి సాధించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ సుభాషిణి పేర్కొన్నారు. మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం మహిళాదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే గ్రుడ్లు, పాలు, బాలసంజీవిని కిట్ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో బేబి, ఏఎన్ఎం స్వరాజ్యలక్ష్మి, కె.ఆదిలక్ష్మి, పద్మ, రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు శిక్షణ

దొనకొండ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్నట్టు ఈవోఆర్డీ షమీవుల్లా తెలిపారు. ఆసక్తిగల మహిళలు గ్రామాల్లోని సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 90 రోజులపాటు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. 18 నుంచి 45 సంవత్సరాలలోపు వయస్సు కల్గిన మహిళలు ఈనెల 6లోగా పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

నేటి నుంచి ఉపవాస దినాలు

దొనకొండ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): క్రైస్తవులు 40 రోజులు పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసంతో ప్రార్థనలు, ధానధర్మాలు ఆచరిస్తూ (లెంట్‌డేస్) శ్రమదినాలు కొనసాగిస్తారు. బుధవారం నుంచి ప్రారంభమవుతున్న శ్రమదినాలు వచ్చేనెల 18వతేది గుడ్‌ఫ్రైడేతో ముగుస్తాయి. ఈ దినాలలో ప్రభువుకు దగ్గరగా ఉంటూ చెడు లక్షణాలను దూరం చేస్తూ బైబిల్ వాఖ్యాలతో పాపాలను పరిరక్షించుకోవటమే శ్రమదినాల సారాంశంగా మతబోధకులు చెబుతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ప్రజా జీవన పరిస్థితులను పవిత్రమైన మార్గం వైపు నడిపించేందుకు ప్రజల పాపాల కోసం గుడ్‌ఫ్రైడే రోజు యేసుక్రీస్తు శిలువపై మరణించాడు. దానికి 40 రోజులు ముందు శుద్ధ బుధవారం పేరుతో శ్రమదినాలను క్రైస్తవులు ప్రారంభిస్తారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

దర్శి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): పైర్ల సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ బాలాజీనాయక్ సూచించారు. మండలంలోని పోతకమూరు, బొట్లపాలెం గ్రామాల్లో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సాగుచేసిన పంటలను నమోదు చేయించుకోవాలన్నారు. కంది పండించిన రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునేందుకు వీలుగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన విశిష్ట రైతు కార్డును అందరూ తీసుకొని ప్రభుత్వ సబ్సిడీ పథకాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏవో బాలకృష్ణనాయక్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

'ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాం'

దర్శి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను టీడీపీ కూటమి ప్రభుత్వం క్రమం తప్పకుండా అమలు చేస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలుచేస్తున్నట్టట విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించటం ఆనందదాయకమన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు చొప్పున తల్లి ఖాతాలో జమ అవుతాయని ఆమె పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి, పేదలకు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు.

చెత్త సంపద కేంద్రాలను ఆదాయ వనరులుగా తీర్చిదిద్దాలి

పామూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): చెత్తసంపద కేంద్రాలను పంచాయతి ఆదాయ వనరులుగా తీర్చిదిద్దాలని డీఆర్పీ ఎం.సురేష్‌బాబు పేర్కొన్నారు. స్థానిక చెత్త నుంచి సంపద తయారి కేంద్రాన్ని ఒంగోలు, మార్కాపురం, కనిగిరికి చెందిన డీఆర్పీలు మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా క్లాప్ మిత్రలకు తడి, పొడి చెత్త వేరుచేసే విధానం గురించి అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పామూరు చెత్త సంపద తయారీ కేంద్రాన్ని అభివృద్ధి చేసి త్వరలో కనిగిరి డివిజన్ పరిధిలోని ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, పంచాయతి కార్యదర్శులకు, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్‌లకు చెత్త నిర్వహణపై అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జీవీ అరవింద, జి.రత్నకుమార్ పాల్గొన్నారు.

బీఎంసీకి నివాళి

పామూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మాజీ జడ్పీటీసీ బొల్లా మాల్యాద్రి చౌదరి(బీఎంసీ) రెండో వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఆపార్టీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ ప్రవీణ, డాక్టర్ షేక్ సుభానిబాషా ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, ఏ.ప్రభాకర్‌చౌదరి, సయ్యద్ అమీర్‌బాబు, ఎం.హుస్సేన్‌రావు, ఖాజారహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాల పరిశుభ్రత సాధ్యం

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి
- స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా పంచాయతీలకు ట్రాక్టర్లు పంపిణీ

తాళ్లూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రజల భాగస్వామంతోనే గ్రామాల్లో పరిశుభ్రత సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రతిఒక్కరూ మన ఊరు-మన గ్రామంను శుభ్రం చేసుకుందాం అనే చైతన్యంతో ముందుకు సాగాలన్నారు. స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా బొద్దికూరపాడు, నాగంబొట్లపాలెం, లక్కవరం, శివరాంపురం గ్రామపంచాయతీలకు చెత్త తరలింపు నిమిత్తం నాలుగు ట్రాక్టర్లు మంజూరయ్యారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయా గ్రామ పంచాయతీలకు వీటిని డాక్టర్ లక్ష్మి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్రమంత్రి నారా లోకేష్ ఆలోచనలతో రాష్ట్రం స్వచ్ఛతగా వుండాలన్న తలంపుతో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. ప్రతి గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా గ్రామాల్లోని చెత్తను చెత్తసంపద తయారీకేంద్రాలకు తరలించేందుకు ట్రాక్టర్లు అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ వాహనాలను సద్వినియోగం చేసుకుని ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.

తాను దర్శి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కల పరిష్కారానికి కృషిచేస్తానని డాక్టర్ లక్ష్మి పేర్కొన్నారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతో కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న తూర్పుగంగవరం-తాళ్లూరు ఆర్‌అండ్‌బీ రోడ్డునిర్మాణం పూర్తయిందన్నారు. మూడు సార్లు టెండర్లు జరిగి పనులు ప్రారంభం కాని మొగిలిగుండా రిజర్వాయర్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, వేదికపై ఎంపీపీ శ్రీనివాసరావు, డాక్టర్ లలిత్‌సాగర్ తదితరులు

నారీలోకం శక్తి వంతమైనది

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా స్థానిక ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తిలకించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి, నాయకులు శాగంకొండారెడ్డి, మానం రమేష్‌బాబు, వల్లభనేని సుబ్బయ్య, మేడగం వెంకటేశ్వరరెడ్డి, గొల్లపూడి వేణుబాబు, షేక్ కాలేషావలి, ఐ.రమణారెడ్డి, ఐ.శ్రీనివాసరెడ్డి, తూము శివనాగిరెడ్డి, పిన్నిక రమేష్, మన్నేపల్లి సమర, రాచకొం వెంకట్రావు, షేక్ కాశీం సైదా పాల్గొన్నారు. అలాగే, సర్పంచ్‌లు కొర్రపాటి శ్రీదేవిరామయ్య, సుజాత, గుర్వారెడ్డి, ఎంపీడీవో దారా హనుమంతరావు, తహసీల్దార్ ఇమ్మానియేల్‌రాజు, ఏవో బ్రిప్రసాదరావు, ఎంఈవో జి.సుబ్బయ్య, ఎస్సై ఎస్.మల్లికార్జునరావు సీడీపీవో సీహెచ్ భారతి, డాక్టర్ ఖాదర్‌మస్తాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా రంజాన్ మాసాన్ని నిర్వహించుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ జోసఫ్ డానియేల్

కనిగిరి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసాన్ని ముస్లింలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మున్సిపల్ కమిషనర్ జోసఫ్ డానియేలు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఇమాంలు, మౌజాన్‌లతో పాటు మసీదు కమిటీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని మసీదుల వద్ద ప్రత్యేక పారిశుధ్య ఏర్పాట్లు, నీటి వసతి, విద్యుత్ వీధి దీపాల వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో మసీదుల చుట్టూ నిరంతర పారిశుధ్య కార్యక్ర మాలు నిర్వహించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్‌ను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, ఏఈ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్, మున్సిపల్ సిబ్బంది, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ జోసఫ్ డానియేలు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కనిగిరి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతమ్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గురువాజీపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషకాహారం, యోగాపై అవగాహప కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిరుధాన్యాల్లో ఎన్నో పోషకాలు లభిస్తాయన్నారు. కూరగాయలు, పండ్లు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. శారీరకంగా, మానసికంగా ఎదిగేందుకు యోగా ఎంతో మేలు చేస్తుందన్నారు. మానసిక ఒత్తిడికి గురి కాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, విజయకుమారి, బాలనాగమ్మ, మల్లేశ్వరి, ఝాన్సీ రాణి, శాంతి, తదితరులు పాల్గొన్నారు.



చిరుధాన్యాల లోగోను ప్రదర్శిస్తూ యోగాపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ పార్వతమ్మ

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా..

- పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఈదర జడ్పీ హైస్కూల్

ముండ్లమూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మండలంలోని ఈదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తమ ఫలితాలను సాధిస్తుంది. 1982లో ఉన్నత పాఠశాలగా ఆవిర్భావించిన నాటి నుంచి నేటి వరకు ఆ పాఠశాల చదువుతో పాటు క్రీడల్లోను గుర్తింపు పొందింది. ఎంతో మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకొనే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈనెల 17 నుంచి పదో తరగతి పరీక్షలకు ఈపాఠశాల నుంచి 73 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరందరూ ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పాఠశాల ప్రారంభం ముందు, ముగిసిన తరువాత రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులను ఏ, బీ, సీ, డీ గ్రేడులుగా విభజించి శిక్షణ ఇస్తున్నారు. ఏ గ్రేడు విద్యార్థులను మండలంలో అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచేందుకు తర్ఫీదు ఇస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులకు అదనంగా తరగతులు నిర్వహిస్తున్నారు. గత నెల రోజుల నుంచి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. 2023, 2024 సంవత్సరాల్లో పదో తరగతి పరీక్షల్లో 90 శాతం, 89 శాతం ఉత్తీరత సాధించారు. వీరిలో కొందరు ట్రిపుల్‌ఐటీలో సీట్లు కూడా సాధించారు. ఈఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించటమే కాక 550 మార్కులకు పైగా ఏ గ్రేడు విద్యార్థులకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టారు.



ఈదర పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రత్యేక తరగతులు

- ఏవీ సుబ్బారావు, హెచ్‌ఎం



పదో తరగతిలో నూరు శాతం ఉతీర్ణతే లక్ష్యంగా ప్రతిరోజు అదనంగా తరగతులు నిర్వహిస్తున్నాం. గత రెండు సంవత్సరాల నుంచి మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈసారి కూడా ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. 73 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారన్న నమ్మకం ఏర్పడింది.

ట్రాక్టర్ తిరగబడి యువకుడి మృతి

దర్శి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పువీరాయపాలెం పొలాల్లో ట్రాక్టర్ తిరగబడి యువకుడు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానికుల కథనం ప్రకారం.. ఎం.రామాంజనేయులు (26) పొలంలో దిగబడిన ట్రాక్టర్ బయటకు లాగేందుకు సోమవారం రాత్రి మరో ట్రాక్టర్‌ను తోలుతున్నక్రమంలో అదుపుతప్పి తిరగబడటంతో దానికిందపడి మృతి చెందాడు. ఈవిషయం ఆలస్యంగా కుటుంబసభ్యులకు తెలిసింది. విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు గ్రామానికి వెళ్లి రామాంజనేయులు మృతదేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

టీడీపీ సభ్యత్వ కార్డుతో భరోసా

పామూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నట్టు తెలుగుయువత మండల అధ్యక్షుడు ఉప్పలపాటి హరిబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆకులవీధిలో టీడీపీ సభ్యత్వాల కార్డులను కార్యకర్తలకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీకి ఉందన్నారు. పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి ప్రమాద బీమా కల్పించి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో గద్దె శేషు, కటకం మోహన్‌రావు, వాయినేని మాదవ, కటకం శివప్రసాద్, గద్దె ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా రీసర్వే చేయాలి

ముండ్లమూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి పొరపాట్లు జరగకుండా రీసర్వే చేయాలని తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వేంపాడులో జరుగుతున్న రీసర్వేను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతుల సమక్షంలోనే రీసర్వే చేపట్టాలన్నారు. వీఆర్‌వోలు, సర్వేయర్లు తప్పులు దొర్లకుండా రికార్డులు చూసుకొని సర్వే చేయాలన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడినా సహించేది లేదన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ కోటం రాజు, వీఆర్‌వో దయానందం, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్లు

పామూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిరగళదిన్నెలో పోలేరమ్మ తల్లికి మంగళవాంం పాలపొంగళ్లు పెట్టి నైవేద్యం సమరించారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పాడి పంటలతో గ్రామాన్ని చల్లగా కాపాడాలని కోరుతూ పోలేరమ్మ తల్లికి శాంతి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే, మండలంలోని అనుమునిగిరి క్షేత్రం వద్ద శ్రీపంచముఖి దుర్గాదేవి అమ్మవారి జాతర వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ బొట్ల నాగార్జున, ఎం.గురుబ్రహ్మం, మల్లెబోయిన బాలబ్రహ్మయ్య, ఎం.గోవిందయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలు సాగుచేయాలి

ముండ్లమూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఆరుతడి పంటలతో ఖర్చు తక్కువతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫరూక్ అన్నారు. మంగళవారం మండలంలోని పసుపుగల్లు, కెల్లంపల్లిలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా పురుగు మందులు, రసాయనిక మందులు వాడటం వల్ల భూమి సారం కోల్పోతుందన్నారు. ప్రతిరైతు పంట సాగు చేసేముందు భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఏఏలు గిరిబాబు, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

ముండ్లమూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చిన్నపాటి నేరం కూడా జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటుచేస్తున్నారు. ఇందులోభాగంగా మంగళవారం వేములలో మూడు చోట్ల, కమ్మవారిపాలెంలో రెండు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు. వీటివల్ల నేరానికి పాల్పడిన వ్యక్తులను సులువుగా కనిపెట్టవచ్చునని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గజ్జల ఆదెమ్మ, సుబ్బారెడ్డి, నాగినేని నాగేశ్వరరావు, దామా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

సీఎస్‌పురం(పామూరు), మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో రాజాల కొండారెడ్డి సూచించారు. మండలంలోని నాగులారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చింతపూడు ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు.

ఈసందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ గతంలో రాష్ట్రమంతా ఒకేరీతిన మెనూ అమలయ్యేదని చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం జోన్లవారీగా కొత్త మెనూను రూపొందించిందని తెలిపారు. పాఠశాలలకు సరఫరా చేస్తున్న కోడిగుడ్లు, చిక్కిల నాణ్యతను పరిశీలించి వంట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపటిలోగా పంటలను నమోదు చేసుకోవాలి

పామూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పామూరు, సీఎస్‌పురం మండలాల్లో ఈనెల 6లోగా తాము సాగుచేస్తున్న పంటలను రైతులు నమోదు చేయించుకోవాలని ఏడీఏ ఏవీ రమణ తెలిపారు. మంగళవారం పామూరు మండలం తిరగళదిన్నె, తాతయ్యపల్లి గ్రామాల్లో కోతలు కోసిఉన్న జొన్న కంకులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కందులను మద్దతు ధరకు అమ్ముకోవడానికి రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

అలాగే, సీఎస్‌పురం మండలం ఏకునాంపురం, ఉప్పలపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సాగులో ఉన్న రాగి, వరి, జొన్న పైర్లను పరిశీలించారు. కార్యక్రమాల్లో ఏవోలు కె.రాధ, బి.సంపత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పీ4 సర్వేను త్వరగా పూర్తిచేయాలి

పీసీపల్లి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): పీ4 సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీవో ప్రభాకరశర్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీ4 సర్వేతో పాటు వర్క్ ఫ్రమ్ హోం, చిల్డ్రన్ ఆధార్ నమోదు తదితర సర్వేలపై నివేదికను త్వరగా ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేలను పూర్తిచేస్తే వాటి నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు అందజేయాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డీ మల్లేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుల బదిలీల్లో జాప్యం తగదు

కనిగిరి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): హోంగార్డుల బదిలీల్లో ప్రభుత్వం జాప్యం చేయడం తగదని ఏఐవైఎఫ్ నాయకుడు పోతుల ప్రభాకర్ పేర్కొన్నారు. హోంగార్డుల బదిలీలపై పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయినప్పుడు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులను వారి సొంత రాష్ట్రలకు బదలీ చేశారన్నారు. అయితే, రాష్ట్రం విడిపోయి 11ఏళ్ళు పూర్తి కావస్తున్నా తెలంగాణ లోనే విధులు నిర్వహిస్తూ హోంగార్డులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరిని సొంత రాష్ట్రాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సుబ్బారావు, పూర్ణచంద్రరాజు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆవులమంద పంచాయతీకి ట్రాక్టర్ బహూకరణ

కురిచేడు, మార్చి 4(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మండలంలోని ఆవులమంద పంచాయతీలో చెత్త సేకరణకు మంజూరైన ట్రాక్టర్‌ను మంగళవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పంపిణీచేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సతీష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కావేరికి ట్రాక్టర్‌ను అందజేశారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడియాల లలిత్ సాగర్, పిడతల నెమిలయ్య, కాట్రాజు నాగరాజు, మొఘల్ మస్తాన్‌వలి, గడ్డం బాలయ్య, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, కాశి, గొట్టిపాటి రామయ్య, కోటిలింగయ్య, నరసింహారావు, రావిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కురిచేడు, మార్చి 4(ఆంధ్రజ్యోతి): కురిచేడు మార్కెట్ యార్డులో మంగళవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయాధికారి పి మధుబాబు మాట్లాడుతూ రైతులు తమ కందులను కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని సూచించారు. కందులలో తేమ శాతం 12 లోపు ఉండాలన్నారు. క్వింటా రూ.7,550 మద్దతు ధర ఇస్తున్నట్టు చెప్పారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు మేనేజర్ డి.శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ ఎం.రవితేజ, ఇన్‌చార్జ్ జి.వరప్రసాద్, సీఈవోలు గూడూరి చిన్నకోటేశ్వరరావు, ఆలూరి వరప్రసాద్, జె.వెంకటేశ్వర్లు, ఏవీ రామాంజనే యులు పాల్గొన్నారు.

ఆక్రమణదారుడి నుంచి స్థలాన్ని ఖాళీ చేయించరూ..

తాళ్లూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తాళ్లూరు గ్రామ శివారున దశాబ్దాల కాలంగా నివాసముంటున్న పాములకాలనీ స్థలంలో కొంతభాగం ఆక్రమణకు గురైందని స్థానికులు పేర్కొన్నారు. ఆక్రమణను తొలగించి తమకు న్యాయంచేయాలని పాములకాలనీవాసులు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి విన్నవించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ఈసందర్భంగా కాలనీవాసులు తమగోడు వెళ్లబోసుకున్నారు. తక్షణమే ఆక్రమణదారున్ని ఖాళీ చేయించాలని తహసీల్దార్‌కు డాక్టర్ లక్ష్మి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఐ.శ్రీనివాసరెడ్డి, మానం రమేష్‌బాబు, సంచారజాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగర్త చినచెంచయ్య, ప్రమీల, దావీదు, తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ పనిముట్లు అందజేయాలి

ముండ్లమూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో వెనుకబడిన వారికి ఆదరణ పనిముట్లు అందజేయాలని ఎంపీపీ సుంకర సునీత అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఆదరణ - 3 సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. నిజమైన పేదలను గుర్తించి వారికి ఆర్థికసాయం అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.జనార్దన్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ప్రజావేదిక

వెలిగండ్ల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యలయ ఆవరణంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీడీ జోసఫ్‌కుమార్ హాజరయ్యారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి వరకు మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికను చదివి వినిపించారు. మండలంలో మొత్తం రూ.పది కోట్లు ఖర్చు చేసినట్టు అధికారులు తెలిపారు. ఇందులో కూలీలకు వేతనంగా రూ.8 కోట్లు, సామగ్రికి రూ.2కోట్లు చెల్లించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బాషా, ఏపీవో నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జామాయిల్ చెట్లను నరికిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలి

పామూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పామూరు మండలంలోని అగ్రిగోల్డ్ భూముల్లో సాగులో ఉన్న జామాయిల్ చెట్లను అక్రమంగా నరికి కోట్లాది రూపాయాలు ఆర్జిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని అగ్రిగోల్డ్ భూముల్లో సాగులో ఉన్న జామాయిల్ తోటలను బుధవారం పరిశీలిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజంట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సీపీఐ బృందం పర్యటిస్తున్నట్టు ఆయన తెలిపారు.



మంగళగిరి కేంద్ర కార్యాలయంలో మంగళవారం సీఎం చంద్రబాబునాయుడును కలిసిన గెలుపొందిన ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖరం, ప్రక్కన మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు, మనోహర్



- తొలి ప్రాధాన్య ఓట్లలోనే 82,320 ఆధిక్యం
- రౌండురౌండుకూ భారీ మెజార్టీతో ప్రభంజనం
- తొమ్మిది రౌండ్ల అనంతరం అధికారిక గెలుపు ప్రకటన
- కలెక్టరేట్‌లో ఆలపాటికి డిక్లరేషన్ అందజేసిన కలెక్టర్
- బాణసంచా పేల్చి, స్వీట్ల పంపిణీ.. అంబరాన్ని అంటిన సంబరాలు
- 24 గంటల పాటు కొనసాగిన పట్టభద్రుల ఓట్ల లెక్కింపు

ఆలపాటి అఖండ విజయం

గుంటూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అఖండ విజయాన్ని అందుకున్నారు. బరిలో సిట్టింగ్ పీడీఎఫ్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ప్రధాన ప్రత్యర్థిగా ఉన్నప్పటికీ ఒకవిధంగా ఈ ఎన్నికలు ఏకపక్షంగానే కొనసాగాయి. ఓటరు నమోదు ప్రక్రియ మొదలుకుని లెక్కింపు ముగిసేవరకు కూడా టీడీపీ హవానే కొనసాగింది. ఈ ఎన్నిక పీడీఎఫ్ చరిత్రలో గట్టి ఎదురుదెబ్బే తగిలింది. పట్టభద్రులు అందించిన తిరుగులేని విజయంతో టీడీపీపై రెండు ఉమ్మడి జిల్లాల ప్రజల్లో ఉన్న విశ్వాసం ఏమాత్రం చెక్కుచెదరలేదని స్పష్టమైంది. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు దాదాపుగా 24 గంటల పాటు కొనసాగింది. సోమవారం ఉదయం ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో ముగిసింది. తొలి రౌండ్ కౌంటింగ్‌లోనే ఆలపాటి 9980 భారీ మెజార్టీ సాధించారు. ఆ తర్వాత రౌండ్లలోనూ అదే ఒరవడి కొనసాగించడంతో మూడో రౌండ్ లెక్కింపు పూర్తి అయ్యేసరికే ఆలపాటి భారీ విజయం సాధిస్తారని తేలిపోయింది. దాంతో పీడీఎఫ్ ఏజెంట్లు ఒక్కొక్కరుగా కౌంటింగ్ హాల్ వీడారు. కాగా రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ భార్గవతేజ, డీఆర్వో ఖాజావలి పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ వేగవంతంగా సాగింది. 2వ రౌండ్‌లో 10785, మూడో రౌండ్‌లో 9318, నాల్గో రౌండ్‌లో 8408, 5వ రౌండ్‌లో 9381, 6వ రౌండ్‌లో 10184, ఏడో రౌండ్‌లో 9196, ఎనిమిదో రౌండ్‌లో 9699, తొమ్మిదో రౌండ్‌లో 5369 మెజార్టీ కలిపి (మిగతా 6వ పేజీలో)



మీడియా పాయింట్లో ఆలపాటి విజయ సంకేతం

ఆలపాటి రాజకీయ ప్రస్థానం

- 1985లో తెలుగు యువత నేతగా రాజకీయ ప్రవేశం
- 1994లో వేమూరు నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యే.1999లో రెండోసారి వేమూరు నుంచి విజయంతో మంత్రి పదవి
- 2014లో తెనాలి నుంచి ఎమ్మెల్యేగా విజయం.

కూటమిలో జోష్..

ఫలితాలతో వైసీపీ శిబిరం నిస్తేజం

వైసీపీ పాలనలో కళావిహీనమైన రాజధానికి కొత్త వెలుగులు తెచ్చి యావత్ ప్రపంచం దృష్టి ని ఆకట్టుకునేందుకు సీఎం చంద్ర బాబు నాయుడు వేస్తున్న అడుగులకు పట్ట భద్రులు మరింత బలం చేకూర్చారు. కూటమి అభ్యర్థికి ప్రత్యర్థిగా నిలబడిన అభ్యర్థి కంటే రెండు రెట్లు కు పైగా ఓట్లేసి అఖండ మెజార్టీతో గెలిపించి కూటమి ప్రభుత్వాన్ని ఓటర్లు ఆశీర్వదించారు. విశేషమేమిటంటే పోల్ అయిన ఓట్లలో 89 శాతం మాత్రమే చెల్లుబాటైనా అందులో 67.5 శాతం ఓట్లను కూటమి అభ్యర్థికి పడటంతో టీడీపీ, బీజేపీ, జనసేన కేడర్‌లో ఉత్సాహం ఉరకలేసింది. కాగా కూటమి అభ్యర్థిని ఓడిం చేందుకు వైసీపీ ముఖ్య నేతలు కొందరు ప్రత్యక్షంగా, మరికొందరు పరోక్షంగా ప్రయత్నించారు. ఇక ఏకంగా ఆ పార్టీ పత్రిక కూటమి అభ్యర్థిపై అబద్దపు రాతలతో విషం చిమ్మినా విద్యావంతులు నమ్మలేదు. బరిలో ఉంది తమ పార్టీ అభ్యర్థి కాదని కేడర్‌కు ధైర్యం చెబు తున్నా కూటమి అభ్యర్థి సాధించిన ఘన విజయం తో వైసీపీ శిబిరంలో నిస్తేజం నెలకొంది. ఈ ఎన్ని కల్లో కూటమి అభ్యర్థి ఓడితే ప్రభుత్వంపై వ్యతిరేక త పెల్లుబుకిందని, రాజధాని ప్రాంతంలో ఆదరణ కోల్పోయిందని ప్రచారం చేయాలని వైసీపీ నేతలు చేసిన ఆలోచన ఫలితాలతో తలకిందులైంది.



కౌంటింగ్ కేంద్రం వద్ద బాణ సంచాతో సంబరాలు

సంక్షేమం.. సులభం

- అర్హులకు అందించేందుకు చర్యలు
- కొలిక్కివచ్చిన ఇళ్ల జియో ట్యాగింగ్ ప్రక్రియ
- బాపట్లలో 99 శాతం.. గుంటూరు, పల్నాడు జిల్లాలు వెనకంజే

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తుంది. అయితే ఆ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందుతున్నాయా అంటే అనుమానమే. అనర్హులు కూడా ఎందరో సంక్షేమ ఫలాలు అందుకుంటున్నారని అధికారుల విచారణల్లో వెల్లడవుతోంది. ఈ పరిస్థితుల్లో కుటుంబాలు ఎన్ని.. వారి స్థితిగతులు ఏమిటి అనే డేటా ప్రభుత్వం వద్ద ఉంటే సంక్షేమాన్ని సులభంగా అందించవచ్చని కూటమి ప్రభుత్వం భావించింది. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా వైసీపీ అనుయాయులకు పెద్దఎత్తున లబ్ధి చేకూర్చారు. ఈ పరిస్థితుల్లో సంక్షేమం అర్హులకు మాత్రమే అందించాలని నివాసాల జియో ట్యాగింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమాన్ని పక్కాగా అర్హులకే అందించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం దీని ద్వారా జిల్లాల వారీగా ఇళ్లకు సంబంధించి క్షేత్రస్థాయి వాస్తవ లెక్కలు, ఎంతమంది స్థానికంగా నివాసం ఉండడం లేదనే గణాంకాలతో పాటు గత ప్రభుత్వంలో అర్హత లేకుండా ఎన్ని కుటుంబాలు సంక్షేమ ఫలాలు అందుకున్నాయనే వివరాలు ఈ జియో ట్యాగింగ్ ద్వారా వెల్లడి కానున్నాయి. ఇకపై కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలలో పారదర్శకత కోసం జియో ట్యాగింగ్ ప్రక్రియ దోహదకారిగా ఉండనుంది. గతేడాది నవంబరులోనే ఇళ్ల జియో ట్యాగింగ్‌ను సచివాలయ సిబ్బంది ద్వారా ప్రభుత్వం చేపట్టింది. ఇకపై సంక్షేమ పథకాల అమలులో జియో ట్యాగింగ్ డేటానే కీలకం కాబోతుందని అధికారులు చెబుతున్నారు. ఇళ్ల లెక్కతో పాటు కుటుంబసభ్యుల సంఖ్య, ఇతరాత్ర ఆర్థిక స్థితిగతులు, స్థానికంగా ఉండని వారెవరూ ఇలా అన్ని అంశాలు ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వానికి అందుబాటులో వచ్చాయి. ఇళ్ల జియో ట్యాగింగ్ పూర్తి అయితే సంక్షేమ పథకాలు అర్హులకు అందించడం ప్రభుత్వానికి సులభంగా మారనున్నది. జియో ట్యాగింగ్ సహకారంతో ఎంత మంది అనర్హులు లబ్ధి పొందారన్న గణాంకాలు కూడా తేటతెల్లమవుతున్నాయి. పింఛన్లకు సంబంధించి ఇటీవలే వడపోత చేపట్టి అర్హులైన మరో 2,200 మందికి తాజాగా లబ్ధి చేకూర్చింది. ఉద్దేశపూర్వకంగా నిధులు కైంకర్యం చేసిన వారిపై అవసరమైతే రికవరీ యాక్టు అస్త్రాన్ని ప్రయోగించడానికి కూడా ప్రభుత్వం సిద్ధమవుతోంది. వీటికి ఊతంగా ఈ ఇళ్ల జియో ట్యాగింగ్ ప్రక్రియ నిదర్శనంగా నిలవనుంది. మరో వారం రోజుల్లో వంద శాతం పూర్తవుతుందని సంక్షేమం సులభతరం చేయడంలో జియో ట్యాగింగ్ ఉపయోగపడుతుందని యంత్రాంగం ఆశిస్తోంది. బాపట్ల జిల్లాలో 99 శాతం ఇళ్ల జియో ట్యాగింగ్ పూర్తవగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇంకా ట్యాగ్ కావాల్సిన ఇళ్లు (మిగతా 6వ పేజీలో)



నిజాంపట్నంలో ఇళ్లకు జియో ట్యాగింగ్ చేపడుతున్న సిబ్బంది (పాత చిత్రం)

పదివేల ఇళ్లు మాయం

నివాసాల జియో ట్యాగింగ్‌కు సంబంధించి సచివాలయ సిబ్బందికి వార్డుల వారీగా డేటా ఇచ్చి జియో ట్యాగింగ్‌కు పురమాయించారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ డేటాతో పోలే ఇళ్ల నెంబర్లు కనిపించడం లేదు. గత ప్రభు త్వంలో జరిగిన అవకతవకలకు ఇదే నిదర్శనంగా కనిపిస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా చూస్తే దాదాపు పదివేల ఇళ్ల వరకు క్షేత్రస్థాయిలో లేకుండా రికార్డుల్లో చూపించారని సిబ్బంది గుర్తించారు. మరో వైపు ఏళ్ల తరబడి అక్కడ నివాసం ఉండకపోయినా లెక్కల్లో స్థానికంగానే ఉన్నట్లు చూపించిన కుటుంబాల సంఖ్య కూడా గణనీయంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

క్రీడలతో నూతనోత్సాహం

- రాష్ట్ర పశుసంవర్ధక సంచాలకులు డాక్టర్ దామోదర్‌నాయుడు
- పశు వైద్యుల క్రికెట్ లీగ్ -2025 ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ దామోదర్ నాయుడు

గుంటూరు సిటీ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో మునిగిపోతున్న వారికి క్రీడలు నూతనోత్సాహాన్నిస్తాయని రాష్ట్ర పశు సంవర్థక సంచాలకులు డాక్టర్ దామోదర్‌నాయుడు అన్నారు. మంగళవారం నాగార్జున యూనివర్సిటీ రోడ్డులోని డాక్టర్స్ స్పోర్ట్స్ అకాడమీలో రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పశువైద్యుల క్రికెట్‌లీగ్-2025 నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దామోదర్‌నాయుడు, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి నరసింహారావులు మాట్లాడుతూ ఆట విడుపు కార్యక్రమాలు ఉద్యోగులకు ఎంతో అవసరమన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర గొర్రెల,మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రజనీకుమారి, రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి,డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు, సక్కు ఫౌల్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ పరుచూరి వెంకట్ రామ్, స్వస్తిక్ ఫార్మా, వర్షా గ్రూప్ యాజమాన్యం పాల్గొన్నారు. ఈనెల 7వ తేదీ వరకు క్రికెట్ లీగ్ పోటీలు కొనసాగుతాయని డాక్టర్ జయ ప్రకాష్ తెలిపారు.

స్నాతకోత్సాహం



గుంటూరు వైద్య కళాశాల 74వ స్నాతకోత్సవం 'కార్డియా 25' జింకానా ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం ఉప కులపతి, రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు(డీఎంఈ) డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం 2019 బ్యాచ్ విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. గ్రాడ్యుయేషన్ డేతో కళాశాలలో కోలాహల వాతావరణం నెలకొంది.

- గుంటూరు మెడికల్ (ఆంధ్రజ్యోతి)



గుడ్డికాయలంకలో సారారహిత గ్రామంగా చేసేందుకు ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు, గ్రామస్తులు

సారారహితంగా గుడ్డికాయలంకను మారుస్తాం

గ్రామంలో ర్యాలీ.. ఏఈఎస్ వెంకటేశ్వర్లు వినతి

రేపల్లె, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రకటించిన నవోదయ టువోగా కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుడ్డికాయలంకను సారారహిత గ్రామంగా మార్చడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం గుడ్డికాయలంక గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సారా కాస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామ న్నారు. గ్రామస్తులందరూ ఒకతాటిపై నిలబడి సారారహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. సారాకాయడం, అమ్మడం చేసి భవిష్యత్ పాడుచేసుకోవద్దని గ్రామస్తులకు సూచించారు. అనంతరం రేపల్లె ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించిన సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వరరావు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ సీఐ దివాకర్, ఎస్ఐ రాజేశ్వరి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రామారావు, కార్యదర్శి నాగేశ్వరరావు, హరీష్, మహిళా పోలీస్ శ్రావణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

యూత్ పార్లమెంట్ పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

గుంటూరు(విద్య),మార్చి 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే యూత్ పార్ల మెంట్ పోటీల్లో పాల్గొనేందుకు యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు టిజెపియస్ కళాశాల కార్యదర్శి కెవి.బ్రహ్మం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల వయస్సు లోపు వారు ఈ పోటీలలో పాల్గొనవచ్చని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మైభారత్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఒక్క నిమిషం నిడివి కలిగిన 'వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ' అనే అంశం పైన వీడియో చేసి ఈనెల 9వ తేదీ అర్ధరాత్రిలోగా మై భారత్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఇలా వచ్చిన వీడియోల్ని స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయిలో ఎంపిక చేస్తామని తెలిపారు. అనంతరం ఐదు జిల్లాల నుంచి ఎంపికైన 150 మంది విద్యార్థులకు జిల్లాస్థాయిలో గుంటూరు టీజేపీఎస్ కళాశాలలో పోటీ నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలో 'వన్ నేషన్, వన్ ఎలక్షన్, పేవింగ్ ది వే ఫర్ వికసిత్ భారత్' అనే అంశంపై 3 నిముషాలు మాట్లాడాలని తెలిపారు. వివరాల కోసం 9177753393 అనే నంబరుని సంప్రదించాలని సూచించారు.

'మన మిత్ర' వాట్సప్ ద్వారా హాల్ టిక్కెట్లు

గుంటూరు(విద్య),మార్చి4(ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులు మన మిత్ర వాట్సప్ ద్వారా హాల్‌టిక్కెట్లు పొందవచ్చునని గుంటూరు జిల్లా డీఈవో సీవీ రేణుక మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు 9552300009 అనే నంబర్‌కు హాయ్ అని మేసేస్ చేసి లాగిన్ అయ్యి హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రైవేటు, కార్పొరేట్‌స్కూల్స్ యాజమాన్యం విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం వాట్సప్ ద్వారా హాల్‌టిక్కెట్లు తీసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

ప్రభువు ప్రేరణతోనే గుడారాల పండుగ

హోసన్నా మినిస్ట్రీస్ అధ్యక్షుడు అబ్రహం

రేపటి నుంచి గుడారాల పండుగ

అమరావతి, మార్చి 4(ఆంధ్రజ్యోతి) ఏసు ప్రభువు ప్రేరణతోనే 48వ హోసన్నా గుడారాల పండుగ అమరావతి మండలం లేమల్లె గ్రామంలోని హోసన్నా దయాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు హోసన్నా మినిస్ట్రీస్ అధ్యక్షుడు అబ్రహం తెలిపారు. మంగళవారం దయాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అబ్రహం, చీఫ్ పాస్టర్ జాన్‌వెస్లీ, పాస్టర్ అనిల్‌తో కలసి మాట్లాడారు. హోసన్నా మినిస్ట్రీస్ 1977సంవత్సరంలో హోసన్న నెల్లూరు నుంచి వచ్చి లేమల్లె గ్రామంలో సేవ ప్రారంభించారని అన్నారు. ఈనెల 6నుంచి 9వ తేదీవరకు నిర్వహించే 48వ గుడారాల పండుగను మరింతగా విజయవంతం చేసేందుకు 140ఎకరాలలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ, రైల్వే శాఖలు కూడా ఈ పండుగకు పూర్తి సహకారం అందించి విశ్వాసులకు మెరుగైన రవాణా ఏర్పాట్లు చేస్తున్నాయన్నారు.

నష్టాల్లోనే.. బాపట్ల ఆర్టీసీ

బాపట్ల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆర్టీసీ నష్టాల పరంపర కొనసాగుతున్నది. గతంలో ఏడాదికి రూ.40 కోట్ల నష్టం ఉండేది. ఈ ఏడాది జనవరి నాటికి అది రూ.27 కోట్లకు తగ్గింది. జిల్లాలో చీరాల డిపోకు అత్యధిక సర్వీస్‌లు ఉండగా బాపట్లకు అతి తక్కువ సర్వీస్‌లు ఉన్నాయి. మొత్తం 259 బస్సులు ప్రతిరోజు సుమారు లక్ష కిలోమీటర్లు ప్రయాణం చేస్తున్నాయి. చీరాల డిపో పరిధిలో 91 బస్సులు ఉండగా ప్రతిరోజు రూ.15 లక్షలు, అద్దంకి డిపో పరిధిలో 71 బస్సుల ద్వారా రూ.10 లక్షలు, రేపల్లె డిపో పరిధిలో 54 బస్సులకు రూ.8 లక్షలు, బాపట్ల డిపో పరిధిలో 43 బస్సులకు రూ.7 లక్షల ఆదాయం రోజువారీగా వస్తున్నది. జిల్లాలోని డిపోలకు కొత్తగా 42 ఆర్టీసీ బస్సులు, 28 హయ్యర్ బస్సులు వచ్చాయి. అందులో బాపట్ల డిపోకు కేవలం 2 బస్సులు మాత్రమే మంజూరయ్యాయి. చీరాలకు 12 బస్సులు, అద్దంకికి 10 బస్సులు, రేపల్లెకు 12 బస్సులు చొప్పున కేటాయించారు. కాలం చెల్లిన బస్సులు తొలిగించి వాటి స్థానంలో కొత్తబస్సులు తీసుకొస్తున్నారు. అదనపు బస్సులు ఏర్పాటు కలగానే మిగిలింది. అయినా ఆయా డిపోల అధికారులు క్రమేపీ నష్టాలను తగ్గించుకుంటూ వస్తున్నారు. ఆదాయం పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నా ఆటోలు, సొంత వాహనాల కారణంగా ప్రయాణికుల సంఖ్య తగ్గుతూ వస్తున్నది.



బాపట్ల ఆర్టీసీ డిపో

కొత్త సర్వీస్‌ల కోసం ప్రతిపాదనలు

జిల్లా పరిధిలోని డిపోలకు ఆర్టీసీ కొత్తసర్వీస్‌ల కోసం అనేక ప్రతిపాదనలు వస్తున్నాయి. గతంలో తిరుపతి, బెంగళూరు, తెనాలి సర్వీస్‌లు ఉండేవి. ప్రస్తుతం ఈ సర్వీస్‌లను రద్దు చేశారు. బాపట్ల నుంచి విజయనగరం, హైదరాబాద్‌కు మాత్రమే సర్వీస్‌లు ఉన్నాయి. శ్రీశైలం సర్వీస్ నడపాలని ప్రయాణికుల నుంచి అనేక వినతులు వస్తున్నాయి.

ప్రయాణికుల ఆదరణతో ముందుకు



ప్రయాణికుల ఆదరణతో ముందుకు వెళ్తున్నాం. ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని, వసతులు కల్పించాలని సిబ్బందికి శిక్షణ నిర్వహిస్తున్నాం. డిపోలో పరిధిలోని స్థలాల నుంచి ప్రతి రోజు రూ.లక్షా 70వేలు చొప్పున ఆదాయం వస్తున్నది. చీరాల నుంచి మచిలీపట్నం, బాపట్ల నుంచి ఒంగోలు సర్వీస్‌ల కోసం ప్రయత్నిస్తున్నాం.

-ఎం.రవికాంత్, ఆర్ఎమ్, బాపట్ల

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.30 (బుధవారం)

సహరి : 5.10 (గురువారం)



పైర్లలో దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

రైతులు పథకాలపై అవగాహన పొందాలి

వేటపాలెం (చీరాల), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయాధారంతో జీవించే రైతులు కచ్చితంగా ఆయా పథకాలపై అవగాహన పొందాలని విజయవాడ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం శాస్త్రవేత్తలు డా.ప్రేమరంజిత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పుల్లరిపాలెం పంచాయతీ బచ్చులవారిపాలెం, ఊటుకూరి సుబ్బయ్యపాలెంలో రైతుక్షేత్ర పాఠశాల ఫార్మర్ ఫీల్డ్ స్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి వాటిపై అవగాహన కల్పించారు. సబ్సిడీతో యంత్రాలు పొందడం వాటి వినియోగం, పంటలకు దోమల బెడద, నివారణ వాటిపై అవగాహన కల్పించారు. అలాగే చల్లారెడ్డిపాలెంలో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల సందర్శన నిర్వహించారు. సాగుకు ప్రయోజనకరంగా ఉండే విత్తనాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారి కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శాస్త్రవేత్త వెంకటేశ్వర రెడ్డి, భారతి, జ్యోతి, సెరెనా, రుఫియా, ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మహిళ ఆపరేషన్‌కు రెండున్నర లక్షలు మంజూరు

యద్దనపూడి,(మార్టూరు)మార్చి4(ఆంధ్రజ్యోతి): యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలోని షేక్ దిల్బర్ అనే మహిళకు అనారోగ్యకారణంగా అత్యవసరంగా ఆపరేషన్ చేయించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు రూ.2.50లక్షలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంజూరు చేయించారు. ఈ మేరకు ఆస్పత్రిలో మహిళకు ఎమ్మెల్యే ఏలూరి సూచనలు మేరకు ఎల్‌వోసిని టీడీపీ గ్రామ నాయకుడు గుదే తారకరామారావు అందించారు. దాంతో ఆమెకు ప్రైవేటు ఆస్పత్రిలో ఆపరేషన్ చేయడంతో పూర్తిగా కోలుకున్నారు. ఆమె బంధువులు ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్

- డ్రైవర్‌తోపాటు పలువురికి తీవ్రగాయాలు
- పర్చూరు - చిలకలూరిపేట రోడ్డులో ప్రమాదం



బస్సును టిప్పర్ లారీ ఢీకొనడంతో దెబ్బతిన్న వాహనాలు

పర్చూరు, మార్చి 4(ఆంధ్రజ్యోతి) ఆర్టీసీ బస్సును టిప్పర్ లారీ ఢీకొని పలువురికి తీవ్ర గాయాలైన ఘటన పర్చూరు - చిలకలూరిపేట ఆర్‌అండ్‌బీ రోడ్డులోని దేవరపల్లి సమీపంలో చోటుచేసుకుంది. ఈప్రమాదంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ కాలు పూర్తిగా విరిగిపోగా, వెనుక సీటులో ఉన్న ఓ మహిళతోపాటు, మరో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. మరి కొంత మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108లో చిలకలూరిపేట, పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పర్చూరు నుంచి చిలకలూరిపేట వెళుతున్న ఆర్టీసీ బస్సును చిలకలూరిపేట వైపు నుంచి పర్చూరు వస్తున్న టిప్పర్ లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈప్రమాదంలో బస్సుతోపాటు, టిప్పర్‌వాహనం పూర్తిగా దెబ్బతింది. ప్రమాద సమయంలో బస్సులో 15 మంది ప్రయాణికులు ఉన్నారు. టిప్పర్ డ్రైవర్ అతివేగం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు చెప్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ జాజుల మాల్యాద్రి వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు.

హత్యాయత్నంపై కేసు

దగ్గుబాడు (పర్చూరు), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : హత్యాయత్నంపై కారంచేడు పోలీసు స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. కొన్నేళ్లుగా రెండు కుటుంబాల మధ్య జరుగుతున్న ఆస్తి తగాదాలు హత్యాయత్నానికి దారితీసాయి. ఈ ఘటన సోమవారం కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామంలో చోటుచేసుకోగా బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకట్రావ్ నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. దగ్గుబాడు గ్రామానికి చెందిన నాయుడు హనుమంతురావు, నాయుడు శ్రీరామమూర్తి అలియాస్ రాంబాబు అన్నదమ్ములు. వీరి మధ్య పొలానికి సంబంధించిన ఆస్తి గొడవలు ఉన్నాయి. ఈక్రమంలో సోమవారం రాత్రి రాంబాబు తన అన్న హనుమంతురావు, వదిన విజయలక్ష్మిపై కత్తితో దాడి చేశారు. ఈదాడిలో విజయలక్ష్మి చేతికి, తలకు, పలుచోట్ల గాయాలయ్యాయి. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు.

వ్యక్తిపై మతిస్థిమితం లేని వ్యక్తి దాడి

మార్టూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ద్రోణాదుల గ్రామంలో మంగళవారం ముప్పరాజు వాసుదేవమూర్తి అనే వ్యక్తిపై అదేగ్రామానికి చెందిన మతిస్థిమితం లేని జానిబాషా అనే వ్యక్తి చాకుతో దాడి చేసిన ఘటన జరిగింది. వాసుదేవమూర్తి సిమెంటురోడ్డుపై పడడంతో అతనికి గాయాలయ్యాయి. అనంతరం బంధువులు అతనిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, వైద్యం చేయించారు. అదేవిదంగా జానిబాషాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు విచారణ చేస్తున్నట్లు సీఐ ఎం.శేషగిరిరావు తెలిపారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

మార్టూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్రవాహనంపై వస్తున్న మురకొండ సిసింద్రి అలియాస్ చిట్టిబాబు(45) రోడ్డు పక్కన మట్టి కాలువలో పడి మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం మండలం పరిధిలో కొమ్మినేని వారిపాలెం నుంచి రామకూరు వెళ్లే రోడ్డు పక్కన జరిగింది. చిట్టిబాబుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అతను జె.పంగులూరు మండలం రామకూరు గ్రామానికి చెందినవారు. బల్లికురవలోని ఎస్ఆర్ క్వారీలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తుంటారు. అందిన సమాచారం మేరకు సోమవారం రాత్రి కూడా క్వారీకి వెళ్లారు. రాత్రి సమయంలో గ్యాస్ ట్రబుల్ సమస్యతో బాధపడినట్లు తెలిసింది. మంగళవారం ఉదయం ద్విచక్రవాహనంపై క్వారీ నుంచి ఇంటికి రామకూరు వస్తుండగా, ఏం జరిగిందో తెలియదుగాని రోడ్డు పక్కన మట్టికాలువలో ద్విచక్రవాహనంపడి అతను మృతిచెంది ఉండటాన్ని మధ్యాహ్నం స్థానికులు గుర్తించారు. అనంతరం ఈ విషయాన్ని గ్రామంలోని కుటుంబ సభ్యులకు తెలియపరచారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.



చిట్టిబాబు (ఫైల్)

ఫాం-7 కుట్రదారుల్లో గుబులు

సిట్ ఏర్పాటుపై సర్వత్రా ఉత్కంఠ



రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తున్న అప్పటి ఎమ్మెల్యేలు ఏలూరి, పక్కన గొట్టిపాటి, స్వామి

పర్చూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫాం-7 ద్వారా ఓట్ల తొలగింపునకు భారీ కుట్ర చేసింది. అందులో పర్చూరు నియోజకవర్గంలోనే పెద్ద ఎత్తున ఓట్ల తొలగింపు ప్రక్రియ జరగడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. బతికి ఉన్న ఓటర్లను చనిపోయినట్లు దరఖాస్తు చేయించి ఫాం-7 ద్వారా ఓట్లు తొలగింపునకు కీలక పాత్ర పోషించారు. ఈవిషయం అప్పట్లో సంచలనంగా మారింది. దీంతోపాటు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించారు. ఈ అక్రమాలపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుపోయారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అప్పట్లో అరకొర కేసులు నమోదయ్యాయే తప్ప, వాటి దర్యాప్తులో పురుగతి లేకుండా పోయింది. రాష్ట్రంలోనే పర్చూరు నియోజకవర్గంలో 24వేల పై చిలుకు ఓట్లు తొలగించేందుకు ఫాం-7 అస్త్రాన్ని అప్పటి వైసీపీ ప్రయోగించడం గమనార్హం. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఓట్ల అక్రమ తొలగింపు బాగోతంపై విచారణ జరపాలని అప్పట్లో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుయుక్తులు పన్నినా ఫలితం దక్కలేదు. 24వేల పైచిలుకు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా ఏలూరి ఘన విజయం సాధించారు. అక్రమ పద్ధతిలో ఓట్ల తొలగింపునకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, విచారణ జరపడానికి సిట్‌ను ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కోరిన నేపథ్యంలో సిట్‌ను నియమిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఓట్ల తొలగింపు కుట్రదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మంగళవారం నియోజకవర్గంలోనే ఏ మండలంలో చూసినా ఇదే విషయంపై వాడివాడిగా చర్చ కొనసాగుతోంది. అక్రమంగా ఓట్ల తొలగింపునకు ప్రయత్నించిన బాధ్యులను సిట్ దర్యాప్తు ప్రకటన కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. సిట్ ఏ మేరకు చర్యలు తీసుకుంటుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ప్రసవాలన్నీ ప్రభుత్వ వైద్యశాలల్లోనే జరగాలి

- పథకాలు, ప్రోత్సాహకాలను ప్రజలకు తెలియజేయండి
- డీఎంహెచ్‌వో విజయమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

అద్దంకిటౌన్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా చూడాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ అన్నారు. మంగళవారం అద్దంకిలోని గాజులపాలెం యూపీహెచ్‌సీని ఆమె సందర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న సీడీ అండ్ ఎన్‌సీడీ 3.0 సర్వేని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో జరుగుతున్న ఆశా డే కార్యక్రమంలో ఆమె పాల్గొన్ని ఏఎన్ఎంలు, ఆశాలకు పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం అర్హులైన గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. పౌష్టికాహారం వలన తల్లికి, బిడ్డకు జరిగే ప్రయోజనాలను తల్లులకు వివరించాలన్నారు. గర్భిణులు ప్రసవాలకు ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ వెద్యశాలలో ఉండే సదుపాయాలు, సవతులు, పథకాల గురించి తెలియజేసి ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఎక్కువ శాతం సాధారణ కాన్పులు అయ్యేలా చూడాలన్నారు. ప్రతి నెలా ఆయా వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డి వార్మింగ్ డే కార్యక్రమం సక్రమంగా జరగలేదని ప్రభుత్వానికి నివేదిక వెళ్లిందని, ఆ కార్యక్రమంపై రాష్ట్రం నుంచి పది బృందాలు విచారణ చేపట్టే అవకాశం ఉందని, ఎక్కడా కార్యక్రమం సక్రమంగా జరగకపోయినా వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఈఎంవో మరియమ్మ, గాజులపాలెం, కాకానిపాలెం యూపీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ గొట్టిపాటి జయసింహ, డాక్టర్ ఎం.హేమమాధురి, ఎంపీహెచ్ఈవో నాగేశ్వరరావు, సూపర్‌వైజర్ వీ వెంకాయమ్మ, ఏఎన్ఎంలు, ఆ శా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ వైద్యశాలలను సందర్శించిన డీఎంహెచ్‌వో

అద్దంకిలోని పలు ప్రైవేట్ వైద్యశాలలను డీఎంహెచ్‌వో విజయలక్ష్మి సందర్శించారు. గొట్టిపాటి హస్పిటల్, మాదవ హస్పిటల్, షిఫా హస్పిటల్స్‌ను ఆమె సందర్శించారు. గర్భిణులకు సంబంధించి స్కానింగ్ వివరాలను ఆమె తెలుసుకున్నారు.



పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరిన మహిళలు

బీజేపీలో చేరిన మహిళలు

మేదరమెట్ల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మేదరమెట్లకు చెందిన పలువురు మహిళలు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరారు. మంగళవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో మేదరమెట్లకు చెందిన బి.మాధవి, ఆర్.మహాలక్ష్మి, ఎస్‌కే అక్తర, జీ హైమావతి, ఎన్.పద్మావతి, ఎం.సుజాత, కె.విజయలక్ష్మి పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి పురందేశ్వరి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాతులూరి భావన్నారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గుడిమెట్ల అశోక్‌కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్లను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు



మార్టూరులో సీసీ రోడ్లను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ విజిలెన్స్ డీఈ శ్యాంప్రసాద్, జేఈ దాసు తదితరులు

మార్టూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో మండలంలోని గ్రామాలలో నిర్మాణం జరుపుకున్న సీసీరోడ్లు, సైడు కాల్వలను మంగళవారం క్వాలిటీ కంట్రోలు విజిలెన్స్ అధికారులు పరిశీలించారు.వాటి నాణ్యతను తనిఖీ చేశారు. మార్టూరు, రాజుపాలెం, నాగరాజుపల్లి, జొన్నతాళి, చిమ్మిరిబండ గ్రామాలలో నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను, సైడు కాల్వల నాణ్యతను తనిఖీ చేశారు. మండలంలో 5 కోట్ల రూపాయలు నిధులతో సీసీరోడ్ల నిర్మాణాలు జరిగాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గ్రామాలలో నాణ్యతా పరంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, అంతేగా కుండా వేగవంతంగా వాటిని పూర్తి చేయాలని గ్రామ నాయకులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పూర్తయిన సీసీ రోడ్లను అధికారులు తనిఖీలు చేశారు. కార్యక్రమంలో మండల ఏఈ సుబ్బరాయశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ముఖాముఖి

పారదర్శకంగా రీ-సర్వే

ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు



పూర్వం బ్రిటీష్ పాలనలో తొలి సారిగా సర్వే జరిగింది. అప్పటి నుంచి ఆ భూమి రికార్డులు అలాగే కొనసాగుతున్నాయి. అయితే ప్రస్తుతం ఆన్‌లైన్ రికార్డులు, గట్టు సమస్యలు, భూ సమస్యలు, పూర్వీకుల నుంచి సంక్రమించిన ఆస్తులకు సంబంధించి పలు రకాల సమస్యలు రైతులు ఎదుర్కొంటున్నారు. అయితే గత వైసీపీ హయాంలో రీ-సర్వే జరిగింది. కానీ పారదర్శకత లోపించింది. తప్పుల తడకగా చేయడంతో రైతుల్లో పూర్తి స్థాయిలో అసంతృప్తి చోటుచేసుకుంది. ఈక్రమంలో ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం రైతులకు సంబంధించిన భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈనేపథ్యంలోనే జనవరి నుంచి రీ-సర్వే ప్రారంభించింది. దీంతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. దీనిపై ఆంధ్రజ్యోతితో ముఖాముఖిలో చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్‌నాయుడు స్పందించారు.

ప్రశ్న: గతంలో రీ సర్వే జరిగింది కదా, మళ్లీ రీసర్వే ఎందుకు?

జవాబు: గత వైసీపీ హయాంలో జరిగిన రీసర్వేలో పూర్తిస్థాయిలో నిర్లక్ష్య ధోరణి ఉంది. రైతుల్లో తృప్తి లేదు. దీంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పునఃప్రారంభించింది.

ప్రశ్న: రీ-సర్వేలో ఏయే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి?

జవాబు: దాదాపుగా గట్టు, సమస్యలు, పూర్వీలకు నుంచి సంక్రమించిన ఆస్తులు సమస్యలు ఉన్నాయి. వీటిని రీ-సర్వేతో తక్షణ పరిష్కారం అందుతుంది. అందుకోసం ప్రత్యేక మొబైల్ మెజిస్ట్రేట్ విభాగాన్ని రూపొందించాం.

ప్రశ్న: అసలు రీ-సర్వేతో రైతులకు న్యాయం జరుగుతుందా? ప్రభుత్వానికేనా?

జవాబు: రీసర్వే జరగడం వలన రైతులకు, యజమానులకు సంబంధించి రికార్డు సమస్యలు కచ్చితంగా తీరుతాయి. అంతేకాకుండా ప్రభుత్వ భూములు, కుంటలు, సాగునీటి కాలువలు ఆక్రమణలు జరిగిన ప్రభుత్వ ఆస్తులు వెలుగులోకి వస్తాయి. వాటిని స్వాధీనం చేసుకుని రైతులకు ఉపయోగం కలిగిస్తాం.

ప్రశ్న: పరిష్కారం చర్యలు ఏస్థాయిలో ఉంటున్నాయి.

జవాబు: కచ్చితంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రైతల సమక్షంలోనే రీసర్వే నిర్వహిస్తున్నాం. వారు అందుబాటులో లేకపోతే వారి అనుకూలత సమయానికే సర్వే నిర్వహిస్తున్నాం. ఎల్‌పీఎం (లాండ్ ప్రాసెస్ మెంబర్)ను విరాచరణ జరిపి సమస్యను గుర్తించిన వెంటనే చల్తా నెంబర్ ద్వారా రికార్డులో నమోదు చేస్తున్నాం. తద్వారా సమస్యకు సత్వర పరిష్కారం లభిస్తుంది.

ప్రశ్న: రీ-సర్వే ఎప్పటి వరకు జరుగుతుంది?

జవాబు: జనవరిలో ప్రారంభమైన రీ సర్వేను అధికారులు సూచనల మేరకు మార్చి 30 వరకు నిర్వహిస్తారు. ఈనెల 10వ తేదీతోనే గ్రౌండ్ లెవల్ వర్క్ పూర్తవుతుంది. రైతులు కూడా అధికారులకు సహకరించాలి. తద్వారా సమస్యలకు పరిష్కారం సులువవుతుంది.

సంక్షేమం.. సులభం

(5వ పేజీ తరువాయి)

గణనీయ సంఖ్యలోనే ఉన్నాయి. బాపట్ల జిల్లాలో 5,58,327 ఇళ్లు ఉండగా ఇప్పటి వరకు 5,58,257 నివాసాలు జియోట్యాగింగ్ పూర్తయింది. గుంటూరు జిల్లాలో 7,42,211 ఉండగా ఇంకా 5,023 నివాసాలు పెండింగ్‌లో ఉన్నాయి. పల్నాడు జిల్లాలో 7,09,831 ఇళ్లకు 13,237 ట్యాగ్ చేయాల్సి ఉంది.

వైసీపీ హయాంలో లూటీ

సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అమలు చేస్తున్నామనే నెపంతో ప్రభుత్వ ధనాన్ని గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు లూటీ చేశారు. ఇదే విషయంలో గతంలోనే పలు సర్వేల్లో బట్టబయలైంది. ఇప్పటికే గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలలో దుర్వినియోగానికి సంబంధించి పెద్దఎత్తున విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. వివిధ విభాగాలలో జరుగుతున్న క్షేత్రస్థాయి విచారణలో ఈ డేటాను సహాయకారిగా వాడుకుంటూ నిజాలు నిగ్గుతేల్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. గత ఏలుబడిలో ఎంతమేర నిధులు అర్హత లేని వారికి దోచిపెట్టారో తెలుసుకోవడంతో పాటు, ఆ ఏడాది ముగిసేలోగానే ఈ ప్రక్రియను పూర్తి చేయాలనే ఆదేశాలు జిల్లా అధికారులకు వచ్చాయి.

జియోట్యాగింగ్‌లో జాప్యం..

జియోట్యాగింగ్ గతేడాది నవంబరులో మొదలైన ఈ జియో ట్యాగింగ్ డిసెంబరు చివరికల్లా ముగించాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే ఏడాది మారి రెండు నెలలు దాటినా ఇంకా ప్రక్రియ సాగుతూనే ఉంది. సరిపడా సిబ్బంది లేకపోవడం, కొంతమంది సిబ్బందికి సహకరించకపోవడం, ప్రణాళికా లేమితో వందశాతం జియో ట్యాగింగ్ జరగలేదు. క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, జియో ట్యాగింగ్ అనేసరికే చాలామంది విముఖత చూపుతున్నారని, వారికి అవగాహన కల్పించి ప్రక్రియ చేపట్టేసరికి ఆలస్యం అవుతుందనేది సిబ్బంది వాదన. కొంతమంది అందుబాటులో లేకపోవడం తోడు గత ప్రభుత్వంలో ఇష్టారీతిన ఇళ్ల నమోదు కూడా జాప్యానికి కారణంగా ఉందని యంత్రాంగం వాపోతోంది.

పూర్తయిన ఈ-పంట నమోదు ప్రక్రియ

అద్దంకిటౌన్ : ఈ-పంట నమోదు ప్రక్రియ పూర్తయిందని ఏడీఏ ధనరాజ్ తెలిపారు. మంగళవారం మండలంలోని వెంపరాల, చక్రాయపాలెం గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ రైతులతో మాట్లాడుతూ ఈ పంట నమోదు పూర్తయినందున ముసాయిదా జాబితాలను రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ కందులు మద్దతు ధర రూ.7,550 కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. చెల్లిస్తున్నట్లు తెలిపారు. పొలం ఉన్న ప్రతి రైతు విశిష్ట సంఖ్యను పొందాలని సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారి రేణుక, వీఏఏ శేషయ్య రైతులు పాల్గొన్నారు.

ఆలపాటి అఖండ విజయం

(5వ పేజీ తరువాయి)

మొత్తం 82320 ఓట్ల ఆధిక్యాన్ని ఆలపాటి సాధించారు. మొత్తం 2,41,774 ఓట్లకు 26909 ఓట్లు చెల్లుబాటు కాలేదు. 2,14,865 ఓట్లు చెల్లుబాటు కాగా అందులో 1,45,057 ఓట్లు ఆలపాటికి, 62,737 ఓట్లు లక్ష్మణరావుకు పోలయ్యాయి. పోటీలో నిలిచిన మిగతా 23 మంది అభ్యర్థులకు కలిపి 7071 ఓట్లు వచ్చాయి. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చెల్లుబాటైన ఓట్లలో 50 శాతం కంటే తొలి ప్రాధాన్య ఓట్లలో ఒక ఓటు ఎక్కువ వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. ఆ ప్రకారం 1,07,433 ఓట్లు వచ్చిన అభ్యర్థి గెలుపొందుతారు. ఆలపాటికి కోటా కంటే 37,624 ఓట్లు అధికంగా వచ్చాయి. దాంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపొందినట్లు ప్రకటించి కౌంటింగ్ ప్రక్రియ ముగించారు. మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో ఆలపాటికి డిక్లరేషన్ ఫారంని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ డేగల ప్రభాకర్, ఆలపాటి సతీమణి మాధవి, టీడీపీ నేతలు కనపర్తి శ్రీనివాసరావు, చిట్టాబత్తిన చిట్టిబాబు, మద్దిరాల మ్యాని, గవిని సతీష్, వేములపల్లి శ్రీరాంప్రసాదు, వందనదేవి, దాసరి రమణ తదితరులు పాల్గొన్నారు.


తమ్ముళ్ల సంబరాలు..

తొలి రౌండులోనే ఆలపాటి విజయంపై ఆశలు కలగడం.. రౌండు రౌండుకు విజయావకాశాలు బలపడడంతో తెలుగు తమ్ముళ్ల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మొదటి ప్రాధాన్య ఓటులోనే 82,320 ఓట్ల భారీ మెజారిటీ ఆలపాటి విజయ దుందుభి మోగించడం, మంగళవారం తెల్లవారు జామున ఆలపాటి విజయాన్ని ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించడంతో తెలుగు తమ్ముళ్లు, కూటమి పార్టీల నేతలు, కార్యకర్తల ఆనందం కట్టలు తెంచుకుంది. చిన్న పెద్ద అన్న తేడా లేకుండా నాయకులు, కార్యర్తలు అందరూ కలిసి సంబరాలు చేసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్దే ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని సంతోషాన్ని పంచుకున్నారు. ఆలపాటికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం ఎదుట టపాసులు, బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని ప్రపంచానికి చాటారు.

నా విజయం.. కూటమి విజయం

- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

గుంటూరు(తూర్పు): అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమంతోనే తన గెలుపు సాధ్యమైందని శాసనమండలికి కృష్ణా-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్ర సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. కలెక్టరేట్‌లో డిక్లరేషన్ అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ విజయం ఒక చరిత్ర అని, మంత్రి పదవిపై ఆలోచన లేదని తెలిపారు. శాసనమండలిలో గళం విప్పి, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను నమ్మిన ఓటర్లు 83 వేల మెజార్టీ ఇచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. తనపై అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేసిన ప్రత్యర్థులకు ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారన్నారు. విద్యా విధానాన్ని వైసీపీ సర్వనాశనం చేసిందని, దానిని గాడిలో పెట్టేందుకు నారా లోకేశ్ కృషి చేస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో ఉపాధ్యాయులకు సామాజిక గౌరవం ఇవ్వలేదని, చివరకి విశ్వవిద్యాలయాల్లో కూడా రాజకీయాలు చేసి కలుషితం చేశారన్నారు. యూనివర్సిటీలు రాజకీయాలకు నిలయాలుగా మారిన పరిస్థితుల్లో మార్పు తీసుకొస్తుంటే విమర్శలు చేస్తున్నారన్నారు. తాము యూనివర్సిటీలను ప్రత్యేక గురుకులాలుగా భావించామన్నారు.



ఉమెన్స్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ గోపీకృష్ణ

ప్రశాంతంగా ఇంటర్ ఇంగ్లీషు పరీక్ష

తహసీల్దార్ గోపీకృష్ణ పరిశీలన

చీరాల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : చీరాల నియోజకవర్గంలో మంగళవారం ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మొదటి పేపర్ పరీక్ష జరిగింది. చీరాల మండలంలో 7, వేటపాలెం మండలంలో 1 పరీక్ష కేంద్రాల్లో అధికారులు పరీక్షలు నిర్వహించారు. ఈక్రమంలో తహసీల్దార్ గోపీకృష్ణ ఉమెన్స్ కళాశాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అలాగే అటెండెన్స్ రికార్డులను తనిఖీ చేశారు. తహసీల్దార్ వెంట పలువురు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

నేడు విజయవాడలో ధర్నా

అద్దంకిటౌన్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ వర్కర్స్ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ఈ నెల 5వ తేదీ విజయవాడలో జరిగే మహ ధర్నాలో కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘ నేత వెంకటేశ్వర్లు కోరారు.



వంతెనలపై ప్రమాదకరంగా ఉన్న మలుపు



దెబ్బతిన్న వంతెన



ఊడిపోయిన వంతెన రక్షణ గోడలు

కూలేందుకు సిద్ధంగా వంతెనలు

- నిర్లక్ష్యం వీడకుంటే ప్రమాదమే
- కొత్తవాటిని నిర్మించాలని ప్రయాణికుల విజ్ఞప్తి

కుంకలమర్రు (పర్చూరు) మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : దశాబ్దాల కిందట నిర్మించిన వంతెనలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు, ప్రయాణికులు భయాందోళనను వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిలపై వణుకుతూ ప్రయాణిస్తున్నారు. కొత్త వంతెనలు నిర్మించాలని వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగుల ఆధునికీకరణలో భాగంగా దబాబ్దకాలం కిందట వంతెన నిర్మాణానికి మంజూరైన నిధులు అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు సకాలంలో జరగక నిధులు మురిగిపోయాయి. వంతెనలు ఉన్న కాలువలు డ్రైనేజీ శాఖ పరిధిలో ఉండడం, ఆర్అండ్‌బీ రహదారిలో వంతెనలు ఉండడం ఎవరికి వారు మాకెందుకులే అన్నట్లు పట్టించుకోవడం లేదు.

కారంచేడు - కుంకలమర్రు రహదారిలో ఉన్న మూడు వంతెనలు శిథిలావస్థలో ఉన్నాయి. కొమ్మమూరు కాలువ నీరు పంట పొలాలకు వెళ్లేందుకు ఈ వంతెనలను పురాతన కాలంలో నిర్మించారు. ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరాయి. పెచ్చులూడి ఇనుప సువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. రక్షణ గోడల పడిపోయాయి. ఇరుకుగా ఉండే ఈవంతెనల వద్ద మలుపు కూడా ఉండడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ మలుపులో వాహనాలు అదుపుతప్పి కొమ్మమూరు కాలువలో పడి మృతి చెందిన ఘటనలు అనేకం ఉన్నాయి. పర్చూరు వాగు నుంచి కొమ్మమూరు కాలువ అండర్ టన్నెల్ ద్వారా సముద్రంలో మురుగు నీరు కలిసేందుకు వాగుపై వంతెన నిర్మాణం చేశారు. లెఫ్ట్ ఆర్మ్‌కు, రైట్ ఆర్మ్‌కు ఇరువైపులా నీరు ప్రవహించేలా మరో రెండు వంతెలను నిర్మించారు. ఈవంతెనలన్నీ డ్రైనేజీ శాఖ పరిధిలో ఉండడం వల్ల ఆశాఖ పనులు చేపట్టాలని స్థానికులు అంటున్నారు. అయితే ఆర్అండ్‌బీ రహదారిలో వంతెనలు ఉండడం వల్ల వారే చేపట్టాలని మరికొందరు అంటున్నారు. రోడ్డుకు ఇరువైపులా పంట కాలువలు ఉన్నాయి. ఈ మార్గంలో వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. వ్యవసాయ సీజన్‌లో ఎరువులు, ధాన్యం బస్తాలతో వాహనాలు పెద్దఎత్తున తిరుగుతుంటాయి.

ఆరేళ్ల కిందట ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమస్యపై స్పందించి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి వంతెనల పరిస్థితిని తీసుకుపోగా తగు చర్యలు తీసుకోవాలని డ్రైనేజ్ అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఈ వంతెనల నిర్మాణానికి రూ.15కోట్ల వరకు ఖర్చు అవుతుందని ఆశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినా కార్యరూపం దాల్చలేదు. అనంతరం వచ్చిన వైసీపీ ఆర్అండ్‌బీ ప్రతిపాదనలు ఇచ్చినా స్పందించలేదు. రెండు శాఖల అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రమాదాలు జరగక ముందే శిథిలావస్థలో ఉన్న వంతెనల స్థానంలో కొత్తవాటిని నిర్మించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఏవో కుమారి

ధాన్యం అమ్మకాల్లో అప్రమత్తంగా ఉండాలి

బల్లికురవ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రైతులు పంట ఉత్పత్తుల అమ్మకాల సమయంలో కొటాల విషయంలో అప్రమత్తంగా ఉండి అమ్మకాలు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏవో కుమారి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముక్తేశ్వరం గ్రామంలో రైతులతో ఏవో మాట్లాడుతు ధాన్యం అమ్మకాల విషయంలో కాటాలలో తేడాలు లేకుండా లేకుండా రైతులు ముందుగా తనిఖీ చేసుకోవాలన్నారు. కొందరు వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాటాలు తెచ్చి రైతులను మోసం చేయాలని చుస్తున్నారని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఏవో మండలంలోని కొణిదెన గ్రామంలో పోలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు సాగులపై అవగాహన కల్పించారు.

ఇంకొల్లు : రైతులు పండించిన పంటకు మద్దతు ధర పొందాలంటే ఈకేవైసీని తప్పనిసరిగా చేయించుకోవాలని ఏవో వేణుగోపాల్ సూచించారు. మండలంలోని వంకాయలపాడు, సుబ్బారెడ్డిపాలెం గ్రామాలలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. శనగ సాగు చేసిన రైతులు వచ్చిన పంటను ఉదయం, సాయంత్రం వేళ్లలో మాత్రమే పీకాలన్నారు.వేసవిలో రైతులు దుక్కులు లోతుగా దున్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సీఆర్పీ వెంకటస్వామి, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

చినగంజాం : భూమి కలిగిన ప్రతి రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కే.భాస్కరరావు అన్నారు. మండలంలోని పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో పంట వేసిన ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయాధికారి తెలిపారు. ఆధునిక పద్ధతులు పాటిస్తూ సాగు ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చులతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో వేసిన వేరుశనగ పంటలను ఆయన పరిశీలించి, రైతులకు పలు సూచనలు అందజేశారు. ఏదైనా కారణాల వలన పీ.ఎం.కిసాన్ నగదు జమ కాని రైతులు రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని అన్నారు. గ్రామంలో పీ.ఎం.కిసాన్ లబ్ధిదారులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వీఏఏ మోబీన, రైతులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో నేత్రదానం

అద్దంకిటౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మంగళవారం నేత్రదానం జరిగింది. అద్దంకిలోని రామ్‌నగర్‌కు చెందిన కె.సుమతి (75) అనారోగ్యంతో మృతి చెందారు. రోటరీ క్లబ్ సభ్యులు జ్యోతి చంద్రమౌళి, రోటరీ అ వయవదాన డైరెక్టర్ సీహెచ్.మురళీసుధాకరరావు ప్రోత్సాహంతో సుమతి కుమారుడు గంగాధరరావు సమ్మతితో నేత్రదానం చేశారు. పెదకాకాని శంకర నేత్రలయానికి చెందిన వైద్యులు డాక్టర్ బీపీఎన్ బృందం సుమతి నుంచి కార్నియాలను సేకరించారు. మృతి చెందిన అనంతరం మరో ఇద్దరికి చూపుకు కార్నియాలను దానం చేసిన సుమతి ధన్యురాలని, ప్రతి ఒక్కరూ నేత్ర దానంపై అవగాహన కలిగి ఉండాలని రోటరీ అధ్యక్షుడు వీరయ్య అన్నారు. కార్యక్రమంలో షేక్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

కూలీల ఆటో బోల్తా

ఇద్దరు మహిళలకు గాయాలు


పంగులూరు, మార్చి 4(ఆంధ్రజ్యోతి):శనగ కోతలకు కూలీలతో బయలుదేరిన ఆటో బోల్తా పడటంతో ఇరువురు మహిళా కూలీలకు గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని కోటపాడు పొలాలలో జరిగింది. అందిన సమాచారం మేరకు మండలంలోని భైటమంజులూరు గ్రామానికి చెందిన 15 మంది మహిళా కూలీలు శనగ కోత పనులకు మంగళవారం ఆటోలో కోటపాడు గ్రామానికి బయలుదేరారు. కోటపాడు పొలాలలో వెలుతున్న ఆటో టైరు గట్టుపై ఎక్కడంతో బోల్తా పడింది. ఆటో తిరగబడటంతో అందులో ఉన్న ఇరువురు మహిళా కూలీలకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు.

నూతలపాడులో చోరీ

నూతలపాడు (పర్చూరు), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు మండలంలోని నూతలపాడు ఎస్సీ కాలనీలో సోమవారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. కాలనీకి చెందిన నూకతోటి బెంజుమెన్ న్యూడిల్స్ బండితో వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం వెళ్లి రాత్రి 11గంటలకు ఇంటికి వస్తుంటారు. రోజు మాదిరిగానే సోమవారం రాత్రి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులకొట్టి ఉండడంతో రెండున్నర సవర్ల బంగారు అభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ మాల్యాద్రి నూతలపాడు గ్రామానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు.

హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఆత్మహత్య

రమణాయపాలెంలో విషాదం



శ్రీనివాసరెడ్డి

రమణాయపాలెం(పర్చూరు), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని ఫెడెక్స్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ప ర్చూరు మండలం రమణాయపాలెం గ్రా మానికి చెందిన ఎన్నిరెడ్డి శ్రీనివాసరెడ్డి(34) ఆత్మహత్యకు పాల్పడ్డారు. శ్రీనివాసరెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్లు మంగళవారం కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. వివాహం అనంతరం భార్య వాసవితో కలసి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి ఏడాదిన్నర పాప ఉంది. ప్రస్తుతం భార్య గర్భిణి కావడంతో నెలకిందట పుట్టిల్లు నూతలపాడు వచ్చింది. శ్రీనివాసరావు అపార్ట్‌మెంట్‌లో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతికిగల కారణాలు తెలియరాలేదు.

ఇండియన్ ఆర్మీ ఉద్యోగిపై కేసు

నమ్మించి, మోసగించడంతో పోలీసులను ఆశ్రయించిన మహిళ

కావూరివారిపాలెం(చీరాల), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మహిళను నమ్మించి, మోసగించిన ఇండియన్ ఆర్మీ ఉద్యోగిపై ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చీరాల మండలం కావూరివారిపాలెం ఆంధ్రకేసరి నగర్ గ్రామానికి చెందిన కొచ్చెర్ల సుధారాణికి బాపట్ల మండలం కొత్తపాలెంకు చెందిన ఆర్మీ జవాన్ కుమ్మరి లక్ష్మారెడ్డి కొన్ని సంవత్సరాలుగా పరిచయం ఏర్పడింది. ఈక్రమంలో అది కాస్త ప్రేమగా మారింది. వీరికి మగబిడ్డ పుట్టాడు. ప్రస్తుతం నెలలు బాబుగా ఉన్న ఆ బిడ్డతో తనకు సంబంధం లేదని క్షాలక్ష్మారెడ్డి అడ్డం తిరిగాడు. దీంతో బాధితురాలు ఈపూరుపాలెం పోలీసులను ఆశ్రయిండంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళపై పలువురు దాడి.. కేసు నమోదు

గవినివారిపాలెం(చీరాల), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మహిళపై పలువురు దాడికి పాల్పడడంతో వారిపై ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గవిని వారిపాలెంకు చెందిన చిప్పలపల్లి పద్మ, గవిని కామేశ్వరమ్మకు గత కొంత కాలంగా స్థలం వివాదాలు ఉన్నాయి. ఈక్రమంలో కామేశ్వరమ్మ, ఆమె కుమారుడు నాగార్జున దాడిచేసి గాయపరచడంతో మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే రెండు రోజుల కిందటే పద్మపై ఇదే విషయంలో కామేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదయింది.



మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

బాలికలకు 112తో సమస్యలకు పరిష్కారం

వేటపాలెం(చీరాల), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : బాలికలు ఇతరులతో సమస్యలు ఎదుర్కొన్నప్పుడు 112కు ఫోన్ చేసి సమస్యలకు పరిష్కారం పొందాలని వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. పోలీసులు జాతీయ మహిళా వారోత్సవాలు మంగళవారం పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా బాలికల హక్కులు, పరిరక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థినులతో డిబేట్ నిర్వహించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మేనేజిమెంట్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బల్లికురవ : అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మండలంలోని ముక్తేశ్వరం, ఎస్ఎల్ గుడిపాడు గ్రామాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పౌష్టికాహారం మహిళకు అందుతున్న వసతులు, వారికి ఉన్న హక్కులపై వివరించారు. ఆనంతరం విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాలలో సూపర్ వైజర్లు, సలోమి, విజయనిర్మల పాల్గొన్నారు.

8న మెగా కంటి వైద్య శిబిరం

ఇంకొల్లు : ఇంకొల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా కీశే ఏలూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం గ్రాన్‌స్పార్క్ ఫౌండేషన్, ఏలూరి చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు శిబిరం ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య సేవలు తెలిపారు.

ఫ్లెక్సీల నియంత్రణపై కసరత్తు

- వైసీపీ హయాంలో ఇష్టారాజ్యంగా ప్రచార బోర్డుల ఏర్పాటు
- అదే పంథాను కొనసాగిస్తున్న కూటమి నేతలు
- మంత్రి రవికుమార్ సీరియస్
- రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు
- ఇకపై అనుమతి ఉంటేనే

అద్దంకి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి పట్టణంలో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన అలాగే ఎక్కువ రోజులు ఉంచుతుండడంతో వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. అయినా వైసీపీ హయాంలో 5 సంవత్సరాల పాటు ఏ చిన్న కార్యక్రమం జరిగినా నామ్ రోడ్డు, దర్శి రోడ్డు, మున్సిపల్ కార్యాలయం రోడ్డులలో ఉన్న సెంట్రల్ లైటింగ్ పోల్స్‌కు, రోడ్డుకు రెండు వైపులా గ్రిల్స్‌కు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. భవానీసెంటర్, పొట్టి శ్రీరాములు బొమ్మ తదితర ప్రాంతాలలో హోర్డింగ్‌లను ఏర్పాటు చేయడం సర్వసాధారణంగా మారింది. ఆయా ప్రాంతాల్లోని వ్యాపారులకు మరింత ఇబ్బందిగా మారింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తామేమీ తక్కువ కాదన్నట్లు నేతలు పెద్దఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం ప్రారంభించారు. దీంతో పలువురు వ్యాపారులు ఇటీవల మంత్రి రవికుమార్, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి రవికుమార్ వెంటనే స్పందించి పట్టణంలో ఇష్టానుసారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తుంది. ఈ నేపధ్యంలో ఇటీవల జరిగిన మున్సిపల్ సమావేశంలో ఫ్లెక్సీల ఏర్పాటు నియంత్రణపై ఒకింత కఠినంగా వ్యవహరించాలని, కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకొని ఏర్పాటు చేయాలని, అనుమతులు తీసుకున్న ప్రాంతాలలో ఏర్పాటు చేసిన తరువాత రెండు, మూడు రోజులలో తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. అయితే మున్సిపల్ తీర్మానం చేసినప్పటికీ అమలులో ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకపోలేదన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆరంభం నుంచే మున్సిపల్ అధికారులు ఒకింత కఠినంగా వ్యవహరిస్తే మినహా ఆచరణ సాధ్యం కాదనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఏమి చేస్తారో వేచి చూడాల్సి ఉంది.

ట్రాఫిక్ నియంత్రణకు మైక్‌లు

అద్దంకి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి పట్టణంలో ఇప్పటికే ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు పని చేసేలా మరమ్మతులు చేయించిన పోలీస్ అధికారులు మరో అడుగు ముందుకు వేసి భవానీ సెంటర్ నుంచి బంగ్లా రోడ్డు వరకు నామ్ రోడ్డులో పలు చోట్ల 10 మైక్ సెట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. మైక్ సెట్ కంట్రోల్, అనౌన్స్‌మెంట్ పోలీస్ స్టేషన్ నుంచి నిర్వహించడంతోపాటు ఎక్కడికక్కడ కూడా వినియోగించే విధంగా మైక్ సెట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా నామ్ రోడ్డులో అద్దంకి పట్టణ పరిధిలో ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ నుంచి పర్యవేక్షణ చేస్తూ తగు ఆదేశాలు ఇచ్చే వీలుగా మైక్‌లను బిగిస్తున్నారు. అదే సమయంలో ట్రాఫిక్ నిబంధలపై వాహనచోదకులకు అవగాహన పెరిగేలా మైకుల ద్వారా అనౌన్స్‌మెంట్ చేయించేందుకు అవసరమైన రికార్డింగ్ ట్రాక్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ నిబంధనలు అధికమిస్తే విధించే జరిమానాలను కూడా అనౌన్స్‌మెంట్ ద్వారా హెచ్చరించనున్నారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలు తొలగించే విధంగా కూడా హెచ్చరించేందుకు కూడా వినియోగించనున్నారు. అదే సమయంలో స్థానికంగా విధులు నిర్వహించే ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కూడా ఆ మైక్‌ల ద్వారా అనౌన్స్‌మెంట్‌కు వీలుగా కూడా అవసరమైన చర్యలు చేపడుతున్నారు. దీంతో అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు మరింత సులువు కానుంది. శింగరకొండ 70వ వార్షిక తిరునాళ్ల సందర్భంగా కూడా మరింతగా వినియోగించుకునేందుకు కూడా అవకాశం ఏర్పడనుంది.



అద్దంకి నామ్‌రోడ్డులో ఉన్న సెంటర్ లైటింగ్ పోల్స్‌కు బిగిస్తున్న మైక్‌లు

సంక్షేమమే లక్ష్యంగా నాబార్డ్ కృషి

ఇంకొల్లు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : నాబార్డ్ సంస్థ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని బాపట్ల, ప్రకాశం జిల్లాల నాబార్డు డీఈవో రవికుమార్ అన్నారు. మంగళవారం రోటరీ భవనంలో ఇంకొల్లు సంరక్షణ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్‌కు సంబంధించిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం వివిధ రాయితీలతో పాటు వ్యాపారం చేసుకునేందుకు, గోడౌన్లు నిర్మించుకునేందుకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించేందుకు నాబార్డు కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు పండించిన పంటను దళారులు మోసం చేయకుండా కలిసికట్టుగా అమ్ముకునేలా నాబార్డు సహకరిస్తుందన్నారు. బాపట్లకు చెందిన సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో నాబార్డు ద్వారా ఇంకొల్లు సంరక్షణ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసామన్నారు. ఇందులో సభ్యులు పండించిన పంట ఉత్పత్తులను ఎఫ్ఈసీ సెంటర్ ద్వారా ప్రముఖ కంపెనీలకు అమ్ముకొని లబ్ధి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఈసి సెంటర్ ప్రతినిధులు శ్రీనివాసబాబు, మంజూషా రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసుకోవాలి




మిల్లెట్స్‌తో తయారు చేసిన వంటకాలను ప్రదర్శిస్తున్న సీడీపీవో సుభద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు

యద్దనపూడి,(మార్టూరు) మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వంటకాలను తయారుచేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో సుభద్ర అన్నారు. మహిళా వారోత్సవాలు సందర్భంగా మంగళవారం యద్దనపూడి మండలంలోని పెద్దివారిపాలెంలో అంగన్వాడీ కారకర్తల ఆధ్వర్యంలో మిల్లెట్స్‌తో వివిధ రకాల పోషకవిలువలు గలిగిన వంటకాలను, పదార్థాలను తయారు చేశారు. ఈ సందర్భంగా వాటిని గ్రామస్థులు, బాలికల తల్లులు ముందు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుభద్ర మాట్లాడుతూ తల్లులు ఆరోగ్యంగా ఉన్నపుడే పిల్లలు మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



లింగసముద్రంలో అసంపూర్తిగా ఉన్న వసతి గృహ భవనాలు



కలిగిరి : డార్మెంటరీ గదిలో ఇంటర్ విద్యార్థినులు



కొండాపురంలో నిర్మాణంలో ఉన్న తరగతి గదులు

ఆంధ్రజ్యోతి విజిట్

కష్టాల్లో కస్తూర్బాలు

మెనూ అమలులోనూ నిర్లక్ష్యమే

అదనపు గదుల నిర్మాణం ఎప్పటికి పూర్తయ్యేనో!?

లక్ష్యానికి తూట్లు పొడిచిన గత వైసీపీ సర్కారు

- సమస్యల నడుమ బాలికల చదువులు
- కాస్మెటిక్స్ లేవు.. అందని దుప్పట్లు

గ్రామీణ ప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాల పిల్లల్లో బాలికల నమోదు స్థాయి పెంచడం, బాలికా విద్యను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో హాస్టల్ వసతి కల్పిస్తూ ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను (కేజీబీవీ) కష్టాలు వెంటాడుతున్నాయి. ఆరంభంలో కాస్త ఫర్వాలేదనిపించినా గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతో విద్యార్థినులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అక్కడ నెలకొన్ని తీవ్రదుర్భిక్ష పరిస్థితులపై ఆంధ్రజ్యోతి బృందం ఆ విద్యాలయాలను విజిట్ చేసింది. ఇందులో విస్తుగొలిపే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. మూడేళ్లుగా సబ్బు, నూనె వంటి వస్తువులు కూడా విద్యార్థినులకు అందలేదు. కనీసం దుప్పట్లు కూడా సరఫరా చేయకపోవడంతో ఇన్నాళ్లు చలికి వణికిపోతూ కాలం వెళ్లదీశారు. ఇవన్నీ అధికారులకు తెలిసినా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారు.

- నెల్లూరు (విద్య)/ కలిగిరి (ఆంధ్రజ్యోతి)

జిల్లావ్యాప్తంగా 12 కేజీబీవీల్లో 3 వేల మంది విద్యార్థినులు చదువుతున్నారు. మౌలిక వసతుల లేమి.. సరిపడా బోధన సిబ్బంది లేకపోవడంతో ఈ విద్యాలయాల లక్ష్యం నీరుగారుతోంది. దీనికితోడు కేజీబీవీలను అప్‌గ్రేడ్ చేసి బాలికల జూనియర్ కళాశాలలుగా మార్చు చేసినా ఏమాత్రం పురోగతి లేదు. భవనాలు లేవు.. ప్రయోగశాలలు లేవు.. పైగా టీచింగ్ సిబ్బంది నియామకాలు జరగకపోవడంతో ప్రస్తుతం పని చేస్తున్న పీజీటీల్లోనూ అభద్రతా భావం నెలకొని ఉందని, పార్ట్‌టైం, ఫుల్‌టైం అంటూ శ్రమదోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేటికీ జాబ్‌చార్ట్ కూడా రూపొందించకపోవడంతో ఉద్యోగ భద్రత లేక చాలామంది పీజీటీలు ఈ ఏడాది వదిలి వెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెబుతున్నారు. అలాగే నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో కంప్యూటర్లు మరమ్మతులకు గురయ్యాయి. ప్రధానంగా అధిక కేజీబీవీల్లో సీసీ కెమెరాలు సరిగా పని చేయకపోవడంతో విద్యార్థినుల భద్రత గాలిలో దీపంలా మారింది.

● కాస్మెటిక్స్ ఏవీ!?

2004లో కేజీబీవీల ఏర్పాటుకు బీజం పడగా 2011 నాటికి అన్ని వసతులతో భవనాలు పూర్తయి పూర్తిస్థాయిలో తరగతులు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి 2016 వరకు 5-10 తరగతుల విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.100 చొప్పున నెలవారీగా కాస్మెటిక్ చార్జీలు అందజేసేవారు. ఈ నగదుతోనే బాలికలకు తమకు అవసరమైన సబ్బులు, నూనె, పౌడర్ వంటివి కొనుగోలు చేసుకునేవారు. 2016 నుంచి నగదు ఇవ్వకుండా దువ్వెన, బ్రష్, నూనె, పౌడర్, సబ్బుతో కూడిన కిట్లను ప్రతి మూడు నెలలకోసారి అందజేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. ప్రతి మూడు నెలలకోసారి ఇస్తున్న కిట్లను ప్రతి నెలా ఇస్తామని చెప్పిన వైసీపీ పాలకులు మూడేళ్ల నుంచి మంగళం పాడేశారు. దీంతో తమకు అవసరమైన వస్తువులను ఇళ్ల నుంచే తెచ్చుకుంటున్నారు. మరోవైపు దుప్పట్లు కూడా మంజూరు చేయకపోవడంతో ఇన్నాళ్లు చలికి వణికిపోతూ అవస్థలు పడ్డారు. గత మూడేళ్లకుపైగా ట్రంకుపెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు కూడా సరఫరా చేయడం లేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కేజీబీవీలు కష్టాల లోగిళ్లలో కొట్టుమిట్టాడుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలోని పాలకులు, ఉన్నతాధికారులు కస్తూరిబా విద్యాలయాలపై దృష్టి సారించి బాలికా విద్యను పరిరక్షించడంతోపాటు విద్యార్థినులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

● **లింగసముద్రం:** స్థానిక కేజీబీవీలో 1-10వ తరగతి వరకు 200 మంది, ఇంటర్ 43 మంది ఉన్నారు. వారికి తరగతి, వసతి గృహంలో గదులు చాలక అవస్థలు పడుతున్నారు. పదేళ్ల క్రితం వసతిగృహం కోసం భవనంపై అంతస్తులో నాలుగు గదుల నిర్మాణ పనులు ప్రారంభించారు. నిధులు మంజూరుకాకపోవడంతో పనులు ఆగిపోయాయి. అలాగే నాడు-నేడు రెండో విడత కింద రూ.90 లక్షలతో ఇంటర్ తరగతి గదులు, వసతి గృహం పనులు ప్రారంభమయ్యాయి. సుమారు రూ.40 లక్షల విలువైన పనులు జరగ్గా ఆ తర్వాత నిధులు రాకపోవడంతో ఆగిపోయాయి. ఇక విద్యాలయంలో ఉన్న రెండు మంచినీటి బోర్లలో ఒకటి మరమ్మతుకు గురైంది. ఉన్న ఒక్క బోరు మరమ్మతుకు గురైతే తమకు నీటి కష్టాలేనని విద్యార్థినులు ఆవేదన చెందుతున్నారు.

● **ఏఎస్ పేట:** స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆహారం నాణ్యతగా లేకపోవడంతో విద్యార్థినులు సరిగా తినడంలేదు. ఇక్కడ నెలకొన్న సమస్యలు వెలుగులోకి రానీయకుండా అధికారులు జాగ్రత్త పడుతున్నారు.

● **ఉదయగిరి:** కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఆరేళ్లుగా దుప్పట్లు పంపిణీ చేయకపోవడంతో విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. దుత్తలూరు మండలం నందిపాడు, సీతారామపురంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలను ఆంధ్రజ్యోతి విజిట్ చేసింది. నందిపాడు కేజీబీవీలో 260 మంది విద్యార్థినులు ఉన్నారు. 200 మీటర్ల మేర ప్రహరీగోడ నిర్మాణం నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● **కొండాపురం:** స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు 261 మంది విద్యార్థినులు ఉన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. విద్యుత్ కోతల నుంచి ఉపశమనానికి జనరేటర్‌ను ఏర్పాటు చేయాలి. రూ.95లక్షలతో మంజూరైన 8 అదనపు తరగతి గదుల్లో నాలుగింటి నిర్మానం దాదాపుగా పూర్తయింది. మరో 4 గదుల నిర్మాణం జరగాల్సి ఉంది.

● **కలిగిరి:** ఇక్కడున్న విద్యాలయంలో తరగతి గదుల కొరత ఉండటంతో ఇంటర్ తరగతులు డార్మెటరీ రూంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుప్రియ తెలిపారు. విద్యార్థినుల స్టైఫండ్ విడుదల కాలేదు. అలాగే ట్రంకు పెట్టెలు, దుప్పట్ల కొరత ఉంది.

● **వలేటివారిపాలెం:** జమీన్ ఉప్పలపాడు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 6 నుంచి ఇంటర్ వరకు 250 మంది విద్యార్థినులు ఉన్నారు. దుప్పట్లు, బెడ్‌షీట్లు, ప్లేట్లు, గ్లాసులు, పరుపులు, ట్రంక్‌పెట్టెలు బాలికలు ఇళ్ల నుంచే తెచ్చుకుంటున్నారు. భద్రత కోసం పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు, పాఠశాల ప్రాంగణంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయలేదు. 12ఏళ్ల కిందట విద్యాలయానికి మంజూరు చేసిన కంప్యూటర్లు చెడిపోవడంతో కంప్యూటర్ విద్య అందడంలేదు. ప్రస్తుతం ఉన్న వంటగదితోపాటు మరో గది అవసరం ఉంది. వంటమనిషి, నైట్ వాచ్‌మన్, వార్డెన్ తదితర సిబ్బంది కొరత ఉంది. నేషనల్‌హైవే రోడ్డు ఎత్తు పెరగడంతో ఆకతాయిలు సులభంగా ప్రహరీ దూకి విద్యాలయంలోకి వచ్చే అవకాశం ఉంది.



వలేటివారిపాలెం : కేజీబీవీలో భోజనం చేస్తున్న విద్యార్థినులు

రైతన్న పాలిట శనిగ!

- దిగుబడి వచ్చినా ధర పతనం
- క్వింటం రూ.5,500లోపే!
- గిట్టుబాటుకాని 'మద్దతు' ధర.. ఆపై నిబంధనల కొర్రీ
- దళారులకే అమ్ముకుంటున్న కర్షకులు

దుత్తలూరు (ఉదయగిరి), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఈ ఏడాది రైతులను కష్టాలు వెంటాడుతున్నాయి. తుఫాన్ ప్రభావం, అదునులో వర్షాల కారణంగా రబీ సీజన్‌లో సకాలంలో పంటలు సాగు చేయలేకపోయారు. కాస్త ఆలస్యంగా శనగను సాగు చేసిన రైతన్న తెగుళ్ల నుంచి గట్టెక్కి ఆశాజకంగా దిగుబడులు వచ్చినా ధరలు దిగజారడంతో ఆందోళన నెలకొంది.

● తగ్గిన సాగు విస్తీర్ణం

మూడేళ్లుగా శనగ పంటకు ఆశించిన ధర లేకపోవడంతో ఈ ఏడాది అధికంగా పొగాకు, ఇతరత్రా పంటల వైపు రైతులు మొగ్గుచూపారు. గతేడాది జిల్లాలో 14,858 ఎకరాల్లో శనగ సాగు చేయగా, ఈ ఏడాది 9,530 ఎకరాల్లోనే సాగు చేశారు. ప్రధానంగా పొదలకూరు, చేజర్ల, అనంతసాగరం, ఏఎస్‌పేట, కలిగిరి, వింజమూరు, కొండాపురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లో సాగు చేశారు. ప్రస్తుతం శనగ పంట నూర్పిళ్లు జోరుగా సాగుతున్నాయి.

● దిగజారిన ధర

ఏడాదికేడాది శనగ ధరలు దిగజారుతున్నాయి. 2023లో క్వింటం రూ.4,500, 2024లో స్వల్పంగా పెరిగి రూ.6,200లకు చేరింది. ప్రస్తుతం క్వింటం రూ.5000 నుంచి 5,500 పలుకుతోంది. గతేడాది ప్రభుత్వ మద్దతు ధర క్వింటం రూ.5,440 చొప్పున రైతుల నుంచి కొనుగోలు చేశారు. ఈ ఏడాది రూ.5,650 ధర నిర్ణయించినట్లు వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు. అయితే, పంట కొనుగోళ్లలో నిబంధనలు పాటిస్తుండడం, నగదు చెల్లింపులు ఆలస్యమవుతుండడం, బహిరంగ మార్కెట్, ప్రభుత్వ మద్దతు ధరకు పెద్ద వ్యత్యాసం లేకపోవడంతో రైతులు దళారులకు విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం మద్దతు ధర పెంచి మార్కెట్ ఫెడ్, రైతుసేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి ఆదుకోవాలని శనగలు సాగుచేసిన రైతులు కోరుతున్నారు.



బస్తాల్లోకి శనగలను నింపుతున్న రైతులు

ఉన్నతాధికారులకు నివేదించాం

జిల్లాలో అన్ని మండలాల్లో సాగు చేసిన శనగ పంట దిగుబడులను ఆర్ఎస్‌కే, మార్కెఫెడ్‌ల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు నివేదించాం. వారి నుంచి ఆదేశాలు రాగానే రైతుల నుంచి శనగలను కొనుగోలు చేస్తాం.

- సత్యవాణి, జిల్లా వ్యవసాయాధికారి

15 రోజుల్లో అయ్యవారిపల్లి భూ సమస్యకు పరిష్కారం

వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లిలో రికార్డుల్లేని 6500 ఎకరాల ప్రభుత్వ భూమి సమస్య పరిష్కారానికి 15 రోజుల్లో చర్యలు తీసుకోనున్నట్లు సబ్ కలెక్టరు పేర్కొన్నారు. అయ్యవారిపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.118, 4లలో ఎఫ్ఎంబీ, ఎఫ్ఎల్ఆర్‌లకు భారీ వ్యత్యాసం ఉండటం, 6500 ఎకరాల భూమికి హక్కుదారులెవరో తెలీకుండా రికార్డులు ఉండటంతో ఆక్రమణలు జరుగుతున్న వైనంపై ఈ నెల 2న ఆంధ్రజ్యోతిలో 'ఆ భూమి మాది కాదు.. అబ్బే మాదీ కాదు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఆమె మాట్లాడారు. ఆ రెండు సర్వే నెంబర్లు రెవెన్యూ ఫారెస్టుగా నమోదు చేసి ఉన్నారని అందువల్ల రికార్డులు పరిశీలించాల్సి ఉందన్నారు. జాయింట్ సర్వే నిర్వహించి, ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

గర్భకండ్రిక భూ సమస్యలపై గ్రామసభలు

- 7, 8 తేదీల్లో నిర్వహణ : సబ్‌కలెక్టర్

కందుకూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న గర్భకండ్రిక భూముల సమస్య పరిష్కారానికి త్వరలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు కందుకూరు సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ భూముల సమస్యపై ఇటీవల కందుకూరుకు వచ్చిన సీఎం చంద్రబాబుకు రైతులు విన్నవించారని, సమస్య పరిష్కారానికి సీసీఎల్ఏ నుంచి కూడా ఆదేశాలు వచ్చాయని తెలిపారు. అయితే గర్భకండ్రిక భూముల క్లాసిఫికేషన్ పరిశీలించగా అవి ప్రైవేటు భూములేనని నిర్ధారణ అయిందన్నారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న రైతులకు మ్యూటేషన్లు జరగకుండా క్రయవిక్రయాలు చేసుకునేందుకు అవకాశం లేకుండా ఉన్న ఈ భూములపై క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా హక్కులు కల్పించేందుకు గతంలోనే నోటిఫికేషన్ జారీచేసి ఉన్నారని గుర్తు చేశారు. సీసీఎల్ఏ నుంచి కూడా ఎలాంటి అభ్యంతరాలు లేనందున తక్షణం ఆ ప్రక్రియను పూర్తిచేయనున్నట్లు చెప్పారు. కందుకూరు ప్రాంతంలో గర్భకండ్రిక భూములున్న అన్ని గ్రామాల్లో రానున్న శుక్ర, శనివారాల్లో గ్రామసభలు నిర్వహించి, రైతుల వద్ద ఉన్న ఆధారాలు, అర్జీలు స్వీకరించనున్నట్లు చెప్పారు. తదనుగుణంగా క్షేత్రపరిశీలన ద్వారా త్వరలోనే ఆయా రైతులకు సర్వహక్కులు సంక్రమించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- నెరవేరని మంత్రి మనోహర్ హామీ
- రవాణా, హమాలీ చార్జీల కోసం రైతుల ఎదురుచూపు
- రెండేళ్లయినా లెక్క తేల్చని అధికారులు

10 రోజులైంది..

పైసలేవీ!?

'గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులు రవాణా ఖర్చులు రూ.1.4 కోట్లు ఇవ్వాలని జేసీ చెప్పారు. సోమవారానికల్లా (24వ తేదీ) రైతుల ఖాతాల్లో ఆ నగదు జమ అయ్యేలా చూస్తా'

- గత నెల 22వ తేదీన సంగంలో పర్యటించిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు ఇచ్చిన హామీ ఇది.





నెల్లూరు (హరనాథపురం), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రెండేళ్ల క్రితం ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు ఇవ్వాల్సిన రవాణా చార్జీల చెల్లింపుల్లో పౌరసరఫరాల సంస్థ తీవ్ర జాప్యం చేస్తోంది. అసలు చార్జీలు చెల్లిస్తారో లేదోనన్న ఆందోళన రైతుల్లో నెలకొంది. జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కూడా హమాలీ చార్జీల చెల్లింపుల్లో నిర్లక్ష్యం వహిస్తోంది. గత నెల 22న జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు రవాణా చార్జీలను వెంటనే చెల్లించాలని జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారులను ఆదేశించారు. అయితే, ఇప్పటికి పది రోజులు గడుస్తున్నా అధికారుల్లో చలనం లేదు. కాగా, 2021 -22 ధాన్యం సేకరణ లెక్కలను మాత్రం బయటకు తీస్తున్నారు. అయితే రైతులకు చెల్లించాల్సిన రవాణా చార్జీల వివరాలు అధికారులు వద్ద లేవనేది సమాచారం. ప్రైవేటు రవాణా వారిని కూడా ఆ ఏడాది ధాన్యం సేకరణకు పౌర సరఫరాల సంస్థ వినియోగించినట్లు తెలుస్తోంది. వారికి కూడా సుమారు రూ.3కోట్ల వరకు చెల్లించాల్సి ఉన్నట్లు సమాచారం. మొత్తం రూ.6 కోట్ల వరకు రవాణా చార్జీలు చెల్లించాల్సి ఉంది. కానీ, లెక్కలు కూడా మాయం చేసి వివరాల సేకరణలో అధికారులు జాప్యం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో అవినీతి కుంభకోణం వెలుగులోకి రావడంతో పలువురు సస్పెండైనానా వారిలో మార్పు లేదు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి తమకు రావాల్సిన రవాణా, హమాలీ చార్జీలను చెల్లించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

కేంద్రీకృత చెల్లింపులు చేస్తాం

2021-22లో ధాన్యం సేకరణకు సంబంధించి రవాణా చార్జీలను రైతులకు చెల్లించాల్సి ఉంది. వారికి కేంద్రీకృత చెల్లింపులు ఉంటాయి. రవాణా చార్జీల కోసం క్లెయిమ్ చేసిన రైతులకు, వారి వివరాలను రిజిస్టర్ చేస్తున్నాం. చెల్లింపుల వివరాల లెక్కలు తయారు చేస్తున్నాం. త్వరలో చెల్లింపులు జరుగును.

- ఓ. అర్జున్‌రావు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్

న్యూస్ బాక్స్

నేడు, రేపు వ్యవసాయ విద్యుత్‌కు అంతరాయం

లింగసముద్రం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండల రైతులకు బుధ, గురువారాల్లో వ్యవసాయానికి ఇచ్చే 9గంటల విద్యుత్ సరఫరాలో రెండురోజులు అంతరాయం కలుగుతుందని మంగళవారం ట్రాన్స్‌కో ఏఈ షేక్ ఫిరోజ్ తెలిపారు. కందుకూరులోని 220కేవీకే సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులతో జరుగుతున్నందున ఉదయం 9గంటల పాటు ఇచ్చే విద్యుత్‌ను రెండు విడతలుగా సరఫరా చేస్తామన్నారు. అందులో పగలు 5గంటలు, మిగిలిన 4గంటలు రాత్రి ఇస్తామన్నారు.

తలసేమియా బాధితులకు అండగా ఉంటాం

● రెడ్‌క్రాస్ సెంటర్ నిర్వహణాధికారి రమ్య



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రమ్య

కావలి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తలసేమియా వ్యాధిబాధితులకు రెడ్‌క్రాస్ అండగా ఉంటుందని రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ నిర్వహణాధికారి రమ్య తెలిపారు. వెంగళరావునగర్ అర్బన్‌హెల్త్ సెంటర్‌లో మంగళవారం ఆశాదినోత్సవం సందర్భంగా ఈ వ్యాధిపై సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. పుట్టుకతో వచ్చే జన్యుపరమైన లోపం ఇది అని చెప్పారు. ఈ వ్యాధి ఉన్న పిల్లలకు బోన్మారో నుంచి రక్తం ఉత్పత్తి కాదని వారి ప్రాణాలు కాపాడాలంటే తరచూ రక్తం ఎక్కించాలన్నారు. సామాజిక ఆరోగ్య అధికారులు, కార్యకర్తలు తమ పరిధిలో రక్త హీనత ఉన్న పిల్లలను కనిపెట్టి రెడ్‌క్రాస్‌కు సమాచారం ఇస్తే వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ప్రతినెలా రక్తం ఎక్కించటంతో పాటు బలవర్ధక ఆహారం ఉచితంగా అందజేస్తామన్నారు.కార్యక్రమంలో రెడ్‌క్రాస్ తలసేమియా ఆసుపత్రి కన్వీనర్ హరినారపరెడ్డి, సభ్యులు కల్లయ్య, అర్బన్‌హెల్త్ సెంటర్ల వైద్యాధికారులు మేఘనాద్, ఫరూక్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితుడికి చేయూత


నిత్యావసరాలు వితరణ అందిస్తున్న ప్రసాదరావు తదితరులు

కావలి టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి విశ్రాంత అధ్యాపకుడు మంగళవారం నిత్యావసర సరుకులు వితరణ అందించారు. పట్టణ రైల్వేస్టేషన్ సమీపంలోని వడ్డిపాలెం కనకదుర్గా అమ్మవారి ఆలయం పక్కన ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న విశ్రాంత అధ్యాపకుడు ప్రసాదరావు మంగళవారం నిత్యావర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షుడు ఖాదర్‌బాష, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్‌బాబు, సురేంద్ర, ఘనీబాష తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలపై అవగాహన

లింగసముద్రం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆశావర్కర్లకు సలహాలు ఇవ్వాలని మండల వైద్యాధికారి రమేష్ ఆదేశించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఆశా డేలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఇంటింటికీ జరుగుతున్న క్యాన్సర్ సర్వేను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. రొటీన్ ఇమ్యూనైజేషన్ యాక్షన్ ప్లాన్‌ను రెండురోజుల్లో పూర్తి చేసి ఇవ్వాలన్నారు. హైరిస్క్ గర్భవతిని ముందుగా గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు అనూరాధ, సీహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్‌వైజర్ కుమారి ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పనిఒత్తిడిలో అనారోగ్యాన్ని కొనితెచ్చుకోవద్దు


అవగాహన కల్పిస్తున్న రమేష్

కలిగిరి, మార్చి4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడితో అనారోగ్యాన్ని కొని తెచ్చుకోకూడదని నిజాం ఇన్స్టిట్యూషన్‌కు చెందిన ఫిజియో థెరపిస్ట్ రమేష్ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. విధుల్లో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, చిన్నపాటి అనారోగ్య సమస్యలను ఎలా జయించాలి అనే విధానంపై సూచనలిచ్చారు. ఉరుకుల పరుగులతో విధులు నిర్వహించాలంటే ఏకాగ్రత అవసరమన్నారు. అనంతరం హీట్ థెరపీ పరికాల విధానానికి సంబంధించి మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రత్యూష, మండల విస్తరణాధికారి వెలుగోటి మధు పాల్గొన్నారు.

ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు

● అధికారుల ఆర్భాటం తప్ప పట్టించుకునే వారేరీ ?

● ఇప్పటికీ ప్రారంభం కాని ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్లు


ఆర్బీకేలో ఉన్న తేమ శాతం కొలిచే పరికరాలు


వరి కోస్తున్న వరికోత మిషన్

బిట్రగుంట, మార్చి 4(ఆంధ్ర జ్యోతి):బోగోలు మండలంలో వ్యవ సాయ అధికారుల లెక్కల ప్రకారం 15,500ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. అందులో ఇప్పటికే సుమారు 7వేల ఎకరాల వరకు వరి కోతలు ముగిశాయి. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ సూచనల మేరకు అధికారులు మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల జాబితా విడుదల చేసి నాలురోజులు అవుతుంది. ఇప్పటివరకు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో తక్కువ ధరకైనా రైతులు ధాన్యాని దళారులకు అమ్ముకుంటున్నారు. అధిక వర్షాలతో రైతులు అనుకున్నంతగా పంట దిగుబడి రాకపోవడంతో పాటు ధాన్యం ధర పూర్తిగా పడిపోయిందని అన్నదాతలు వాపోతున్నారు.

పడమర పల్లెల్లో ముగిసిన కోతలు

మండలంలోని పడమర పల్లెలో దాదాపుగా వరి కోతలు ముగిశాయి. తూర్పు ప్రాంతంలో ముందుగా వేసిన పంటలు దాదాపు కోతలు జరుగుతున్నాయి. వర్షాలకు వెనుక చిక్కి వేసిన వరి పంటలు 3వేల ఎకరాలు మాత్రమే ఉన్నట్లు రైతులు చర్చించు కుంటున్నారు. రెండు రోజుల్లోనే 5వేల ఎకరాలకు పైగా వరి కోతలు జరుగుతాయని రైతుల అంచనా వేస్తున్నారు. పంటలు పూర్తిగా కోతలు జరిగిన అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎవరి కోసం ప్రారంభిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. నిమ్మకు నీరెక్కినట్లు అధికారులు వ్యవహరిస్తుంటే నేతలకు రైతుల గోడు పట్టటం లేదన్న మాటలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాంభించకపోతే చిన్నకారు రైతులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతు బాలచంద్ర తెలిపారు.

తేమశాతం కొలిచే మిషన్లు సిద్ధం

ధాన్యం కొనుగోలు ప్రాంభించేందుకు తేమ శాతం కొలిచే మిషన్లను సిద్ధం చేశాం. వాటిలో ఐదు స్వల్ప మరమ్మతులకు చేయాల్సి ఉంది. మూడు మిషన్లు మాత్రం పని చేస్తున్నాయి.

- విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి, బిట్రగుంట

సచివాలయాల ప్రారంభం ఎప్పుడో...?

● అద్దె భవనాల్లో సిబ్బంది విధుల నిర్వహణ



ప్రారంభానికి నోచుకోని అంకభూపాలపురం సచివాలయం

వలేటివారిపాలెం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంక భూపాలపురం, అయ్యవారిపల్లె గ్రామాల్లోని సచివాలయ భవన నిర్మాణ పనులు పూర్తయి రెండేళ్లయినా నేటికీ ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఈ సమస్యతో సచివాలయ సిబ్బంది అద్దె గదుల్లో అరకొర అసౌకర్యాల మధ్య కాలం వెల్ల దీస్తున్నారు. ఇరుకు గదుల్లో కంప్యూటర్లు తదితర సామగ్రి పెట్టుకునేందుకు వీలు లేకుండా పోయింది. అంకభూపాలపురం పాత పంచాయతీ భవనంలో ఇరుకు గదుల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో సుమారు రూ.90లక్షలతో సచివాలయ భవనాలను నిర్మించినా నిరుపయోగంగా ఉన్నాయి. రెండేళ్ల నుంచి ప్రైవేట్ భవనానికి ప్రభుత్వం అద్దె చెల్లిస్తుంది. అధికారుల నిర్లక్ష్యంతో లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి ఈ సచివాలయ భవనాలను ప్రారంభించాలని సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు కోరుతున్నారు.

ఆ వీఆర్వో విధులకు రాడు.. సెలవు పెట్టడు!

● అధికారులతో సహా ఎవరి ఫోనూ ఎత్తడు!


కావలి పట్టణంలోని 21వ సచివాలయ భవనం

కావలి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 28వ వార్డులోని 21వ సచివాలయ వీఆర్వో మల్లికార్జున విధి నిర్వహణ ఎవరికీ అంతు పట్టడం లేదు. ఆయన విధులకు సక్రమంగా రాడు.. అలాగని సెలవు పెట్టడు.. ఎక్కడున్నాడు.. ఎప్పుడు వస్తాడో తెలుసుకుందామంటే ఫోన్ లిఫ్ట్ చేయడు. చేసేదిలేక 21వ సచివాలయ పరిధిలోని ప్రజలు పలు సర్టిఫికెట్ల కోసం సచివాలయానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌ను కలిస్తే ఆయన మా ఫోన్ కూడా ఎత్తటం లేదని, అందుకే ఆయనపై చర్యలు తీసుకునేందుకు కూడా మాకు అవకాశం లేదని చెపుతున్నారు.

సచివాలయాలకు ముందు..

● పట్టణంలోని సచివాలయాలు పెట్టక ముందు ఐదారుగురు వీర్వోలుండగా వారు ఎప్పుడూ తహసీల్దార్ కార్యాలయంలో ఎవరోఒకరు ప్రజలకు అందుబాటులో ఉండేవారు. ప్రస్తుతం 28సచివాలయాలుండగా ప్రతి సచివాలయానికి ఒకరు చొప్పున 28 మంది వీఆర్వోలు ఉన్నారు. వారిలో కొందరు సచివాల యాల సమయంలో నియామక మైన వారు కాగా మగిలిన వారు అంత కు మునుపు తహసీల్దార్ కార్యాల యాల పరిధిలో పనిచేసే వారు. తహసీల్దార్ కార్యాల యంలో పనిచేసే వారు తహసీల్దార్ల పర్యవేక్షణలో ఉంటు న్నందున వారు సక్రమంగా సచివాలయాలకు రాకపోవటంతో పనులు కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సచివాయాలలో పస నిచేసే వారందరు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్డీవోకు ఫిర్యాదు చేశాం

అల్లూరు నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన అతను 10రోజులుగా కన్పించడం లేద న్నారు. ఈ మేరకు ఆర్డీవోకు ఫిర్యాదు చేశామన్నారు.

● బి.శ్రావణ్‌కుమార్, మండల తహసీల్దారు కావలి

విద్యుత్ స్తంభంపై చెలరేగిన మంటలు


విద్యుత్ స్తంభంపై మంటలు ఆర్పేందుకు నీరు వదులుతున్న ఫైర్ సిబ్బంది

కావలి, మార్చి4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఇందిరానగర్‌లో మంగళవారం విద్యుత్ స్తంభానికి విచ్చలవిడిగా కట్టిన కేబుల్ వైర్లుకు మంటలు అలుముకుని కేబుల్ వైర్లు కాలిపోయాయి. ఈ వి షయాన్ని ఆ ప్రాంతంలో ఇంటికి వెళ్లుతున్న ఒక విశ్రాంత విద్యుత్ ఉద్యోగి గుర్తించి వెంటనే విద్యుత్ ఏఈ వసంతరావుకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఆయన విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఫైర్‌స్టేషన్ ఎస్ఐ తోపాటు వారి సిబ్బందితో వచ్చి వచ్చి మంటలను ఆర్పారు. స్తంభం కింద ఉన్న చె త్తను తగులపెట్టడానికి ఎవరో నిప్పు పెట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చర్చిం చుకున్నారు. పట్టణంలో అనేక చోట్ల విద్యుత్ స్తంభాలు సిబ్బంది ఎక్కేందుకు కూడా వీలు లేకుండా కేబుల్ వైర్లు ఎవరి ఇష్టానుసారం వారు కట్టి ఉన్నారని అత్యవసర సమయంలో స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేయాలంటే ఇబ్బందిగా ఉందని ఏఈ వసంతరావు తెలిపారు.

ఎస్సీ కాలనీ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్న రైతులు

● సమస్య పరిష్కారానికి సబ్ కలెక్టరుకు వినతి


సబ్ కలెక్టరుకు వినతిపత్రం అందజేస్తున్న నూకవరం ఎస్సీకాలనీ వాసులు

కందుకూరు, మార్చి 4(ఆంధ్రజ్యోతి): వలేటివారిపాలెం మండలం నూకవరం ఎస్సీ కాలనీకి 167బీ జాతీయ రహదారి నుంచి ఉన్న రోడ్డు నిర్మాణం చేపట్టకుండా రైతులు అడ్డగించటంతో మాకు న్యాయం చేయాలని కాలనీవాసులు మంగళవారం సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం జాతీయ రహదారిగా విస్తరణ జరిగినా కందుకూరు - పామూరు రోడ్డు ఆర్ అండ్‌బీ రోడ్డుగా ఉన్నప్పటినుంచి ఈ రహదారి నుంచి నూకవరం ఎస్సీ కాలనీకి లింకురోడ్డు ఉంది. ప్రస్తుతం ఆ రహదారిని అభివృద్ధి చేసి అప్రోచ్ నిర్మించేందుకు ఎన్‌హెచ్ అధికారులు ప్రయత్నించగా ఇంటూరి చెంచమ్మ, ఆమె కుమారుడు లక్ష్మీనరసిం హ్మంలు అడ్డగించి ఇది మా పట్టాభూమి అని ఇక్కడ రోడ్డు వేయటానికి లేదని ప నులను నిలిపివేయించారని వారు వినతిలో పేర్కొన్నారు. ఎంతోకాలంగా రోడ్డు ఉ న్నది కదా అని కాలనీవాసులు ప్రశ్నించినా వారు ససేమిరా అని పనులను అడ్డగించటంతో వారంతా సబ్ కలెక్టరును కలిసి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. బుధవారం సర్వే నిర్వహించి తగుచర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టరు వా రికి హామీ ఇవ్వడంతో వారు తిరిగి వెళ్లారు. సబ్ కలెక్టరును కలిసిన వారిలో బద్ధిపూడి శిఖామణి, నరసింహ్మం, ఏసేబు, ఆనందరావు, ఇసాక్, శిరోమణి, సుధాకర్ తదితరులున్నారు.

శిథిల భవనాలతో ప్రమాదం

వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్, మాలకొండ, పెద అమ్మపాలెం, గరుకుపాలెం, వలేటివారిపాలెం గ్రామాల్లోని ఎంపీపీ స్కూల్ భవనాలు శిథిలావస్థలకు చేరి కూలే దశలో ఉన్నాయి. వీటితో విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని పిల్లల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను ఎన్నిసార్లు విద్యాధికారులకు చెప్పినా వారు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.


వలేటివారిపాలెంలోని టీచర్ ట్రైనింగ్ సెంటర్ భవనం


గాంధీనగర్‌లోని ఎంపీపీ స్కూల్ భవనం

జీవో నెంబరు 30ని సద్వినియోగం చేసుకోండి

● సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజ

కందుకూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని గృహాలు నిర్మించుకున్న వారికి 150 గజాల వరకు ఉచితంగా, ఆపై విస్తీర్ణం ఉంటే నామమాత్రపు విలువ వసూలు చేసి క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం జీఓ నెంబర్ 30 విడుదల చేసిందని, అర్హత కలిగిన ప్రతిఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజ కోరారు. అయితే ఆక్రమిత నిర్మాణాలు చేసిన వారు ఆ స్థలంలో 2019కి ముందు నుంచి నివసిస్తున్నట్లు ఆధారాలు ఉండాలన్నారు. కరెంటు కనెక్షన్, నీటి కనెక్షన్, ఇంటిపన్ను లాంటి ఏ ఆధారం ఉన్నా క్రమబద్ధీకరణకు అవకాశం ఉంటుందన్నారు. 150 గజాలకు మించిన స్థలంలో నిర్మాణం చేసుకుని ఉంటే ఎంత విస్తీర్ణంకు ఎంత చెల్లించాల్సి ఉంటుందనే వివరాలన్నీ సంబంధిత వీఆర్‌ఓల వద్ద అందుబాటులో ఉన్నాయని, మీ గ్రామ సచివాలయంలో పరిశీలన చేసుకుని దరఖాస్తు చేసుకోవాలన్నారు. రోడ్లు, డొంకలు, వాగులు, కుంటలు, చెరువులకు సంబంధించిన భూముల్లో అక్రమిత నిర్మాణాలు చేసిఉంటే క్రమబద్ధీకరించటం సాధ్యంకాదన్నారు. అభ్యంతరంలేని ప్రభుత్వభూముల్లో ఉన్న నిర్మాణాలన్నింటినీ క్రమబద్ధీకరించటం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రతిభా విద్యార్థులకు ఎన్ఆర్ఐ ప్రోత్సాహకం


ప్రతిభా విద్యార్థులకు నగదు అందజేస్తున్న ఎన్ఆర్ఐ పార్థసారథి

లింగసముద్రం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): చదువులో ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని లింగసము ద్రంకు చెందిన పూర్వ విద్యార్థి, ఎన్ఆర్ఐ కదిరి పార్థసారథి తెలిపారు. మంగళవారం స్థానిక కేఆర్ జడ్పీ హైస్కూల్‌లో నీలకంఠశాస్త్రి మెమోరియల్ తరఫున ప్రతిభ విద్యార్థులకు నగదుతో పాటు బహుమతులు అందజేసి మాట్లాడారు. గత 25ఏళ్లుగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను హెచ్ఎం మాధవరావు, ఉపాధ్యాయులు అభినందించారు. హైస్కూల్‌లోని 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి రూ.39వేలు, 10వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన కిషోర్‌కు రూ.7500లు, ద్వితీయస్థానం నవ్యశ్రీకి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సూర్యప్రకాశరావు, చైర్మన్ వెంకట రమేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

● కావలి ఆర్డీవో సన్నీ వంశీక్రిష్ణ


రీసర్వే వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ

జలదంకి, మార్చి4 (ఆంధ్రజ్యోతి):వరిసాగు చేసిన రైతులు మద్దతు ధర వచ్చేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కావలి ఆర్డీవో సన్నీ వంశీక్రిష్ణ తెలిపారు. మంగళవారం జలదంకిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ధాన్యం తేమశాతంను యంత్రంతో పరిశీలించారు. బహిరంగ మార్కెటులో మద్దతు ధర కంటే తక్కువ ధర ఉంటే అమ్ముకోవచ్చన్నారు. అనంతరం ఆర్డీవో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రీసర్వే జరుగుతున్న చామదల గ్రామంపై సర్వే సిబ్బందితో సమీక్ష చేపట్టారు. రీసర్వే పకడ్బందీగా లోటుపాట్లు లేకుండా భూ యజమానులు మెచ్చేలా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఎంతశాతం రీసర్వే పూర్తి చేశారని సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాలలో ఆర్డీవో వెంట తహసీల్దార్ ప్రమీల, వ్యవసాయ అధికారిణి శైలజ, సర్వేయర్ శోభన్ తదితరులు ఉన్నారు.

సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తేవాలి


కొండాపురం: చెత్తను సేకరిస్తున్న గ్రీన్ అంబాసిడర్లు

కావలి రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి):ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసి ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలను ఉపయోగంలోకి తీసుకరావాలని ఎమ్పీడీవో శ్రీదేవి తెలిపారు. మంగళవారం మన్నంగిదిన్నెలో చెత్త సంపద తయారీపై గుడ్లూరు మండల పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులతో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సర్పంచ్ ఈవోపీఆర్డీ సమద్, కార్యదర్శి గీత, హరిత రాయబారులు, తదితరులు పాల్గొన్నారు.

● కొండాపురం, (ఆంధ్రజ్యోతి): తడి, పొడి చెత్త సేకరణపై అన్ని పంచాయతీలకు చెందిన గ్రీన్ అంబాసిడర్లకు మంగళవారం ఈవోపీఆర్‌డీ ఎమ్.వి.నారాయణరావు గొట్టిగుండాల చెత్త సంపద తయారీ కేంద్రంలో శిక్షణ ఇచ్చారు. ఇళ్ల నుండి చెత్త సేకరిచే విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చెత్తను సేకరించడంతోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు సంపదను రాబట్టే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

క్యూరింగ్, గ్రేడింగ్ సమయాల్లో మెలకువలు పాటించాలి

● వేలం కేంద్రం నిర్వాహణాధికారి చంద్రశేఖర్


మాట్లాడుతున్న చంద్రశేఖర్

వలేటివారిపాలెం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పొగాకు క్యూరింగ్, గ్రేడింగ్ సమయాల్లో రైతులు మెళకువలు పాటించాలని కందుకూరు 27వ వేలం కేంద్ర నిర్వాహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. పొగాకు క్షేత్ర దినోత్సవం సందర్భంగా శాఖవరంలో మంగళవారం నిర్వహించిన పొగాకు రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అడుగు ఆకులను వదిలేసి పక్కానికి వచ్చిన ఆకులనే రెలపాలని తెలిపారు. ఆకులు అల్లిక సమయం లో ఆకులను నేలమీద వేయకుండా టార్పాలిన్లపై వేసి అల్లాలని తెలిపారు. గ్రేడింగ్ సమయంలో పొగాకులో అన్యపదార్థాలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐటీసీ సంస్థ ప్రతినిధి వెంకటేశ్వరరావు, జీపీఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరం


పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సునీత

వలేటివారిపాలెం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి):మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే సరైన పోషకాలుండే ఆహారం తీసుకోవాలని సూపర్‌వైజర్ సునీత తెలిపారు. జాతీయ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కశవళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. కుల, మత, లింగ వయసుతో సంబంధం లేకుండా విటమిన్లు, ఖనిజాల ప్రొటీన్లు, కొవ్వులు, నీరు, కార్బొహైడ్రేట్ శరీరానికి అవసరం అన్నారు. కార్యక్రమంలో మ హిళా పోలీస్ శైలజారాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు గోవిందమ్మ, విజయమ్మ, మల్లిక సుజాత పాల్గొన్నారు.

అడుగడుగునా నిర్లక్ష్యం


వాహనాల రాకపోకలకు సిమెంట్ కాంక్రీట్ వేయకుండా నిర్మించిన డ్రైనేజీ

అల్లూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నార్తుమోపూరు గిరిజన కాలనీలో పాలకులు, అధికారుల నిర్లక్ష్యం అడుగడుగునా కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది. గతంలో ఒకసారి సిమెంటు రోడ్లు నిర్మాణం చేపట్టారు. గృహాలకు రోడ్లుకు దాదాపు ఒకటిన్నర అడుగులు ఎత్తు నిర్మించడంతో గృహాలు గుంతల్లోకెళ్లి పోయినట్టు మారిపోయాయి. అదే కాకుండా సిమెంటు రోడ్లు నిర్మించే క్రమంలో సైడ్ డ్రెయినేజీపైన ఎలాంటి బండలు, కాంక్రీట్ నిర్మాణం చేపట్టకపోవడంతో కాలనీవాసులు వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీలపై సిమెంటు కాంక్రీట్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

గరుడ గమనా

గోవిందా..!!

● వైభవంగా రంగనాథుడికి గరుడసేవ

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పాల్గుణ శుద్ధ పంచమి సందర్భంగా మంగళవారం రాత్రి నగరంలోని రంగనాయకులపేటలో తల్పగిరి రంగనాథస్వామికి గరుడసేవ, పేట ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. విశేష పుష్ప, విద్యుద్దీపాలం కరణలు, మంగళవాయిద్యాలతో స్వామి పేటలో ఊరేగారు. తమ చెంతకు వచ్చిన స్వామికి భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. కార్యక్రమాలను ఆలయ ఈవో ఆళ్ల శ్రీనివాసరెడ్డి, అర్చకులు, ధర్మకర్తలు, తదితరులు పర్యవేక్షించారు.



రైల్వేస్టేషన్లలో సమస్యలకు పరిష్కారం

● ఎంపీ వీపీఆర్ లేఖకు స్పందించిన రైల్వే జీఎం

నెల్లూరు, మార్చి 4(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిధిలోని రైల్వే స్టేషన్లలో నెల కొన్న సమస్యలపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాసిన లేఖకు, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణకుమార్ జైన్ స్పందించారు. సత్వరం సమస్యలు పరష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు రైల్వేస్టేషన్‌లో నీటి సమస్య తీవ్రంగా ఉంది. కావలి రైల్వే స్టేషన్ పరిధిలో చెత్త తరలింపు, వర్షాకాలంలో రూప్ లీకేజీలు, స్టేషన్‌లో ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలు లేకపోవడాన్ని ఎంపీ లేఖ ద్వారా దక్షిణ మధ్య రైల్వే జీఎం దృష్టికి తీసుకొచ్చారు. నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నత్తనడక సాగడం, స్టేషన్‌లో అపరిశుభ్ర వాతావరణం, సరైన మరుగుదొడ్ల వసతి లేకపోవడం, మనుబోలు రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు వసతుల కల్పనపై కూడా జీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ లేఖపై స్పందించిన జీఎం ఆయా రైల్వే స్టేషన్లలో యుద్ధప్రాతిపదికన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీకి తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఉత్తర్వులు కూడా జారీ చేశారు.

చంద్రశేఖరునికి చల్లగా..

● మూలస్థానేశ్వరుడికి వైభవంగా దవనోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని మూలస్థానేశ్వర ఆలయంలో శివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, రుద్రహోమాలు జరిగాయి. సాయంత్రం మూలవర్లకు పూలంగిసేవ, విశేష పూజలు, కుంభహారతుల అనంతరం భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరుడికి వైభవంగా దవనోత్సవం నిర్వహించారు. ఉభయకర్తలుగా పులిమి మల్లికార్జున్‌రెడ్డి, శిల్పారెడ్డి వ్యవహరించారు. ఈవో ఏవీ శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు. అలాగే మూలాపేట నీలకంఠేశ్వర ఆలయంలో ఉదయం విశేష పూజలు, తిరుచ్చి ఉత్సవం, సాయంత్రం కుంభహారతులు, రాత్రి దవనోత్సవం జరిగాయి.



పీఏసీఎస్‌లలో ఆన్‌లైన్ సేవలు

● జిల్లా కో-ఆపరేటివ్ అధికారి గుర్రప్ప

దుత్తలూరు(ఉదయగిరి), మార్చి 4(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో (పీఏసీఎస్) రికార్డుల కంప్యూటరీకరణ జరుగుతోందని, పూర్తికాగానే రైతులకు ఆన్‌లైన్‌లో నగదు లావాదేవీల సేవలందిస్తామని జిల్లా కో-ఆపరేటివ్ అధికారి బీ గుర్రప్ప పేర్కొన్నారు. మంగళవారం తొలి విడతగా కంప్యూటరీకరణ పనులు పూర్తి చేసుకున్న మండలంలోని నందిపాడు సొసైటీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీలోని ఆన్‌లైన్‌లో రైతుల వివరాలు, లావాదేవీలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 78 పీఏసీఎస్‌లో కంప్యూటరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. అందులో నాలుగు సొసైటీలో కంప్యూటరీకరణ పనులు పూర్తి కాగా, నందిపాడు సొసైటీలో ఆన్‌లైన్ సేవలు ప్రారంభించామన్నారు. మిగిలిన పీఏసీఎస్‌లలో కూడా కంప్యూటరీకరణ పనులు త్వరితగతిన పూర్తిచేసి రైతులకు ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈసందర్భంగా రైతుకు ఆన్‌లైన్ రశీదును అందజేయడంతోపాటు సన్మానించారు. అనంతరం జాతీయ కో-ఆపరేటివ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్సన్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి, సీసీవో నల్లబోతుల శ్రీనివాసులు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైతుకు ఆన్‌లైన్ రశీదు అందజేస్తున్న గుర్రప్ప

ఐదు జిల్లాల్లో 500 బృందాలకు శిక్షణ

ఉయ్యాల కృష్ణయ్య దాస్‌కు ఇప్పుడు ఏడు పదుల వయస్సు. ఈ యాభై ఏళ్లలో నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం, కడప, గుంటూరు జిల్లాల్లో సుమారు 400 గ్రామాల్లో 500 బృందాలకు పందరి భజనలో శిక్షణ ఇచ్చాడు. అయితే నేర్పినందుకు ఎక్కడా పైసా కూడా డిమాండ్ చేసిన సందర్భాల్లేవు. నేర్చుకొనేందుకు యువకులు ముందుకు వస్తే చాలు అక్కడకు వెళ్లి నేర్పేవారు. వారిచ్చే పాతికోపరకో తీసుకుంటాడు. ఈయన వద్ద శిక్షణ పొందిన పలువురు యువకులు నేడు పందరి భజన గురువులుగా రాణిస్తున్నారు.

● ప్రశంసలు, అవార్డులే సంపద

పందరి భజనకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైనా తిరుమల, తిరుపతి, శ్రీశైలం, శ్రీకాళహస్తి, విజయవాడ వంటి క్షేత్రాల్లో జరిగే బ్రహ్మోత్సవాల్లో బృందాలతో వెళ్లి ప్రదర్శనలు ఇస్తూ ప్రాచీన కళకు జీవం పోస్తున్నారు కృష్ణయ్య దాస్. ఈ క్రమంలో ఎంతోమంది ప్రముఖుల నుంచి ప్రశంసలు, అవార్డులు అందుకున్నారు. వీటన్నింటికంటే పందరి భజన కళను నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో పరిచయం చేయడంతోపాటు సంపూర్ణ ఆరోగ్యమే తనకు తృప్తినిస్తుందని ఆయన గొప్పగా చెబుతున్నారు.



నాటి కలెక్టర్ నుంచి సత్కారం అందుకుంటున్న దాస్

ఉయ్యాల గజ్జె కడితే..

ఉర్రూతలే!

● ఏడు పదుల వయసులోనూ కళకు జీవం

● గురువుగా వందల మందికి తర్ఫీదు

● ఎన్నో అవార్డులు, ప్రశంసలు

చూడ చక్కని పంచెకట్టు... నడుముకు కండువా.. కాళ్లకు గజ్జెలు కట్టి పందరిభజనలో దిగితే ఏడు పదుల వయసులోనూ ఆయన నవ యువకుడే. యాభై ఏళ్ల కిందట ఎంత ఉత్సాహమో.. నేటికీ అంతే!. పందరిపురంలో ఆయన అడుగు పడిందో ఆ తన్మయత్వంతో అందరూ ఓలలాడాల్సిందే. చేతిలో మైక్ తీసుకుని "ఇక ఎంత దూరమో.. ఎరుగానే పందరిపురం ఎంత దూరమో... శ్రీరంగడు ఉండే ఆ... పందరిపురం ఎంతదూరం మో.." అంటూ పాట పాడుతూ కులుకుతూ అడుగేస్తుంటే విన్న ప్రజలంతా ఇళ్లలో నుంచి పందరిపురానికి ఉరుకులమీద చేరుకోవాల్సిందే. పురాతన జానపద కళకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైనా, ప్రజల ఆదరణతో ప్రాచీన కళకు జీవం పోస్తున్నారు. ఉయ్యాల కృష్ణయ్యదాస్.

\- సంగం (ఆంధ్రజ్యోతి)



ఉయ్యాల కృష్ణయ్య దాస్

ఉయ్యాల కృష్ణయ్య దాస్ స్వగ్రామం సంగం. ఉయ్యాల వెంకయ్య, వెంకమ్మ తల్లిదండ్రులు. వీరిది వ్యవసాయ కుటుంబం. చదువు ప్రాథమిక విద్య. మేనమామలు వీధి భోగాతాలు వేసేవారు. పాఠశాలలకు వేసవి సెలవులప్పుడు వారితోపాటు కృష్ణయ్య దాస్ కూడా వెళ్లేవాడట. ఆవిధంగా కళలపై మక్కువ ఏర్పడిందాయనకు. ఈ క్రమంలో సంగం గ్రామానికి సమీపంలో ఉన్న తరుణవాయిలో చేజర్ల మండలం ఆదూరుపల్లికి చెందిన చీర్ల సుబ్బయ్య దాస్ ఆధ్వర్యంలో పందరి భజన అగ్నిగుండ మహోత్సవం జరుగుతుందని తెలిసి స్నేహితులతో కలిసి వెళ్లాడు. అప్పుడు కృష్ణయ్య దాస్ వయసు 11 ఏళ్లు. రాత్రి నుంచి తెల్లవారి వరకు అక్కడే ఉండి భజన చూశాడు. ఎంతో భక్తితో ఉల్లాసంగా సాగే పందరి భజన చూశాక తాను కూడా నేర్చుకోవాలని తలిచాడు. ఆ తరువాత అదే గురువు సంగంలో ఓ చిన్నారుల బృందానికి పందరి భజన నేర్పడం ప్రారంభించారు. ఆ బృందంలో ఉయ్యాల కృష్ణయ్య ఒకడు.

● 60 రోజుల్లో శిక్షణ పూర్తి

గ్రామంలో 30 మంది యువకులంతా 60 రోజుల్లో పందరి భజన, కోలాటం నేర్చుకుని అగ్నిగుండం మహోత్సవం వేశారు. ఆ బృందంలోని యువకుల్లో ఉయ్యాల కృష్ణయ్య స్వరం, గానం ఎంతో బాగుండటంతో గురువు సుబ్బయ్య దాస్ ప్రోత్సహించారు. అప్పటి నుంచి ఆయన ఎక్కడ పందరి భజన నేర్పుతున్నా కృష్ణయ్యను వెంట తీసుకుని వెళ్లేవారు. ఈ క్రమంలో ఏడవ తరగతిలోనే చదువు మానేసి సొంత పశువులను పొలానికి తీసుకుపోయేవాడు. అలా చాలా ఖాళీ సమయం దొరకడంతో పందరి భజన గేయాలు పాడటం, ఆలపించడంలో బాగా రాటుదేలాడు. ఇది గమనించిన గురువు సుబ్బయ్యదాస్ పందరి భజనలో కృష్ణయ్యతో కొన్ని పాటలు పాడించేవారు.

● 18వ యేటనే గురువుగా...

ఉయ్యాల కృష్ణయ్యకు 18 యేట మొదటిసారి ఏఎస్ పేట మండలం పాతనాపురంలో పందరి భజన బృందానికి గురువుగా బృందం తయారు చేశాడు. మంచి ఆదరణ వచ్చింది. అక్కడి నుంచి పందరి భజననే వృత్తిగా చేసుకున్నాడు. ఇప్పటికి 50 యేళ్లుగా పందరి భజన, కోలాటం, చెక్ భజన గురువుగా కొనసాగుతున్నారాయన



పందరి భజన వేదిక (ఫైల్)

వీఎస్‌యూలో జాబ్‌మేళా

● 33 మందికి ఉద్యోగ అవకాశం

వెంకటాచలం, మార్చి 4(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీలో మంగళవారం ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జిల్లా ఎంప్లాయిమెంట్, సీడాప్‌లతో కలిసి వర్సిటీ నిర్వహించిన జాబ్‌మేళా విజయవంతమైంది. ప్రముఖ సంస్థలు, కంపెనీల ప్రతినిధులు విచ్చేసి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్‌మేళాకు 69 మంది అభ్యర్థులు హాజరు కాగా వారిలో 33 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో వర్సిటీ స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ జే విజేత, పీ జనార్దన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఏ జేసయ్య, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పరిశోధనలకు సహకరించండి

● కేంద్ర భూవిజ్ఞాన కార్యదర్శితో వీఎస్‌యూ వీసీ శ్రీనివాసరావు భేటీ

వెంకటాచలం, మార్చి 4(ఆంధ్రజ్యోతి) : విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మంగళవారం ఢిల్లీలో భారత ప్రభుత్వ భూవిజ్ఞాన శాఖ కార్యదర్శి డాక్టర్ రవిచంద్రన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్సిటీ అకడమిక్, పరిశోధన, ఇన్నోవేషన్, భూవిజ్ఞాన రంగంలో సంయుక్త పరిశోధనలకు ప్రాధాన్యతలపై చర్చించారు. వీసీ మాట్లాడుతూ వర్సిటీ విద్యార్థులకు మరింత పరిశోధనా అవకాశాలను కల్పించేందుకు భూవిజ్ఞాన శాఖ సహకారాన్ని కోరినట్లు తెలిపారు. వీఎస్‌యూకి కావాల్సిన సహాయ, సహకారాలను అందించేందుకు భూవిజ్ఞాన శాఖ కార్యదర్శి డాక్టర్ రవిచంద్రన్ సానుకూలంగా స్పందించారని, భవిష్యత్తులో భూవిజ్ఞాన, సముద్ర అధ్యయన రంగాలలో వీఎస్‌యూతో భాగస్వామ్యమై పలు ప్రాజెక్టులను చేపట్టాలని సూచించామన్నారు.



భూవిజ్ఞాన శాఖ కార్యదర్శి రవిచంద్రన్‌తో వీసీ

ఫోర్జరీ సంతకాలతో బురిడీ

● ఆత్మకూరులో పోస్టల్ ఏజెంట్ బాగోతం

● ఖాతాదారుల సొమ్ము రూ.31 లక్షల స్వాహా

● ఆలస్యంగా వెలుగులోకి..

● బాధితుల లబోదిబో

ఆత్మకూరు, మార్చి 4 (ఆంధ్ర జ్యోతి) : ఆత్మకూరు మున్సిపాలిటీ పోస్టాఫీసులో డిపాజిట్ కలెక్షన్ ఏజెంట్‌గా పని చేస్తున్న షేక్ ఇమామ్ ఖాసిమ్ ఖాతాదారుల ఫోర్జరీ సంతకాలతో సుమారు రూ.31 లక్షలు స్వాహా చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితురాలి వివరాల మేరకు.. పట్టణంలోని జేఆర్ పేటకు చెందిన దగుమాటి నారాయణరెడ్డి, నారాయణమ్మ దంపతులతోపాటు సుజాత, రాజమ్మ, స్వాతి, శ్వేత తదితరుల సభ్యుల పేర్లతో పోస్టల్ ఏజెంట్ ఇమామ్ ఖాసిమ్ వద్ద సేవింగ్ ఖాతాలతోపాటు డిపాజిట్ ఖాతాలు ప్రారంభించి గత కొంతకాలంగా చెల్లిస్తున్నారు. ఏజెంట్ అయిన ఖాసీం నేరుగా ఇంటికి వచ్చి నగదు తీసుకెళ్లేవాడు. అయితే నగదు జమ పుస్తకాలు మాత్రం తన వద్దనే ఉంచుకుని పోస్టాఫీసులో ఉన్నట్లు నమ్మించాడు. ఈ ఆరుగురి ఖాతాల్లో సుమారు రూ.70 లక్షలు పొదుపు చేశారు. ఈ క్రమంలో తాము సేవింగ్ చేసిన పొదుపులో కొంత నగదు అవసరమై తెచ్చివ్వాలని వారు కోరారు. అయితే, రోజులు గడుస్తున్నా నగదు తెచ్చివ్వకుండా వాయిదాలు వేస్తూ కుంటుసాకులు చెబుతున్నాడు. దీంతో అనుమానం వచ్చిన నారాయణమ్మ పోస్టాఫీసుకు వెళ్లి విచారించగా వారి ఖాతాలో సుమారు రూ.31 లక్షలు గల్లంతు అయ్యిందని గుర్తించారు. ఏజెంట్ ఇమామ్ ఖాసిమ్ మూడేళ్ల నుంచి ఖాతాదారుల సంతకాలు ఫోర్జరీ చేసి విడతలవారీగా నగదు డ్రా చే సుకుని స్వాహా చేసినట్లు తేలింది. దీంతో బాధితులు లబోదిబోమంటూ స్థానిక పోస్టాఫీసులో ఫిర్యాదు చేశారు.



పోస్టల్ ఏజెంట్ ఇమామ్ ఖాసిం

ఉపాధ్యాయ ఖాళీలు ప్రకటించాలి

నెల్లూరు(విద్య), మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఉపాధ్యాయుల బదిలీల డ్రాఫ్ట్‌లో ఖాళీలను బహిర్గతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ.సురేంద్రరెడ్డి మంగళవా రం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీల నియామకాలను చేపట్టాలేకానీ బ్లాక్ చేయడం సరికాద న్నారు. ఖాళీలను బ్లాక్ చేస్తే విద్యా ప్రమాణా లు దెబ్బతింటాయని, సుదూర ప్రాంతాల్లో సుదీర్ఘ కాలం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికే విడుదల చేసిన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబి తాలు తప్పుగా ఉన్నాయని, ఎక్కువశాతం ఈ నేపథ్యంలో డీఈవో స్థాయిలో వీటిని సరిచేసిన అనంతరం ఉపాధ్యాయుల నుంచి వ్యక్తిగ తంగా అభ్యర్థనలు స్వీకరించాలని కోరారు.

విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు

నెల్లూరు(క్రైం), మార్చి 4 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు నిర్వ హించారు. 'సోషల్ మీడియాలో మహిళల గోప్యతకు డిజిటల్ భద్రత అవసరం, ఆత్మరక్షణ అనేది ఒక ఎంపిక కాదు అవసరం, మహిళలు సురక్షితంగా పనిచేసే ప్రదేశం-వేధింపులపై మౌనాన్ని వీడండి, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సురక్షితం-సవాళ్లు, మహిళల భద్రతకు భరోసా ఇవ్వడంలో పురుషుల పాత్ర' అనే అంశాలపై ఈ పోటీలు నిర్వహిం చారు. పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొని, అభిప్రాయాలను తెలియజేశారు. ఏఎస్పీ సౌజన్య, డీఎస్పీ సింధుప్రియ, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు పాల్గొన్నారు.

'ఎన్టీఆర్ వైద్యసేవ' నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

● క్రమశిక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆనంద్

నెల్లూరు (వైద్యం), మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వైద్యసేవ పథకం అమలులో నిబంధనలను అతిక్రమించే ఆసుపత్రులపై చర్యలు తప్పవని కలెక్టర్ ఓ. ఆనంద్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా క్రమశిక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ఆసుపత్రుల్లో చేరే రోగుల నుంచి నగదు వసూలు చేస్తే, ఆయా ఆసుపత్రులకు భారీ జరిమానాలు విధిస్తామన్నారు. రోగనిర్ధారణ కోసం అదనంగా రోగులు వద్ద డబ్బులు వసూలు చేస్తున్న కొన్ని ఆసుపత్రులను అధికారులు గుర్తించారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి 12 ఆసుపత్రులకు నోటీసులు జారీ చేశామన్నారు. ఆయా ఆసుపత్రుల నుంచి వివరణ తీసుకున్నామని చెప్పారు. మరోసారి ఇలాంటి తప్పులు జరిగితే ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ ఖాదర్‌వలి, ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమ న్వయకర్త డాక్టర్ సుధీర్‌కుమార్, మేనేజర్ వెంకట మురళి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

అత్యాచారాలు, హత్యల నివారణకు

చిత్తశుద్ధితో వ్యవహరించాలి

● ఓపీడీఆర్

నెల్లూరు (హరనాథపురం) మార్చి 4 (ఆంధ్రజ్యోతి): దేశంలో, రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు నివారించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపీడీఆర్) జిల్లా కార్యదర్శి ఆర్.శివశంకర్ కోరారు. నెల్లూరులోని ఓపీడీఆర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఉపాధ్యక్షుడు దువ్వూరు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. అనంతరం శివశంకర్ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, హత్యలు నివారించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. అశ్లీల కార్యక్రమాలు, సారా, గంజాయి, నివారించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధిగా వ్యవహరించడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లపై చర్చించామన్నారు. వాస్తవాలతో సంబంధం లేకుండా అతి అంచనాలతో కూడిన అంకెల గారడీ, ప్రజాసంక్షేమాన్ని నీరు కార్చేలా బడ్జెట్‌లు ఉన్నాయన్నారు. సోమశిల ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి సాగునీరును సమృద్ధిగా అందించాలని కోరారు. జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. గిట్టుబాటు ధరతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్‌రావు, కమిటీ సభ్యులు దర్శిగుంట వెంకటరమణయ్య, సూరిపాక నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు చూపుతున్న ఓపీడీఆర్ సభ్యులు

ఇంటర్ ఫస్టియర్

ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతం

నెల్లూరు(విద్య), మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 79 కేంద్రాల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరిగిన ఈ పరీక్షకు జనరల్ విభాగంలో 27,613 మంది హాజరు కావాల్సి ఉండగా, 721 మంది గైర్హాజరు కాగా 26,892 మంది హాజరయ్యారు. అలాగే ఒకేషనల్‌లో 1394 మంది హాజరు కావాల్సి ఉండగా 164 మంది గైర్హాజరు కాగా, 1230 మంది హాజరయ్యారు. మొత్తం మీద పరీక్షకు 28,122 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఐవో డాక్టర్ ఏ.శ్రీనివాసులు నగరంలోని దర్గామిట్ట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి ప్రశ్నపత్రాల పంపిణీ సమయంలో సిబ్బందికి సూచనలిచ్చారు. అనంతరం ఆర్ఐవో 6, డీవీఈవో 4, డీఈసీ సభ్యులు 4, ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ 28 కేంద్రాలను పరిశీలించారు.



పోలీస్‌స్టేషన్‌లో పరీక్షల సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్ఐవో శ్రీనివాసులు

పరివార దేవతలకు దాతలే దిక్కు!

● జొన్నవాడలో నిత్య కైంకర్యాలకు మంగళం

● విధులు విస్మరించిన పరిచారకులు

● భక్తులు ఇస్తేనే వస్త్రాల అలంకరణ

● అధికారుల తీరుపై విమర్శల వెల్లువ

బుచ్చిరెడ్డిపాళెం మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి ఆలయంలో పరివాత దేవతలకు నిత్య కైంకర్యాలు ఎంతోకాలంగా మంగళం పాడేశారు. ముగ్గురు పరిచారకులు ఉన్నా పరివార దేవతల నిత్యకైంకర్యాలలో పవిత్రమైన మంగళస్నానం, పసుపు కుంకుమ అక్షించడం, ధూపదీపాలు పెట్టే విధులు పక్కన పెట్టేశారనే ఆరోపణలు ఉన్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా పట్టించుకోకపోవడం గమనార్హం. ఆలయ ప్రాంగణంలో వీరభద్రుడు, దక్షిణామూర్తి, గణపతి, చండీశ్వరుడు, శ్రీ మహావిష్ణువు, షణ్ముఖ సుబ్రహ్మణ్యం, బ్రహ్మ, దుర్గాదేవి, కాలభైరవుడు, సూర్యభగవానుడు ఇలా పది మంది పరివార దేవతలు ఉన్నారు. నిత్యం మంగళస్నానాలు చేయించి వస్త్రాల అలంకరణ, పసుపు కుంకుమలతో అక్షించి దీపారాధనలు చేయాలి. ఇదంతా ఆలయంలో ప్రధాన మూలవరుల నిత్యకైంకర్యాలు (పులకాపు) పూర్తయ్యేలోపు జరగాలి. ఆ తరువాత వంట స్వామి 3 నివేదనలను వేర్వేరుగా తీసుకువచ్చి స్వామి, అమ్మవార్లకు, వినాయకుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడు, ఆది శంకరాచార్యులు, పరివారదేవతలకు నివేదన సమర్పిస్తారు. ఆ తర్వాత అష్ట దిక్పాలకులకు బలిహరణ టెంకాయలు, పండ్లు సమర్పించి మొదటి హారతి ఇస్తారు. ఇదంతా జరిగాకే భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం ఉంటుంది. అయితే, ఆలయంలో ఇవేమీ జరగడం లేదు. భక్తులే రాహుకాల దీపారాధనలు, ఇతర పూజల కోసం పరివార దేవతలకు స్నానాలు చేయించడం, వస్త్రాలు కట్టి పసుపు కుంకుమలు అక్షించి పూజలు నిర్వహిస్తున్నారు. కట్టిన వస్త్రాలనే శుభ్రంచేసి మళ్లీ కడుతున్నారు. ఇటీవల నెల్లూరుకు చెందిన సుధాకర్ అనే దాత తెచ్చిన వస్త్రాలను కట్టినట్టు ఆలయ సిబ్బందే చెబుతుండటం గమనార్హం. ఆ దాత ప్రతి 3, ఆరునెలలకొసారి వస్త్రాలు తెచ్చి ఇస్తారని, అప్పుడు ఆ దేవతలకు వస్త్రాలు మారుస్తున్నట్టు చెప్తుండటం విశేషం. ఈ ఇషయమై ఆలయ ఈఓ శ్రీనివాసులురెడ్డిని వివరణ కోరగా త్వరలో సమావేశం ఏర్పాటు చేసి నిత్యకృత్యాల నిర్వహణకు సంప్రదాయబద్ధంగా చర్యలు చేపడతామని తెలిపారు.



జొన్నవాడ ఆలయంలో దుర్గాదేవికి వస్త్రాల అలంకరణ చేస్తున్న భక్తురాలు

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	119
లేయర్ లైవ్	90
స్కిన్ చికెన్	214
స్కిన్‌లెస్	236
లేయర్	153

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.8328
వెండి కిలో ధర	రూ. 98,200
వెండి ఒక గ్రాము	రూ. 101.20